
fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 | Issue 8 | ఆగస్ట్ 2024

ఇక్కడ ఉన్న యొక చిన్నవానియొద్ద అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు ఉన్నవి గాని, యింత మందికి ఇవి ఏమాత్రము? యోహాను 6:9

## దేవుడు నన్ను కూడా వాడుకుంటాడు!



దేవుని చేత వాడబడటానికి
నేను ఏపాటి వాడిని?

నేనెంతటివాడను
2 సమూ 7:18

## ప్రథమ పంక్తి



# మీ వద్దనున్న అత్యల్పాన్ని దేవుని వద్దకు తీసుకువచ్చి ఆయన ఏమి చేయగలడో చూడండి

సైనికుడైన అతను అనారోగ్యం కారణంగా సైన్యం నుండి వచ్చేసాడు. నిరక్షరాస్యత, మద్యపాన బానిసత్వం, పేదరికం కారణంగా అతను సొంత సహోదరి పెళ్లికి సైతం దలారి (బ్రోకర్) గా వ్యవహరించాడు. అనేక దుర్మార్గ క్రియలు, దొంగతనాల కారణంగా పలుమార్లు జైలుకు సైతం వెళ్ళాడు. ఒకానొక క్షీణ దశలో, ఒకరోజు ఒక చర్చిలో ఉచితాహారం ఇవ్వబడుతోందని తెలుసుకుని ఆ చర్చిలో ప్రవేశించాడు. అక్కడ రెవ. హామ్మండ్స్ గారి వాక్యోపదేశం ద్వారా దేవుడు అతని జీవితంలో జోక్యం చేసుకున్నారు. ఆ రోజు అతను తన జీవితాన్ని యేసుక్రీస్తుకు సమర్పించాడు. ఒక సమయంలో జాన్ జి రిడ్లే అనే దైవ సేవకుడు యెషయా 57: 15 ద్వారా ఇచ్చిన "నిత్యత్వం" అనే సందేశం అతనికి ఎంతో స్పష్టతని ఇచ్చింది. ఎటర్నిటీ (నిత్యత్వం) అనే ఆ పదం అతని అంతరాంతరాలలో ప్రతిధ్వనించసాగింది. దాంతో అతను దానిని ఇతరులకు పంచుకోవాలని బలంగా ఇష్టపడ్డాడు. నిరక్షరాసుడైనప్పటికీ అతను ఎటర్నిటీ (నిత్యత్వం) అనే పదాన్ని రాయడం నేర్చుకుని, ఆ పట్టణంలోని షాపుల తలుపులు, కాలిబాటల ప్రక్కన పార్కులు వంటి చోట్ల దాన్ని పెయింట్ చేయడం మొదలు పెట్టాడు. "ఎటర్నిటీ" అనే ఆ ఒక్క పదాన్ని చూసిన వారందరిలో కలవరం మొదలైంది, దాని గురించి మాట్లాడుకోవడం, చర్చించడం ప్రారంభమైంది. తద్వారా అనేకులు నిత్యత్వ ప్రాధాన్యాన్ని, దానికై సిద్ధపడటం ప్రారంభించారు. అతను ఎటర్నిటీ అనే పదాన్ని ఆస్ట్రేలియా అంతటా ఎంతగా రాసాడంటే, అది ఆస్ట్రేలియా వారందరికీ అందరికీ చిరపరిచిత పదమైపోయింది. ఆ పదం, ఆ దేశమంతా నిత్యత్వ సత్యమైన క్రీస్తువైపుకు అందరూ చేరేందుకు ఎంతో ఉపయోగపడింది. 35 సంవత్సరాలు వచ్చే నాటికి అతడు, ఆ పదాన్ని సుమారుగా 5 లక్షల సార్లు వ్రాసి ఉంటాడు. ఆ తర్వాత అతను ఆ పదానికి "దేవునికి విధేయులు కండి" ని జోడించి, అందరిలో నిత్యత్వ స్పృహని పెంచాడు. ఈ పదాన్ని రాసిన, ఆర్థర్ మాల్కం స్టేస్ గారి జ్ఞాపకార్థం 2000 సంవత్సరంలో ఆస్ట్రేలియా లో నిర్వహించిన ఒలింపిక్స్‌లో ఆ పదాన్ని అతి పెద్దగా వ్రాసి విద్యుత్ కాంతితో అలంకరించారు. దీనికి తోడుగా ఆయన తన స్వహస్తాలతో రాసిన విధంగానే "ఎటర్నిటీ" అని వ్రాసి, ఆయన విగ్రహం ముందు ఉంచారు. దేవుడు, కేవలం ఒక్క పదం మాత్రమే వ్రాయగల తలాంతు గలిగిన ఆర్థర్ గారిని, అతని కొద్దిపాటి జ్ఞానాన్నీ ఉపయోగించుకుని అనేకులని ఆశీర్వదించారు. లేఖనాల్లో దేవుడు, కొద్దిపాటి ఆహారం (మూడు చిన్న చేపలు 5యవల రొట్టెలు) తో వేలాదిమంది ఆకలి తీర్చడాన్ని, కొద్దిపాటి శక్తి (గిద్యోను), అత్యల్ప పిండి (సారెపతు విధవరాలు) కొద్దిపాటి ధైర్యం (దావీదు) కొద్దిపాటి అంకితభావం ( సమూయేలు) వంటి వాటితో అసాధ్యమైన కార్యాలను చేశారు. ఈ రోజు మీ వద్ద ఉన్న అతి కొద్దిపాటి సమయం, తలాంతులను దేవునికి సమర్పిస్తే, వాటిని దేవుడు అత్యధికంగా, అతి గొప్పగా వినియోగించుకోగలరు. మనలో చాలామంది మన దగ్గర ఉన్న అతి కొద్దిపాటి వాటి గురించి సిగ్గుపడుతూ ఉంటారు. అయితే మనం మన హస్తాల్ని ముందుకు చాపినప్పుడు, దేవుడు వాటిని పరిపూర్ణంగా, అత్యధికంగా వినియోగించుకుంటారు. ఆయన్ని నమ్మి, మనల్నీ మన వద్ద ఉన్న కొద్ది వాటినే దేవునికి సమర్పించుకుని తన మహిమార్థం వాటిని ఎలా వినియోగించగలరో అని ఆశ్చర్యంతో ఎదురుచూస్తూ ఉందాం.

– **మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవ సరమును తీర్చును. ఫిలిప్పీ 4:19

నీ అవసరాల్ని తీర్చమని, నువ్వు దేవునికి జ్ఞాపకం చేయునవసరం లేదు. నీ అవసరాలన్నీ తీరుస్తున్నది దేవుడేనని, నీకు నువ్వే జ్ఞాపకం చేసుకుంటూ ఉండాలి.

మీరు మీ తండ్రిని అడుగకమునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయునకు తెలియును. మత్తయి 6:8

నువ్వు, ఇతరుల అవసరాల్ని తీర్చేందుకై నిమగ్నమై ఉంటే, దేవుడు నీ అవసరాలన్నీ తీరే ఏర్పాటు ఎల్లప్పుడూ చేస్తూనే ఉంటారు. ఆయన, నిన్ను బట్టి నీ సమస్యలన్నీ పట్టించుకుంటారు. – జోయల్ ఆస్టీన్

దేవుడు మన అవసరాలన్నీ తీరేటట్లు ఎంతో కృపతో ప్రతిస్పందిస్తారు. అయితే ఆ ప్రతిస్పందన మనం అనుకున్నట్లు కాక, ఎల్లప్పుడూ మనకు మంచి జరిగేలా ఉంటుంది.

– జాన్ పైపర్


## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

మన ప్రియం భారతదేశం, ఈనెల 15వ తారీఖున తన 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనున్నది. 1947 ఆగస్టు 15వ తారీఖు మొట్టమొదటి క్షణాల్లో మనం బ్రిటిషు పరిపాలన నుండి స్వేచ్ఛ పొందాం. ఇందుకై అసంఖ్యాకమైన భారతీయ పౌరులు తమ ప్రాణ, విద్య, సుఖశాంతులు, యోగక్షేమాలని, సంపదలని త్యాగం చేశారు. వారందరూ **భారతీయులందరి స్మరణకు అర్హులు.**

ఏవిధంగానైతే మన దేశం రాజకీయ స్వాతంత్ర్యాన్ని పొందిందో, అలాగే ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని కూడా పొందవలసి ఉంది. "ప్రభువే ఆత్మ, ప్రభువు యొక్క ఆత్మ ఎక్కడనుండునో అక్కడ స్వాతంత్ర్యం ఉండును" అని 2 కొరింథీ 3: 17 తెలియజేస్తుంది . ఈ ఆత్మీయ స్వాతంత్ర్యం, ప్రజలు దేవుడ్ని తమ జీవితాల్లోకి ఆహ్వానించినప్పుడు మాత్రమే సాధ్యపడుతుంది. మన దేశ పౌరులందరికీ ప్రభువును పరిచయం చేయడానికి దేవుడు మనల్ని పిలుచుకున్నారు. 2 కొరింథీ 3:5, ఇందుకై మనకి ఉండవలసిన యోగ్యత గురించి మనకు తెలియజేస్తుంది. కాబట్టి మనం మన యోగ్యతను బట్టి కాక, యేసుక్రీస్తు యొక్కయోగ్యత ద్వారా మన దేశ ప్రజల ఆత్మీయ విడుదల కొరకు మన జీవితాలని మరొకసారి సమర్పించుకుందాం.

### ప్రాంతీయ కార్యదర్శుల భేటీ

11వ, డివిజను స్థాయి కార్యదర్శుల రెండు రోజుల ఉపవాస ప్రార్థన, రెండు రోజుల ప్రణాళికా సదస్సు జూన్ 18 నుండి 21 తారీఖుల్లో నిర్వహించబడింది. దేవుని సన్నిధిలో రెండు రోజులు ఉపవాసం ఉండి, మన దేశానికి సంబంధించిన దర్శనాన్ని ముందుకు తీసుకెళ్లడానికీ, ప్రస్తుతం ఎదురౌతున్న అనేక అవరోధాల గురించి ప్రార్థించడం జరిగింది. ఈ కూడికలో అనుభవించిన దేవుని సన్నిధి, ఎఫ్ఎంపిబి ని మన దేశంలో మరింతగా ముందుకు, లోతుగా తీసుకెళ్లటానికి ఎంతో స్ఫూర్తిని కలిగించింది.

### ఐబిటీ వారితో భేటీ

భారతదేశ బైబిల్ అనువాదకులు (ఇండియా బైబిల్ ట్రాన్స్‌లేటర్స్) వారి నాయకులు, మనల్ని చెన్నైలో కలిసి భారతదేశంలో అనువాద పరిచర్యను విస్తృతం చేయడం కోసం మనతో సంబంధ బాంధవ్యాలను ధృఢ పరుచుకునేందుకు ఒక ముసాయిదాను సిద్ధం చేసి మనకు అందించారు.

### సిఐఎం వారితో భేటీ

క్రిస్టియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ వారి శిక్షణా విభాగ సంచాలకులు మన ఎఫ్ఎంపిబి శిక్షణా నాయకులతో కలిసి పని చేసేందుకు గల సాధ్యాసాధ్యాల గురించి చర్చించారు.

### ఇంటర్వ్యూ

జూన్ నెలలో నిర్వహించిన ముఖాముఖి పరీక్షలు మరియు ఇతర పరీక్షా విధానాలలో 8 మంది అభ్యర్థులను మిషనరీలుగా ఎంపిక చేయడం జరిగింది. వారికి వైద్య మరియు నేపథ్య, జ్ఞాన సంబంధిత పరీక్షలను మన అనుభవజ్ఞులైన మిషనరీలు నిర్వహించడం జరిగింది. అలా ఎంపికైన అభ్యర్థులను, మన ఎఫ్ఎంపిబి చరిత్ర- దర్శనాలను అవలోకనం చేయించడం కోసం పెరియమలైకు తీసుకువెళ్లడం జరిగింది.

### సేనం విలై చర్చి లో ప్రార్థనా కూడిక

కన్యాకుమారి జిల్లా సేనం విలై చర్చి, నా తల్లి సంఘం. అక్కడి పాస్టరు గారు మరియు ఇతర కమిటీ సభ్యులు అక్కడి ఆదివార ఆరాధనా కూడికకు నన్ను ఆహ్వానించారు. ఆ చర్చి మరియు అక్కడి సభ్యులందరూ నా తొలినాటి క్రైస్తవ జీవితంతో పెనవేసుకుని ఉన్నారు. వారిలో కొంతమంది ఇప్పటికే మృతి చెంది ఉన్నారు. వారందరినీ జ్ఞాపకం చేసుకుని, సంఘం పరిచర్య లో వారు అందించిన భాగాన్ని బట్టి దేవుని స్తుతించాను. అక్కడ నిర్వహించబడిన

ఆదివార ఆరాధనలో  మరియు పురుషుల కూడికలోనూ దైవ వర్తమానాన్ని అందించాను.

### ఉత్కళ ప్రాంత (ఒరిస్సా) సందర్శన

మన ఫీల్డు నాయకులతో కలిసి, నేను ఉత్కళ ప్రాంత మిషనరీ కుటుంబాలను సందర్శించి,  అక్కడి  దైవ పరిచర్యలో పాల్గొన్నాను. ఈ సందర్శన, అక్కడి మిషనరీల కుటుంబాలను కలిసుకొని అక్కడి పరిచర్యా సంబంధిత సవాళ్లు, అవకాశాల గురించి తెలుసుకోవడానికి నాకు ఎంతో సహాయకరమైంది. వారితో కలిసి చర్చించిన అనేక అంశాలు, నాకు అక్కడి భవిష్యత్తు పరిచర్యకు సంబంధించిన అనేక అంశాల జ్ఞానాన్ని మరియు తీసుకురావలసిన విధాన మార్పులనూ తెలియజేసింది. దయతో అక్కడి  మిషనరీలు, వారి కుటుంబాల కొరకూ ప్రార్థించగలరు.

### జార్ఖండ్- దుమ్కా ఓటీసీ బోర్డు వారి భేటీ

2024 జులై 10 వ తారీఖున, ఔట్రీచ్ ట్రైనింగ్ సెంటర్- కైర్బని వారి బోర్డు సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ద మోడరేటర్ మరియు బిషప్ ఆఫ్ నాథన్ ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ వారూ, వారి సంఘ నాయకులందరితో కలిసి పాల్గొన్నారు. అక్కడి సంఘం మరియు ఎఫ్ఎంపిబి వారి మధ్య ఉన్న సత్సంబంధాలు మరింతగా బలపరచడానికై తగిన చర్చ జరిగింది.

### మిశ్రమ సంస్కృతుల శిక్షణ

గుజరాత్ రాష్ట్ర ఫోక్డి లో పశ్చిమ  ప్రాంతీయ మిషనరీల కొరకు మిశ్రమ సంస్కృతుల ఉత్తర- ప్రత్యుత్తర శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 44 మంది మిషనరీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం, వారు తమ మిషను క్షేత్రాలను, ఇప్పటివరకు జరిగిన పరిచర్యను క్రొత్త దృక్కోణంలో చూడడానికి ఎంతో సహాయం చేసింది.

### ఆగస్టు నెలలో నిర్వహించబోయే  కార్యక్రమాల కొరకు దయతో ప్రార్థించగలరు.

దేవుని చిత్తమైతే, నేను జూలై నెలాఖరు నుండి ఆగస్టు ప్రారంభం వరకు ఎన్ఐఎం లో ఉండబోతున్నాను. తద్వారా అక్కడ  మిషనరీ శిక్షణ పూర్తిచేసుకుని తమకు కేటాయించిన మిషను క్షేత్రాలను వెళ్ళబోతున్న యువ మిషనరీలతో కొంత సమయం గడపడానికి నాకు వీల వుతుంది. దయచేసి వారందరినీ మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

### క్యాలెండరు కమిటీ

2025 సంవత్సర క్యాలెండరు కై సిద్ధపాటు ఇప్పటికే ప్రారంభమైంది. దేవుడిచ్చిన శీర్షిక మరియు ముద్రణా సంబంధిత అంశాల కొరకు ప్రార్థించగలరు. అలాగే, క్యాలెండరు నాణ్యత మరియు ఆయా భాషల్లో మనం తయారు చేయబోయే క్యాలెండరు కొరకూ ప్రార్థించగలరు.

మధురైలో సీఈఓ లతో భేటీ

మధురైలో వివిధ సంస్థలకు చెందిన ముఖ్య కార్యనిర్వాహక అధికారులతో సదస్సు కలిగి ఉండబోతున్నాం. ఈ దేశంలోని వారందరికీ సువార్త అందించే  విధిలో ఉన్న మనకు, ఆయా సంస్థల అధిపతులతో జరిగే ఈ ప్రార్థనా భేటీ ఎంతో ఫలభరితం కాగలుగునట్లు ప్రార్థించగలరు.

కాన్పూర్ ప్రాంత (ఉత్తరప్రదేశ్) సందర్శన


దేవుని చిత్తమైతే, నేను మన ఫీల్డు నాయకులూ కాన్పూర్ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న మిషనరీలను సందర్శించాలనుకుంటున్నాం. ఎంతో విపత్కర పరిస్థితుల్లో పరిచర్య చేస్తున్న ఈ మిషనరీలకు మా పరామర్శ ఎంతో ప్రోత్సాహకరం అగునట్లు ప్రార్థించగలరు.

### నిర్వాహక కమిటీ

ఆగస్టు 24, 25 తారీకులలో నిర్వాహక (మేనేజ్మెంట్ ) కమిటీ వారి ప్రార్థనా కూడిక ఉండబోతోంది.

ఎఫ్ ఎంపిబి తో మీరు కలిగి ఉన్న అద్భుతమైన భాగస్వామ్యాన్ని బట్టి, మీరు అందిస్తున్న ప్రార్థనా మరియు ఇతర సహాయ సహకారాలను బట్టి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. మిమ్మల్ని మా ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటూ ఉంటాం. మీ ప్రార్థనలు, భారతదేశంలో సువార్త అందని భారతీయులందరికీ సువార్త అందించేందుకు మాకు ఎంతో సహాయపడతాయి.

మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రభువు పరిచర్యలో మీ సహ పరిచారకుడు



**జాన్ బెర్లిన్ ఎస్.**

# మన అవసరాలన్నీ తీర్చే మన దేవుడు



మన జీవితంలోని అనేక పరిస్థితుల్లో మనం కేవలం మనకున్న కొదువ మీదే దృష్టి ఉంచుతాం కానీ, మనం పొందిన ఆశీర్వాదాలని సహజంగానే మరిచిపోతూ ఉంటాం. క్రైస్తవులుగా మనం మన వద్ద ఉన్నది మనకి సుసంపూర్ణమైంది అని తప్పక గుర్తుంచుకోవాలి. తరచుగా లేఖనాలు దేవుడు ఏవిధంగా మన అవసరాలన్నీ తీరుస్తారో మనకు తెలియజేస్తూ ఉంటాయి.

## మన అవసరాలకు తగినవాడు

"ఇక్కడ ఉన్న ఈ యొక్క చిన్నవాని యొద్ద అయిదు యవల రొట్టెలు రెండు చిన్న చేపలు యున్నవి గాని, యింతమందికి ఏమాత్రమని ఆయనతో అనగా" (యోహాను 6:9). శిష్యులు, ఇక్కడ ఉన్న అతి కొద్ది పరిమాణాన్నే చూశారు. యేసు, ఐదు రొట్టెలు రెండు చిన్న చేపలతో 5వేల మందికి ఆహారాన్ని ఇవ్వడాన్ని మనం యోహాను 6: 1-13 వచనాల్లో చూడవచ్చు, ఇది నాలుగు సువార్తలలోనూ లిఖించబడి ఉంది. యేసు కనీసం 20,000 మందికి ఆహారాన్ని ఇచ్చి ఉంటారు అని అంటారు. అవసర సమయాల్లో, విస్తారంగా సమకూర్చే తండ్రివైపు యేసు చూశారు.
శూన్యంలో నుంచి సమస్తాన్ని సృష్టించిన దేవుడ్ని మనం ఆరాధిస్తున్నాం. ఆయన నిన్న, నేడు, రేపు ఒకే రీతిగా ఉండే దేవుడు. ఆయన తన సృష్టిలోని వారందరికీ వారి వారి అవసరాల్ని తీరుస్తారు. ఒక్క కుటుంబంలోని వారి భోజనానికే చాలని రొట్టెలు, చేపలు ఇవి. అయినప్పటికీ దేవుడు ఆశీర్వదించినప్పుడు, అవి 5 వేల మంది ఆకలిని సంతృప్తికరంగా తీర్చాయి, ఇంకా 12 గంపలు మిగిలాయి. మనుషులు దృష్టికి చిన్నవిగా కనపడిన ఈ పరిమాణం దేవుని హస్తాల్లోకి వెళ్ళినప్పుడు సమృద్ధికరం అయ్యింది. దేవుని శక్తిని, ఆయన ప్రేమను మనం ఎప్పుడూ తక్కువగా అంచనా వేయకూడదు.

## మన అవసరాల్లో నిరీక్షణ

ఈ ఆశ్చర్యకార్యం దేవుడికి మన వ్యక్తిగత అవసరాలు పట్ల ఉన్న శ్రద్ధను మరియు ఆయనపై మనకు ఉండవలసిన విశ్వాసాన్నీ తెలియజేస్తుంది. దేవుడు కేవలం మన భౌతిక అవసరాలను మాత్రమేకాక మన భావోద్వేగ, ఆత్మీయ అవసరాలను కూడా తీరుస్తారు. ఎందుకంటే ఆయన యెహోవా యీరే, సమస్తాన్ని సమకూర్చే వారు. ఆ దేవుడ్ని మనం తప్పక నమ్మాలి. శిష్యులకు, చుట్టూ ఉన్న ప్రజలకు, దేవుడు సమస్తంపై అదుపు కలిగి, మన అవసరాలు తీరుస్తారనే నమ్మకాన్ని ఈ ఆశ్చర్యకార్యం తెలియజేసింది. యోహాను 6:9 ప్రకారం, మన జీవితాలు క్రీస్తు చేతిలో ఉన్నాయి. మనం ఊహించిన వాటన్నింటి కంటే ఎంతో ఎక్కువగా దేవుడు మనల్ని వినియోగించకోగలరు. మన దగ్గర ఉన్న అత్యల్పాన్ని ఆయనకు అర్పించి, విశ్వాసంతో ఎదురు చూసినట్లయితే ఆయన దానిని తన మహిమార్థం విస్తారంగా రెట్టింపు చేస్తారు.

## అవసరతల మధ్య విధేయత

మార్కు 6:38లో యేసు తన శిష్యులతో ఏదైనా ఆహారం ఉన్నదేమో చూడమని అన్నప్పుడు, ఆంద్రేయ ఒక చిన్న వాడిని యేసు వద్దకు తీసుకువస్తాడు. అక్కడున్న ప్రజలందరికీ ఆహారం పెట్టమని యేసు చెప్పే వరకు, ఆ చిన్న పిల్లవాని గురించి ఎవరికీ తెలియదు. యేసు ఒక

చిన్న పిల్లవాడు తెచ్చిన ఆహారాన్ని ఆశీర్వదించి అందరి కీ పంచినప్పుడు, గొప్ప జనసమూహం తృప్తి చెందింది. ఎప్పుడైతే మనం మన జీవితాన్ని, మనకున్న నైపుణ్యాలను, తలాంతులను విద్యను, వనరులను దేవుని కోసం సమర్పిస్తామో, అప్పుడు ఆయన ఈ భూమి మీద దైవ రాజ్యాన్ని స్థాపించడానికి దాన్ని విస్తారంగా వినియోగిస్తారు.

## అవసరాల మధ్య అద్భుతం

"మోషే -నేను ఈ జనుల మధ్య ఉన్నాను. వారు ఆరు లక్షల పాదచారులు- వారు నెల దినములు తినుటకు వారికి మాంసమిచ్చేదనని చెప్పితివి. వారు తృప్తిగా తినునట్లు వారి నిమిత్తము గొర్రెలను పశువులను చంపవలెనా? వారు తృప్తిగా తినునట్లు సముద్రపు చేపలన్నియు వారి నిమిత్తము కూర్చవలెనా? అనెను. అందుకు యెహోవా మోషేతో ఇట్లనెను- యెహోవా బాహుబలము తక్కువైనదా? నా మాట నీ యెడల నెరవేరునో లేదో యిప్పుడు చూచెదవు (సంఖ్యా 11: 21-23). దేవుడు తాను వాగ్దానం చేసినట్లే తన ప్రజలందరి ఆకలి తీర్చారు. పాత నిబంధన గ్రంథంలో ఏవిధంగా అయితే యెహోవా దేవుడు అనేక అద్భుతాలను చేశారో, కొత్త నిబంధనలో యేసుప్రభువు కూడా అనేకసార్లు అద్భుతాలు చేశారు. కానా విందులో ద్రాక్షా రసం అయిపోయినప్పుడు యేసు అప్పటివరకు పోసిన ద్రాక్షారసం కంటే ఎంతో శ్రేష్టమైన ద్రాక్షా రసాన్ని అందించారు. (యోహాను 2: 1- 11)

## అవసరాల మధ్య ప్రార్థన

1999లో, నేను చత్తీస్‌ఘడ్ లో ఉన్న రాణీపూర్ లో పరిచర్య చేస్తున్నప్పుడు నిర్మల్పద అనే ఒక విశ్వాసి మమ్మల్ని భోజనానికి ఆహ్వానించాడు. అక్కడి పరిచర్య అయిన తర్వాత నాతో కలిసి స్థానిక సువార్తికుడు, సంఘపెద్దలం పదిమందిమి వారి ఇంటికి వెళ్ళాం. ఆ కుటుంబం అంతమంది వస్తారని ఊహించలేదు. ఆ ఇంటి భార్య, అంతకుముందు వారం ఆరాధనలో చెప్పిన వాక్యమైన యేసు 5000 మందికి ఆహారం ఇచ్చిన అద్భుతాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన యందు విశ్వాసముంచి ప్రార్థించింది. దేవుడే అక్కడికి వచ్చిన వారందరికీ సంతృప్తికరంగా ఆహారం ఇస్తారని నమ్మింది. దేవుడు ఆమె ప్రార్థన విన్నారు, వారి ఇంటికి భోజనానికి వచ్చిన వారందరూ సంతృప్తికరంగా తినగా ఇంకా కొంత ఆహారం మిగిలింది. ఆమె ఈ సాక్ష్యాన్ని తదుపరి వారం ఆరాధనలో అందరికీ తెలియజేసింది.

దేవుడు, మనకు భౌతిక ఆత్మీయపరమైన ఆహారాన్ని ఇచ్చి ఆశీర్వదించడం మాత్రమే కాక, మన పాపాల్ని క్షమించి మనకు క్రీస్తు రక్షణ ద్వారా పరలోకాన్నీ అనుగ్రహించారు. మనం మన పూర్ణ మనస్సుతో ఆయన్ని తప్పక నమ్మాలి. ఏవిధంగా అయితే ఐదు రొట్టెలు రెండు చిన్న చాపలు ఇచ్చిన బాలుడు, విశ్వాసులు యేసుకు విధేయత చూపారో, మనం కూడా మన జీవితాల్ని ఆయనకి సమర్పించుకుని, ఆయన వాక్యానికి విధేయత చూపాలి. తరచుగా, మనం మన సమస్యలకు వెనువెంటనే సమాధానాన్ని ఆశిస్తాం. అయితే, దేవుడు తగిన సమయంలో సమస్తాన్నీ అద్భుతంగా చేయగలరని మనం తప్పక నమ్మాలి. "సింహపు పిల్లలు లేమిగలవై ఆకలిగొనును. యెహోవాను ఆశ్రయించు వారికి ఏ మేలు కొదువయై ఉండదు". కీర్తనలు 34 :10

## కొదువలో మన పాత్ర

నేడు, మన చుట్టూ ఉన్నవాళ్లు అనేకమంది భౌతిక మరియు ఆత్మీయ ఆకలితో బాధపడుతూ ఉన్నారు. భౌతికపరమైన ఆకలిని తీర్చడానికి అనేకమంది సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆత్మీయ ఆకలిని తీర్చేవారు అతి కొద్దిగా ఉన్నారు. పాపంలో నశించిపోతూ, రక్షణకై ఎదురుచూస్తూ దేవుని ఉగ్రత నుండి తప్పించే వారికోసం ఎదురు చూసే వారిని రక్షణలోకి నడిపించే వ్యక్తుల అవసరత ఎంతైనా ఉంది. ఏవిధంగా అయితే శిష్యులు తమ చుట్టూ ఉన్నవారి భౌతిక ఆకలిని గుర్తించి, వారికి ఆహారాన్ని పెట్టడానికి ప్రయత్నించారో, మనం కూడా దేవుని కన్నుల ద్వారా మన చుట్టూ ఉన్న వారి అవసరాలను తప్పక చూడాలి. ఆత్మీయ అవసరాల్లో ఉన్నవారికి, జీవానికి కర్తయైన యేసుక్రీస్తు గురించిన సువార్త అందించడంలో దేవుడు మనల్ని వినియోగించుకొనును గాక! మనం, మన కోసం కాక ఇతరుల కోసం జీవించేందుకు తప్పక కృషి చేయాలి. మనకు మన కొదువ లో కూడా ఆశీర్వాదాలు పొందెందుకు దేవుడు మనకు సహాయం చేయను గాక. "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసు నందు మహిమలో మీ ప్రతీ అవసరమును తీర్చును" ఫిలిప్పీ 4: 19

**- శ్రీమతి .విజయ రాణి ఆల్బిన్**

మొబిలైజేషన్- కన్యాకుమారి

# రాలిపోయిన గోధుమ గింజ



## శ్రీ ఎం. ఫ్రాన్సిస్

శ్రీ ఎం ఫ్రాన్సిస్ గారు 9-9-1937 వ తారీఖున చెన్నైలోని పురసైవాక్కమ్ లో నివసించే శ్రీ మరియదాసు శ్రీమతి ఆరోక్య మేరీ లకు జన్మించారు. వీరికి ఇద్దరు సోదరులు, ఒక సోదరి కూడా ఉన్నారు. క్యాథలిక్ కుటుంబంలో జన్మించిన శ్రీ ఫ్రాన్సిస్ గారు, తనకు 25 సంవత్సరాలు వచ్చే వరకు ఆ ఆచార పద్ధతిలోనే పెరిగి పెద్దవారయ్యారు . 9-9-1961 వ తారీఖున ఆయన యేసు క్రీస్తుని తన సొంత రక్షకుడిగా అంగీకరించి రక్షణ నిశ్చయతను పొందారు. అయితే ఆయన అప్పటికే అనేక పాపాలకు బానిసై, శాంతి సమాధానాలను కోల్పోయి ఉన్నారు. ఆ తర్వాత 1967 లో 2 నెలల పాటు ఆయన నిరుద్యోగం కారణంగా నిరాశ నిస్పృహలకు గురై ఉండగా, దేవుడు లూకా 17:8 ద్వారా ఆయన్న తన పరిచర్య కై పిలిచారు. 1971 లో ఆయన ప్రార్థించినప్పుడు దేవుడు తన పరిచర్యా పిలుపును ఆయనకు యెషయా 33:17 ద్వారా నిశ్చ-యపరిచారు. ఆ తర్వాత అన్న గారు ఉత్తరభారతదేశ పరిచర్యకు తన జీవితాన్ని సమర్పించుకుని అక్కడ సువార్త పరిచర్యలో పాల్గొనటానికి 1970 ఫిబ్రవరి 9 వ తారీఖున స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా బృందంలో సంపూర్ణ కాల పరిచారకునిగా చేరారు. ఫ్రాన్సిస్ గారు 1971 జనవరి 18 వ తారీఖున సహోదరి ఆలివ్ గారిని వివాహం చేసుకుని ఉత్తర , దక్షిణ భారతదేశంలో దైవ పరిచర్యను కొనసాగించారు. దేవుడు వారిని సీత,మధుబని ప్రాంతాల వైపుకు తిప్పారు. దేవుడు, ఈ కుటుంబాన్ని నాగపూర్, బగర్హా, తాళ్లరి, బరాగావ్, గోండా, హిస్సార్ మహారాష్ట్ర మరియు తమిళనాడులలోని పరిచర్యా విస్తరణ లో విరివిగా వాడుకున్నారు. 1998 లో కొన్ని కారణాల వల్ల దైవ చర్య పరిచర్యను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడటంతో ఆయన స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు. .2024 జులై ఒకటో తారీఖున దైవ పిలుపును అందుకున్న మిత్రా గారి పార్థీవ దేహాన్ని చంద్రాపూర్‌లో భూస్థాపితం చేయడం జరిగింది. ఆయన విడిచి వెళ్లిన వారి భార్య, ముగ్గురు పిల్లలైన జాషువా ఉమ్రాన్డు మేరి,మార్త లను మన ప్రార్థన లలో జ్ఞాపకం చేసుకుందాం.

- సమాచార విభాగం.

### ఆవరించి ఉండే కృప

మన స్థానిక సువార్తికుడు సురేష్ బాయ్, మణిలాల్ భాయ్ ల కుటుంబం మరియు మన మిషనరీ మరియు విఫ్నేష్ లు గుజరాత్ రాష్ట్ర,అహ్వా ఫీల్డులోని అజన్ కుండ్ గ్రామంలో నిర్వహించబడుతున్న ఉజ్జీవ ప్రార్థనా కూడికుల ను ముగించడానికి తమ ద్విచక్రవాహనాలపై వెళ్తూ ఉన్నారు. అనుకోకుండా వారి ముందు ఒక పెద్దపులి ప్రత్యక్షమైంది. అయితే ఆ పెద్దపులి వారిపై ఏమాత్రం దాడి చేయకుండా మెల్లగా అడవిలోకి వెళ్లిపోయింది. దేవుడు తన సేవకుల ను అత్యద్భుతంగా కాపాడి రక్షించారు.

Also, seek the peace and prosperity of the city to which I have carried you into exile.

**PRAY TO THE LORD FOR IT,**

because if it prospers, you too will prosper.”

*Jeremiah 29:7*

Happy Independence Day

## FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## BARCODE

facilities to send your offertory

Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.

# Missionary Biography



## కుమారి ఎస్తేర్ మంగాయ్

## (1948-1998)

దేవుడు, ఈ లోకంలో తన కార్యాల్ని నెరవేర్చడం కోసం తన స్వకీయ జ్ఞానంతో కొంతమంది ఉత్సాహవంతులైన వారిని పిలుచుకుంటారు. వారు కేవలం దైవరాజ్య విస్తరణ కోసమే జీవిస్తారు. సహోదరి ఎస్తేర్ మంగాయ్ గారు కూడా అటువంటి ఔత్సాహవంతురాలే. ఆమె మిశ్రమ సంస్కృతుల పరిచర్య చేయటం కోసం దేవుని చేత ఎన్నుకోబడింది, తద్వారా అనేక సంఘాల్ని నాటారు. ఆమె తమిళనాడులోని ఒక బ్రాహ్మణ కుటుంబంలో 1948 జనవరి 31 తారీఖున జన్మించారు. ఆమెకు నలుగురు సోదరులు, ఇద్దరు సోదరిలు ఉన్నారు. ఆ కుటుంబం ఎంతో పెద్దది కావడంతో, వారందరూ ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లోకి మునిగిపోయారు. ఎన్నడూ యేసుక్రీస్తు గురించి విని ఎరుగని ఈ కుటుంబంలో పెరిగి పెద్దవారయ్యారు కుమారి ఎస్తేర్ మంగాయ్.

కుమారి ఎస్తేర్ మంగాయ్ం తన పాఠశాల విద్య పూర్తి చేసుకున్న తర్వాత ఉన్నత విద్య అభ్యసించాలని ఎంతో కోరుకున్నారు. అయితే ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితులు అందుకు అనుమతించలేదు. ఈ సమయంలో వీరి సోదరి ఒకరికి ఎంతో అనారోగ్యం కలిగింది. ఆమెను స్వస్థపరచడం కోసం ఆ కుటుంబ సభ్యులు ఎంతో మంది డాక్టర్లని కలిశారు, అయినా ఆమెకు స్వస్థత చేకూరలేదు . అప్పుడు ఆమెను వారు అనేక గుళ్ళు గోపురాల చుట్టూ తిప్పారు, అయినా ఫలితం లభించలేదు ఈ శోకభరిత పరిస్థితి ఆ కుటుంబమంతటినీ కలచి వేసింది.

కుమారి ఎస్తేర్ పాఠశాల స్నేహితుల్లో ఒకరు ఆమెను ఒకసారి చర్చికి తీసుకువెళ్లడం జరిగింది. అప్పటివరకు ఆమె ఎన్నడూ సువార్త, క్రీస్తు గురించి విని ఉండలేదు. ఆమెకు అక్కడ పాస్టర్ గారు మరియు ఇతర క్రైస్తవ బోధకులు చేస్తున్న బోధ ఏమీ అర్థం కాలేదు. అయితే ఆమె తన సోదరి గురించి తన స్నేహితురాలి దేవునికి ప్రార్థించాలనుకుంది, ఆమె హృదయం తన సోదరి అనారోగ్యం గురించి, చాలాకాలం క్రితం పోగొట్టుకున్న అనేక వస్తువుల గురించి కొట్టుకుంటూ ఉంది. ఆరాధన అనంతరం ఆమె పాస్టర్ గారిని కలవడంతో ఆయన ఎంతో సరళంగా, క్లుప్తంగా ఆమెకు సువార్త అందించి యేసుక్రీస్తుకు ప్రార్థించమని ప్రోత్సహించారు. దేవుడు ఆమె ప్రార్థన విని ఆమె సోదరి ఆరోగ్యాన్ని మెరుగుపరిచారు. ఆ తర్వాత ఆమెకి వివాహం కూడా అయ్యింది. అంతేకాదు ఎస్తేర్ ఎంతోకాలం క్రితం ఆమె పోగొట్టుకున్న వస్తువులన్నీ ఆమెకు దొరికాయి. ఈ రెండు విషయాలతో ఆమె హృదయం ఎంతగానో కదిలించబడింది. ఆమె యేసుక్రీస్తు గురించిన అనేక విషయాలను తెలుసుకోవడానికి ఇష్టపడింది. దానితో ఆమె ఒక బైబిల్ ని సంపాదించుకుని దాన్ని క్రమం తప్పకుండా చదవడం ప్రారంభించింది. ఆమె దైవ సత్యాన్ని అర్థం చేసుకుని, యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించి, 1974లో బాప్తీస్మం పొందింది.

### రక్షణ, వ్యతిరేకత

ఎప్పుడైతే ఎస్తేర్ మంగాయ్ గారి కుటుంబ సభ్యులు ఆమె క్రైస్తవ్యం పై ఆసక్తి కలిగి చర్చికి వెళుతుందని తెలుసుకున్నారో వారు ఉగ్రులై ఆమెను హింసించడం ప్రారంభించారు, ఆమె దగ్గర ఉన్న బైబిల్ ని కాల్చివేశారు. అయితే ఎస్తేర్ మంగయ్ గారు తన విశ్వాసంలో స్థిరంగా నిలబడి, రహస్యంగా యేసుక్రీస్తుని ప్రార్థించుకుంటూ, కుటుంబ సభ్యులు తెలియకుండా చర్చికి హాజరవుతూ ఉండేవారు. ఆమెను అనేక విధాలుగా బెదిరించిన ఆమె కుటుంబ సభ్యులు, చివరికి ఆమెని ఇంటి నుండి గెంటేశారు. ఆ కష్ట సమయంలో ఎస్తేర్ మంగాయ్ గారికి దేవుడు ఒక ద్వారాన్ని తెరిచారు. ఆమెకు ఒక చిన్న పాఠశాలలో టీచర్ గా ఉద్యోగం లభించింది. దానితో ఆమె తన ఇంటి నుండి

బయటకు వచ్చి వేరుగా జీవించడం ప్రారంభించింది. టీచర్ పని చేసిన ఆ ఆరు నెలల్లో ఆమె దైవ వాక్యాన్ని చదువుతూ ధ్యానిస్తూ ఉన్నారు. దేవుని వాక్యం ఆమెకు వర్ణనాతీత సంతోషాన్ని కలిగించింది. ఆ సమయం ఆమె యేసుక్రీస్తు కోసం సాక్షిగా నిలబడటానికి ఎంతో దోహదం చేసింది.

## పరిచర్య పిలుపు

తన కుటుంబం నుంచి దూరంగా ఆమె గడిపిన ఆ ఆరు నెలలు, ఆమెకు జీవం గల దేవునితో ఉన్న తన బంధాన్ని దృఢ పరచుకోవడానికి ఉపయోగపడింది. దేవుడు ఆమెను తన పరిచర్యకు పిలుచుకున్నారు. ఆమె, తన పాపాలను క్షమించిన, భూమ్యాకాశాలు సృష్టించిన సృష్టికర్తయైన దేవుని ప్రేమను అనుభవించింది. ఈ గొప్ప సువార్తని అందరికీ పంచాలని నిశ్చయతతో తన జీవితాన్ని దేవునికి సమర్పించుకుంది. సంపూర్ణ కాలం తన జీవితాన్ని దేవుని పరిచర్యకు అంకితం చేసే అవకాశం కోసం ఆమె ఎదురు చూస్తూ ఉంది. ఒక స్త్రీగా భారతదేశంలో పరిచర్య ఎంతో కష్టమని ఆమెకు తెలుసు. ఓఎమ్ ఇండియా వారు, తమిళనాడులో యవ్వన యువతీ యువకులతో పరిచర్య చేస్తూ ఉండేవారు. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఎస్తేర్ మంగాయ్ గారు ఓయం స్త్రీల బృందంలో చేరారు. ఆ విధంగా ఆమె దైవమహిమార్థం పరిచర్య చేయటం ప్రారంభించారు.

## సంఘాల్ని నాటే పరిచర్య

కుమారి ఎస్తేర్ మంగాయ్ గారికి ఇంతకుముందున్నడు సువార్త విననివారికి సువార్త అందించాలనే ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది. అదే సమయంలో ఆమె స్నేహితుల సావార్తిక ప్రార్థన బృందం వారి గురించి విన్నది, ఆమె వారి మిశ్రమ సంస్కృతుల పరిచర్యలో చేరాలని కోరుకుంది. ఆ విధంగా ఆమె 1982 జులై 1వ తారీఖున ఎఫ్ఎంపిబిలో చేరి ఒక సంవత్సర మిషనరీ శిక్షణ తీసుకున్నారు. శిక్షణానంతరం ఆమెను గుజరాత్ రాష్ట్రానికి పంపడం జరిగింది. గుజరాత్ రాష్ట్రంలోని వసావే ప్రజల మధ్య పరిచర్య చేయడానికి దేవుడు ఆమెకై తెలుపులు తెరిచారు. అప్పటికే అక్కడ పరిచర్య చేస్తున్న మిషనరీ సోదరీమణులను కలవడానికి ఆమె ఎంతో సంతోషించారు.

1983 తర్వాత కుమారి ఎస్తేర్ మంగాయ్ గారు వసావే ప్రజల భాషను, వారి మండలికాన్ని నేర్చుకుని, వివిధ ప్రాంతాలలో ఉన్న ఆ ప్రజా సమూహ పిల్లల, స్త్రీల మధ్య తన పరిచర్యను ప్రారంభించారు. వసావే స్త్రీలు నిరక్షరాస్యులు మరియు సామాజికంగా వెనుకబడిన వారు. వారు ఇతర ప్రాంతాల్లో ఉన్న గిరిజనులతో పోలిస్తే ఎంతో ఆర్థిక క్షీణ దశలో ఉన్నవారు. వారు ఎన్నో గంటలు ఇతరుల పొలాల్లోనూ, వారి పశువులను పెంచడంలోనూ కఠోరంగా శ్రమిస్తూ ఉండేవారు.


ప్రాథమిక సదుపాయాలైన- మంచి ఇల్లు, మంచి నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ఛక్తి, రోడ్లు - రవాణా వ్యవస్థల వంటివి ఏమీ అందుబాటులో లేకపోయినా, మన మహిళా మిషనరీలు ఎటువంటి ఫిర్యాదులూ చేయకుండా తమ పరిచర్యను ముందుకు తీసుకు వెళ్తూ ఉండేవారు. వారందరూ అటవీ ప్రాంతానికి అతి చేరువలో నివసిస్తూ ఉండేవారు, వారికి క్రూర మృగాలు మరి ముఖ్యంగా పులుల నుండి ఎల్లప్పుడూ ప్రమాదం పొంచి ఉండేది. మన మహిళా మిషనరీలు అందరూ గొప్ప దీక్షతో వసావే ప్రజల అభ్యున్నతికై ఎంతో నిబద్ధతతో పాటుపడ్డారు. దినములు గడిచే కొద్దీ దేవుడు వారి పరిచర్యను ఎంతో ఆశీర్వదించారు. వందలాది మంది వసావేలు యే-సుక్రీస్తుని అంగీకరించారు, అనేక సంఘాలు స్థాపించబడ్డాయి. శ్రీమతి మరియు శ్రీ క్రిస్టఫర్ థామస్ అనే మిషనరీ కుటుంబం వసావే ప్రజల భాషలో బైబిల్ అనువాదానికి పూనుకుంది. వారు కొత్త నిబంధన అనువాదాన్ని త్వరగా పూర్తి చేసి వసావేలకి ఇవ్వటంతో, వారు దేవుని విశ్వాసంలో ఎంతో ఎదిగారు. ఇతర మిషనరీ సహోదరులతో కలిసి కుమారి ఎస్తేరు మంగాయ్ గారు- బాజీ పుర, వ్యార, సేలంబ, ఉచ్చల్ కేవడిలలో ఎంతో పరిచర్య చేశారు. వందలాది మంది స్త్రీలు చిన్న పిల్లలు వీరి కఠోర పరిచర్య వలన యేసుక్రీస్తు చెంతకు చేరారు.

## చివరి దినాలు

కుమారి ఎస్తేరు మంగయ్ గారు ఎంతో ఉత్సాహవంతురాలిగా దైవ పరిచర్య చేస్తూ అవివాహితురాలిగానే ఉండాలని నిర్ణయించుకున్నారు. ఆమె తన చివరి శ్వాస విడిచే వరకూ అవిశ్రాంతికరంగా వసావే ప్రజల మధ్య పరిచర్య చేశారు. 1997లో ఆమె కేవాడిలో ఉన్న తన అద్దె ఇంట్లో ఒక నిచ్చెన ఎక్కుతూ ఉండగా కిందకు జారి పడటంతో, ఆమె వెన్నెముక విరగడం జరిగింది. వెనువెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆ తర్వాత ఆమెను 1998 జనవరి 20వ తారీఖున వెల్లూరులో ఉన్న సీఎంసికి మెరుగైన చికిత్స కోసం తరలించడం జరిగింది. అక్కడ కూడా ఆమె ఆరోగ్య పరిస్థితి ఏమాత్రం మెరుగుపడకపోగా, ఇంకా క్షీణించింది. ఆమెకు మంచి చికిత్స చేసి, బాగు చేయాలనుకున్న డాక్టర్ల ప్రయత్నాలన్నీ వ్యర్థమై పోవడంతో, 1998 జనవరి 22 తారీఖున ఆమె దైవ రాజ్యంలో ప్రవేశించారు. ఆమె 15 సంవత్సరాలపాటు ఎంతో బలమైన పరిచర్య చేశారు. ఆమెని ఎప్పుడు చూసినా, ఎల్లప్పుడూ సువార్త పంచుతూనే కనపడేవారు. ఆమె జీవించిన ఎంతో సరళమైన, ఆదరణ సహిత జీవితాన్ని బట్టి ఆమెను అందరూ ఎల్లప్పుడూ అభినందిస్తూ, జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారు. ఆమె తన అత్యుత్తమ శక్తి, సమయాలను దేవుని కోసం వెచ్చించారు.

**- రెవ.డా.ఈ.రాజన్**

# పథ నిర్దేశకులు



## జాన్ డడ్లీ

**ఒక ఉద్దేశం కొరకు రక్షించబడ్డాడు**

జాన్ డెడ్లీ వుడ్ బెర్రీ గారు చైనాకు వెళ్ళిన మిషనరీలకు పుట్టిన రెండవ తరం క్రైస్తవుడు. వీరి తాత గారి కుటుంబీకులు కొరియా యుద్ధంలో పట్టబడిన చైనా యుద్ధ ఖైదీలకు పరిచర్య చేసే చాప్లెన్ లుగా పరిచర్య చేయడానికి తమ జన్మభూమి విడిచి వెళ్లారు. 1939 శీతాకాలంలో మూడు సంవత్సరాలు వయస్సులో ఉన్న తాను "చిన్నపిల్లాడి వలె మొదటిసారిగా క్రైస్తవుడయ్యానని ఆయన అంటారు. అక్కడి యాంటాయ్ ఓడరేవు లోని అతి శీతల నీరు, అతనిలోని విశ్వాసాన్ని గడ్డకట్టించింది అని ఆయన తరచుగా చెబుతూ ఉంటారు. ఐదు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు  అక్కడి మంచులో పడిపోవడం ద్వారా ఆయనకి నిమోనియా సంక్రమించింది. ఎంతో పోరాడి దాని నుండి బయటపడిన ఆయన, తన జీవితం లో దేవుని జోక్యం ఎంతగానో ఉందనే భావనకు వచ్చేసాడు. కేవలం ఐదు సంవత్సరాల వయసులోనే "నేను ఒక ఉద్దేశం నిమిత్తం రక్షించబడ్డాను" అని నేనే స్పృహ కలిగి ఉండేవాడిని,అని ఆయన అంటూ ఉంటారు.

రెండు సంవత్సరాల పాటు, దేవుని కృప వారి జీవితాల్లో నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. జపాన్ వారు అమెరికాపై యుద్ధాన్ని ప్రకటించి పరల్ హార్బర్ పై బాంబులు వేశారు. అప్పుడు వారు చైనాలోని కొన్ని ప్రాంతాల్ని ఆక్రమించుకుని డడ్లీ గారి కుటుంబాన్ని యుద్ధ ఖైదీలుగా తీసుకెళ్లారు. ఆ సమయంలో పిల్లలూ తల్లిదండ్రుల నుంచి వేరు చేయబడి దేశం లోని వేర్వేరు చోట్ల ఉంచబడ్డారు. అనేక నెలల తర్వాత అమెరికా జపాన్ల మధ్య పౌరులను ఇచ్చిపుచ్చుకొనే  ఒడంబడిక తర్వాత మాత్రమే ఈ కుటుంబం తిరిగి ఏకమవ్వగలిగింది. అలా ఏకమైన తర్వాత ఈ కుటుంబం, ఓడలో ప్రయాణిస్తూ అనేక కష్టాలని అనుభవిస్తూ చిట్ట చివరికి న్యూయార్క్ ఓడరేవును చేరుకోగలిగింది.

**వెళ్లేందుకు శిక్షణ**

13 సంవత్సరాల వయసులో డడ్లీ ఒక "కొత్త విషయాన్ని" కనుగొన్నాడు. అది ఏమిటంటే, సామ్యూల్ జ్వేమర్ అనే పథనిర్దేశక మిషనరీ ద్వారా- "ఈ ప్రపంచంలో అతి కష్టమైన మరియు బహు విలువైన పారితోషకం పొందే పని ఏదైనా ఉంది అంటే, అది ముస్లిం ల మధ్య పరిచర్య చేయుటమే" అన్నది. డడ్లీ 1955లో ఫుల్లర్ వద్ద బ్యాచిలర్ ఆఫ్ డివినిటీ విద్యా కార్యక్రమంలోనికి చేరాడు. అలా చేరటం ద్వారా అతను ప్రతీ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థులు మిషను క్షేత్రాలకు ప్రయాణించే మరియు విభిన్న సంస్కృతుల మధ్య పరిచర్య చేస్తూ తమ విద్యను పూర్తి చేసే అవకాశాన్ని పొందాడు. ఆ విధంగా డడ్లీ అమెరికన్ యూనివర్సిటీ ఆఫ్ బీరట్ లో చదివే అవకాశాన్ని పొందాడు.

అక్కడే ఆయన బీరట్ కాలేజ్  ఫర్ ఉమెన్ లో విద్యాభ్యాసం చేస్తున్న రోబర్ట అనే తన భవిష్యత్తు భార్యని, తన పరిచర్య భాగస్వామిని కలుసుకున్నారు. పాశ్చాత్యులు తరచుగా మహమ్మదీయుల్ని ఆడంబరరహితులుగా చూస్తూ వారి ఘనమైన సాంస్కృతిక  ఆచార సాంప్రదాయాలను, వారి లలిత కళలను, వేదాంత ధోరణిలను పూర్తిగా అలక్ష్యం చేస్తారు. అయితే డడ్లీ గారి హృదయం మిషనరీ భారం కలిగినది.  లెబనాన్ తాను వెచ్చించిన సమయం లో మహమ్మదీయులకు సువార్త అందించాలంటే ఎంతో కఠినమైన మేధోపరమైన సిద్ధపాటు మరింత ప్రభావవంతమైన సాక్ష్య జీవితం అవసరమని ఆయన గ్రహించాడు.

**వారధుల నిర్మాణం**

ఫుల్లర్  నుండి పట్టభద్ర విద్యను పూర్తి చేసుకున్న తర్వాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం వారు అతనిని, ఇస్లాం వేదాంత నిపుణుడైన సర్ హామిల్టన్ గిబ్స్ ఆధ్వర్యంలో ఉన్నత విద్య ని అభ్యసించడానికి ఎంపిక చేసింది. డడ్లీ  తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయడానికై  తన వ్యాసాంగాన్ని థియాలజీ ఆఫ్ హసన్ అల్-బన్నా రచించాడు.  అతను త్వరలోనే అరబ్బు సంస్కృతి సాంప్రదాయాలలో మునిగిపోతాడన్నట్లుగా, అక్కడ ఎవరికీ

క్రీస్తుకై మార్చలేడు, అన్నంతగా అతను అరబ్బు సంస్కృతి సాంప్రదాయాల గురించి నేర్చుకోవడంలో మునిగిపోయాడు. డడ్లీ, ఇస్లాం దేశంలో ఉన్న వారి ప్రత్యేక సంస్కృతి సాంప్రదాయాల ను ప్రేమిస్తూ, వాటిని నేర్చుకుంటూ వాటిని అభ్యసిస్తూ ఉండేవాడు. అవి ఏమైవున్నవో వాటి ద్వారానే యేసుక్రీస్తు యొక్క ప్రేమ సత్య వెలుగులను ఆ దేశస్థులకు ప్రకటించాలని ఆకాంక్షిస్తూ ఉండేవాడు.

అనేక సంవత్సరాల శిక్షణ ,సూక్ష్మ పరిశీలన తర్వాత డడ్లీ రోబర్టాలు తమ ఇద్దరు పిల్లలతో కలిసి సంపూర్ణ కాల మిషనరీల ుగా పాకిస్తాన్ కు వెళ్లడం జరిగింది .వీరికి ప్రెస్బిటేరియన్ చరి ్చ వారు దాతలుగా వ్యవహరించారు. డడ్లీ రావల్పిండి లో ఉన్న క్రిస్టియన్ స్టడీ సెంటర్ లో పని చేస్తూ, క్రైస్తవ్యానికి ఇస్లాంకు మధ్య వారధులును నిర్మించడంలో గొప్ప పురోగతి సాధించారు. తద్వారా ఇరు మతాల మధ్య పరస్పర గౌరవాభిమానాలు పెరిగాయి. అంత మాత్రవే కాదు మహమ్మదీయులు క్రైస్తవ్యంలోనికి రావడం ప్రారంభించారు.

## పండితుడు, పాస్టరు, అడ్వకేటు

డడ్లీ గారికి ఉన్న పాండిత్య జ్ఞానం, ఊహించని విధంగా విపత్కర పరిస్థితుల్లో ఆయనకు, తన చుట్టూ ఉన్నవారికీ ఎంతో సహకరమైంది. మొదటిసారి ఆయన ఆఫ్ఘనిస్తాన్ కు వెళ్ళినప్పుడు లూకా సువార్త ప్రతులను కలిగిన ఇద్దరు మిషనరీలు అరెస్టు చేయబడ్డారు. డడ్లీ గారు కోర్టుకు ప్రత్యక్షంగా హాజరు కాకపోయినప్పటికీ, ఆయన ఒక ప్రతివాద లాయర్‌ని పెట్టి ఖురాన్‌లోని వచనాలు, క్రైస్తవులు మహమ్మదీయులు శాంతి-యుతంగా కలిసిమెలిసి ఉండవచ్చు అని తెలియజేస్తున్నాయి అని వాదింప చేస్తూ తానూ, ఆ ఖైదీలూ సంరక్షించబడేలా వాదింపజేశారు.

ఏడవ శతాబ్దపు ఇస్లాం దురాక్రమాల తర్వాత సౌదీ అరేబి యాలో మొట్టమొదటిసారిగా నివాసిత పాస్టర్ గా సేవ చేయడానికి పంపబడిన డడ్లీ గారు, సౌదీ అరేబియాలో కూడా ఇటువంటి పరిస్థితినే ఎదుర్కోవటం జరిగింది. సౌదీ అరేబియా రాజధాని రియాజ్ పట్టణంలో ఊహించని విధంగా క్రైస్తవుల సంఖ్య పెరుగుతూ ఉండటం, అక్కడి ప్రభుత్వానికి అసౌకర్యంగా మారింది. అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ను శాంతింపచేయడం కోసం, క్రైస్తవులు ఆయా దేశాల్లో ఉన్న విధివిధానాలకు లోబడుతూ, అక్కడి ఆర్థిక వ్యవహారాలకు ఇబ్బంది పెట్టనంతవరకు తమ తమ చర్చిలలో ఆరాధనలు నిర్వహించుకోగల హక్కు కలిగి ఉన్నారు అని మహమ్మద్ ప్రవక్త గారు రాసిన ప్రతులను చూపిస్తూ అక్కడి ఉద్రిక్త వాతావరణాన్ని చల్లబరిచారు. ఆ తర్వాతనే అక్కడి క్రైస్తవులు ప్రభుత్వ ఆగ్రహ దృష్టి నుండి తప్పించుకుని ఆరాధన చేసుకునేందుకు అనుమతి లభించింది. రోబర్టా అనారోగ్యం మరియు తన పిల్లల విద్యా అవసరాలు నిమిత్తం డడ్లీ గారు అమెరికాకు తిరిగి రావాల్సిన అవసరం ఏర్పడింది. ఆ తర్వాత 11 సంవత్సరాల కు ఆయన పాకిస్తాన్, సౌది అరేబియాల పరిచర్యకు వెళ్లడం జరిగింది. ఆయన చేసిన పరిచర్యకై అరేబియా రాజు ఖలీద్ నుండి కూడా మన్ననలు పొందారు.

1992 నుండి 1999 వరకు స్కూల్ ఆఫ్ వరల్డ్ మిషన్ (ఎస్‌డబ్ల్యూఎం) డీన్ గా (అధిపతి) వ్యవహరిస్తూ ఆయన కొన్ని ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించినప్పటికీ ,మహమ్మదీయ సమాజం, వారి నేపథ్యాల పై ఆయన చేసిన అధ్యయనాలు ఎంతో ప్రభావవంతమైన మార్పుకు ప్రేరణ అయ్యాయి. ఆయన దక్షిణ ఆసియా, పశ్చిమ - తూర్పు ఆఫ్రికాలలో అనేకమంది మహమ్మదీయులు ఏదో ఒక ఆకర్షణ తో క్రైస్తవ విశ్వాసం వైపు అడుగులు వేయడంలేదనీ ,మార్పు చెందిన జీవితాలతో క్రైస్తవుల ుగా మారి మందిరాల వైపు అడుగులు వేస్తున్నాయనీ ప్రపంచానికి తెలిపాయి. ఖురాన్ లో తెలియజేయబడిన బైబిల్ గాథలను ఆయన అధ్యయనం చేసి, తన తోటి విశ్వసనీయ మహమ్మదీ-యుల బృందాలకు వాటిని వివరించేవారు. ఆవిధంగా క్రమేణ వారిని యేసుక్రీస్తు రక్షణ విశ్వాసంలోకి తీసుకురాగలిగారు.

ఎస్ డబ్ల్యూఎం డీన్‌షిప్ నుండి డడ్లీ గారు పదవీ విరమణ చేసుకున్న తర్వాత, పాకిస్తాన్లో ఉన్న పాఠశాలలో చదువుతున్న తమ మనుమ సంతానానికి, ఇతర బహిష్కృత పిల్లలకు సువార్త అందించాలనే మనవిని రోబర్టా గారు స్వీకరించారు. ఇదే సమయంలో పుల్లర్ గారు అమెరికాలో మరియు ఇతర దేశాల్లో ఉన్న మహమ్మదీయుల తో శాంతి స్థాపన కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. డడ్లీ గారు గాథల గురించి తెలి-యజేయడంలో చురుకుగా ఉంటూ, అందుకు తగిన కీర్తిని తీసుకోవడంలో వెనక ఉండేవారు. ఆయన మిషను, విద్య, దౌత్యాలను ప్రభావితం చేసేవారు. తద్వారా క్రైస్తవులు, పశ్చిమ సమాజం మహమ్మదీయులతో సరైన సంబంధం కలిగి ఉండటంలో ఎంతో కీలకమైన పాత్ర పోషించారు.

## ఇంకా కొనసాగుతున్న ప్రయాణం

డడ్లీ గారి అత్యద్భుతమైన జీవిత గాథ, తన అసాధారణ లోతైన పరిచర్య ద్వారా మరింతగా ద్విగుణీకృతం అవుతూనే ఉంది. ఆయన్ని- త్రీ అరెస్ట్స్ ఇన్ త్రీ కంట్రీస్, హిచ్ హైకింగ్ ఫ్రమ్ న్యూయార్క్ టు ఈక్విడార్ అండ్ పాకిస్తాన్ అండ్ ఇండియా, వర్కింగ్ యాజ్ ఏ డెక్ హాండ్ ఫర్ పాస్సేజ్ ఫ్రమ్ పనామా టు యునైటెడ్ స్టేట్స్, నెగోషియేటింగ్ ఆన్ బిహాఫ్ ఆఫ్ హోస్టేజెస్, లీవింగ్ త్రూ సివిల్ వార్స్ అండ్ రెవల్యూషన్స్ అనే స్మృతి గాథలను రాయవచ్చు కదా" అని అనేకమంది ఆయనకు సూచనలు ఇస్తూ ఉంటారు. ఇవి రాయడం ద్వారా ఆయనకి రచనా సంస్మరణలు తప్పకుండా వరిస్తాయి.

ఇందుకు ఆయన తన తలని అడ్డంగా ఊపుతూ -"లేదు, లేదు ఇలాంటివి చేయడానికి నా వద్ద ఏమాత్రం సమయం లేదు, నాకు ఎంతో పని ఉంది" అని అంటారు.

# ఛిఖ్లి సంఘ చరిత్ర





రచయిత: ఎల్ మాసిలామణి

### సాధారణ వివరాలు:

ఛిఖ్లి (లౌచాలీసాజ) గ్రామం గుజరాత్ రాష్ట్ర దదంగ్స్ జిల్లా, ఉప ప్రధాన కేంద్రం సుభీర్ లో ఉంటుంది. ఈ గ్రామ జనాభా కేవలం 395 మంది మాత్రమే. దంగ్స్ జిల్లాలోని అత్యల్ప జనాభా ఉండే గ్రామాలలో ఇది 89వది. భౌగోళికంగా ఛిఖ్లి (లౌచాలిసాజ) గ్రామం 7 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. ఇది ఆ జిల్లాలోని 73వ అతిపెద్ద గ్రామం. ఈ గ్రామంలో ప్రతి చదరపు కిలోమీటర్ కి 57 మంది జనసాంద్రత కలిగి ఉంది. లింగ నిష్పత్తి ప్రకారం, ప్రతి 1000 మంది పురుషులకు 1115 మంది స్త్రీలు ఉన్నారు.

### గుజరాత్, దదంగ్స్ జిల్లా, ఛిఖ్లీ జనాభా

గుజరాత్ రాష్ట్ర దదంగ్స్ జిల్లా, దంగ్స్ తాలూకాలో ఉండే ఛిఖ్లి అనే ఈ గ్రామం ఒక మధ్యస్థ గ్రామం. ఈ గ్రామంలో మొత్తం 91 కుటుంబాలు నివసిస్తున్నాయి. 2011 జనాభా గణాంకాల ప్రకారం -ఈ గ్రామ జనాభా మొత్తం 395 మంది మాత్రమే, అందులో 183 మంది పురుషులు 212 మంది స్త్రీలు.

2011 అక్షరాస్యతా గణాంకాల ప్రకారం గుజరాత్ రాష్ట్ర అక్షరాస్యత శాతమైన 78.03% తో పోలిస్తే ఛిఖ్లి అక్షరాస్యత శాతం చాలా తక్కువగా అంటే 56.31% గా ఉంటుంది. ఈ గ్రామంలో పురుషుల అక్షరాస్యత శాతం 66.43% గా ఉండగా స్త్రీల అక్షరాస్యత శాతం 47.93%.

### కులాల వివరాలు

ఈ గ్రామంలో అత్యధిక శాతం జనాభా షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారే. వీరి శాతం 100 గా ఉంది. ఛిక్లీ గ్రామంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు ఎవ్వరూ నివసించడం లేదు

### వృత్తి జీవనం

ఛిఖ్లి గ్రామ జనాభాలోని మొత్తంలో 211 మంది వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిలో 86.73 % మంది గత ఆరు నెలలుగా తాము చేస్తున్న పని/ఉద్యోగమే తమకు ముఖ్య జీవనాధారం గా కలిగి ఉన్నారు. మరొక 13.27% మంది గత ఆరు నెలల కంటే తక్కువగా కొద్దిపాటి పనులు చేసుకుంటూ జీవనోపాధి కలిగి ఉన్నారు.

### జనాభా ఎదుగుదల

గత పది సంవత్సరాల్లో ఈ గ్రామ జనాభా లో -27.3% తరుగుదల సంభవించింది. 2001 జనాభా గణాంకాలు ప్రకారం ఈ గ్రామం జనాభా 543 మంది.

### ప్రారంభ పరిచర్య:

1981 జూన్ 8వ తారీఖున ఎల్ మాసిలామణి గారు తన భార్య శ్రీమతి వనమతి, వారి 2 సంవత్సరాల 8 నెలల

మొదటి కుమారుడు ఎం.జాన్ కింగ్స్లే తో పీపల్ దహాద్ గ్రామంలో ఒక ఇంటిని అద్దెకి తీసుకోవడం ద్వారా ఆహ్వా ఫీల్డు పరిచర్యకై తెరవబడింది. అలా పరిచర్య చేస్తున్న సమయంలో వారు జున్నేర్ గ్రామం లో సువార్తకు స్పందన బాగుందని తెలిసి 1981 నవంబర్ 31న అక్కడికి తరలి వెళ్లారు. జున్నేర్ గ్రామంలో పరిచర్యకు ప్రతిఘటనలు ఎదురు కావడంతో, వారు 1982 ఆగస్టు 30వ తారీఖ-ున అహ్వాకు వెళ్లడం జరిగింది .అక్కడ ప్రతిఘటనలు ఎదుర్కొంటున్న సమయంలో అహ్వా చర్చి పాస్టర్ రెవ. టి.వి గైక్వాడ్ గారు వీరికి ఎంతగానో సహాయం చేశారు. డోల్యంబర్ గ్రామ పెద్ద మరియు మనోభాయ్ గారు వారిని తమ గ్రామానికి రమ్మని ఆహ్వానించడంతో ఈ కుటుంబం 1983 మార్చి 12 తారీఖున డోల్యంబర్ గ్రామానికి తరలి వెళ్లడం జరిగింది.

డోల్యంబర్ మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు యేసుక్రీస్తు స్వస్థతలను కోరుకుంటూ వారి చెంతకు రావడం జరిగింది. దేవుడు ఆ గ్రామంలో అనేక అద్భుత స్వస్థతలు చేశారు. ఛిఖ్లీ డోల్యంబర్ కు సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. డోల్యంబర్ సంఘం, చుట్టుపక్కల ఉన్న ప్రజలను ఒక రక్షణ త్రోవగా మారింది. డోల్యంబర్ చర్చిలో ఛిక్లి గ్రామస్తులు యేసుక్రీస్తు రక్షణను స్వస్థతలను అనుభవించారు.

ఛిఖ్లీ గ్రామ మొట్టమొదటి విశ్వాసి జతర్య భాయ్ జన్య భాయ్ పవర్ గారు తన మారుమనసు అనుభవాన్ని ఈ విధంగా తెలియజేశారు (1985లో వీరు బాప్తీస్మం పొందారు.)

నేను మా పితృపారంపర్య మతాన్ని అనుసరించేవాడిని. నాకు ఎప్పుడూ ఒంట్లో బాగోకపోయినా నేను భగత్ లు షమన్లు లేక మాంత్రికుల వద్దకు వెళ్లి వారి వద్ద దేవునికి మొక్కుకుని నా స్వస్థతకై కొన్ని అర్పణలు అర్పించేవాడిని. ఒకసారి నాకు కడుపులో తీవ్రమైన నొప్పి వచ్చింది. ఒళ్లంతా కూడా నొప్పుల మయమయ్యింది. అప్పుడు నేను భగత్ ల వద్దకు వెళ్లి పూజలో కోళ్లను బలి ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టాను. అయినా నాకు ఆరోగ్యం



చేకూరలేదు. ఆ తర్వాత నేను ఆసుపత్రికి వెళ్లి అక్కడ ఒక నెల రోజులు పాటు ఉండి చికిత్స తీసుకున్నాను, అయినప్పటికీ నాకు స్వస్థత చేకూరలేదు. నా ఛాతీ, కడుపులో మరింతగా నొప్పి పెరగసాగింది. ఒకరోజు ఒక స్త్రీ నాతో- డోల్యంబర్ గ్రామంలో క్రైస్తవులు నివసిస్తున్నారు, నువ్వు వారి ప్రార్థనకు వెళితే స్వస్థత పొందగలవు అని తెలియజేసింది. అప్పుడు నేను నా అనారోగ్యం కోసం ఎంతో ఖర్చు పెట్టినా ఆరోగ్యం చేకూరలేదు అక్కడ వారు చేసే ప్రార్థనకు స్వస్థత కలుగుతుందా? అని అనుకున్నాను. అయితే అప్పటికే నేను నిరాశ లో ఉన్నాను. దానితో నేను ఒక ఆదివారం నాడు డోల్యంబర్ లో నిర్వహించబడే క్రైస్తవుల కూడికకు వెళ్లాను. నా సమస్య విన్న ఆ సంఘ పెద్ద, నేను ప్రతీ ఆదివారం క్రమం తప్పకుండా ఆరాధనకు రావాలని, క్రైస్తవ విశ్వాసంలోని నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అప్పుడు మాత్రమే నాకు నా రోగం నుండి విడుదల కలుగుతుందని తెలియజేశాడు. ఇవన్నీ చెప్పిన తర్వాత ఆయన నా కొరకు ప్రార్థించాడు. మా మాంత్రికులు ఇచ్చిన ఒక దారం నా చేతికి కట్టి ఉండేది, ఆ సంఘ పెద్ద నన్ను దాన్ని తీసివేయమని కోరాడు. నేను దాన్ని తీసి పారవేసిన వెంటనే నా హృదయంలో శాంతి సమాధానాలు నెలకొన్నాయి. ఆ తర్వాత నాకు సంపూర్ణ స్వస్థత కలిగింది. నేను డోల్యంబర్ చర్చికి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా వెళ్ళటం మొదలు పెట్టాను. నేను ఆ ప్రార్థనకు నా భార్యని కూడా తీసుకువెళ్లే వాడిని. సువార్తికుడు సంపత్ భాయ్, మిషనరీ ఎల్ మాసిలామణి గార్లు మాకు క్రైస్తవ విశ్వాసం గురించి అనేక విషయాలు తెలియజేశారు. మేము వారి చెప్పింది విని అర్థం చేసుకుని, ఆ విధంగా నడుచుకునేవారం. మేము మా గ్రామమైన

ఝిళ్లీ నుండి డోల్యంబర్ గ్రామ చర్చి కి వెళ్లడానికి 10 కిలోమీటర్ల దూరం నడుస్తూ వెళ్లే వాళ్ళం. నాకు సంపూర్ణ స్వస్థత కలగడం చూసిన మా గ్రామానికి చెందిన సోమా భాయ్, మంగు భాయ్ లు కూడా డోల్యంబర్ చర్చికి వచ్చి తమకు తమ కుటుంబ సభ్యులకు స్వస్థతలు పొందారు. ఆ తర్వాత దేవ్‌రాం భాయి మరియు మరొక నాలుగు కుటుంబాల వారు కూడా యేసు క్రీస్తును నమ్మారు. మేమందరం కలిసి డోల్యంబర్ గ్రామ సంఘ కూడుకలకు వెళ్లి వస్తూ ఉండేవారు. ఆ తర్వాత మేము మా గ్రామంలో కూడా కూడికలు నిర్వహించమని సువార్తికుడినీ మరి యు మిషనరీని కోరాం ఆ విధంగా మా గ్రామంలో 1985లో కూడికలు ప్రారంభమయ్యాయి. మా గ్రామానికి సువార్తికుడు వచ్చి కూడికలు నిర్వహించేవాడు, మెల్లగా మా గ్రామంలోని విశ్వాసుల సంఖ్య ఐదు కుటుంబాల నుండి 20 కుటుంబాలకు చేరింది .దేవుడు ఇచ్చిన ఈ ఎదుగుదలని బట్టి ఆయన స్తోత్రం. 1986లో మా గ్రామంలో ఒక బాప్తిస్మ కార్యక్రమం నిర్వహించబడింది. ఇప్పుడు నా ముగ్గురు కుమారులు, వారి కుటుంబ సభ్యులు అందరం యేసుక్రీస్తుని అంగీకరించి క్రైస్తవ విశ్వాసంగా కొనసాగుతున్నాం దేవునికి స్తోత్రం.

### మొట్టమొదటి విశ్వాసి జటార్యా భాయ్ పవార్ గారి కుమారుడు సోమ భాయ్ జటార్యా భాయ్ పవార్ గారి సాక్ష్యం.

జటర్యా భాయ్ గారి కుటుంబం 1985లో బాప్తిస్మం తీసుకుంది. 1985లో జటర్య భాయ్ గారు సువార్తికుడైన సంపత్ భాయ్, మన మిషనరీ గారిని తమ గ్రామంలో ప్రతీ వారం రాత్రి కూడికలు నిర్వహించమని కోరారు. మాసిలామణి గారు 1985 డిసెంబర్ 31 వ తాలీఖున ఝిళ్లీ గ్రామానికి వెళ్లి అక్కడ రాత్రి కూడిక నిర్వహించారు. ఆ విధంగా ఝిళ్లీ లో 1985 నుండి మన మొట్టమొదటి విశ్వాసి జటార్య భాయ్ గారి ఇంటి వద్ద రాత్రి కూడికలు ప్రారంభమయ్యాయి.

### ఝిళ్లీ సంఘ ఎదుగుదల

మొట్టమొదటి విశ్వాసి జటార్యా భాయ్ గారి స్వస్థత, సాక్ష్య జీవితం కారణంగా ఝిళ్లీ గ్రామంలో అనేక మంది రోగులు యేసుక్రీస్తు స్వస్థత శక్తిని కోరుకున్నారు. దానితో జటార్యా భాయ్ గారి ఇంటి వద్ద నిర్వహించబడే రాత్రి కూడికలకు వారందరూ హాజరయ్యే వారు. ఆ తర్వాత అక్కడ ఒక పూరి ఇంటి చర్చి స్థాపించబడింది. 1987 జనవరి 31 తాలీఖున ఝిళ్లీ గ్రామంలో ఒక ప్రత్యేక కూడిక, బాప్తిస్మ కార్యక్రమం నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రెవ. ఇశ్రాయేల్ దేవదాస్ గారు మన కార్యాలయ సిబ్బంది సభ్యుడైన రాజేంద్రన్ గారు ఎల్. మాసిలామణి గారు హాజరై ప్రత్యేక రాత్రి కూడికను నిర్వహించి, అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి డోల్యంబర్, దమద్ విహిర్ లనుండి అనేకమంది హాజరయ్యారు. 1987 జనవరి 31 తాలీఖున శ్రీమతి మాసిలామణి గారు, శ్రీమతి ఇశ్రాయేల్ గార్లు కూడా ఝిళ్లి గ్రామానికి వచ్చారు. ఆ రోజు నిర్వహించబడిన బాప్తిస్మ కార్యక్రమంలో 25 మందికి రెవ. ఇశ్రాయేలు దేవదాస్ గారు బాప్తిస్మాలు ఇచ్చారు.

### జమ్ము భాయ్ కాలూ భాయ్ (1986లో బాప్తిస్మం పొందారు.)

నేను, నా చిన్ననాటి నుండే విగ్రహారాధన చేస్తూ ఉండేవాడిని. నేను పింప్రీ పాఠశాలలో 8 తరగతి వరకు చదువుకున్నాను. పేదరికం కారణంగా నా చదువు ముందు కొనసాగలేదు. మా నాన్నగారు చనిపోవడంతో కుటుంబ బాధ్యత నా పైన పడింది. ఆ తర్వాత మా అమ్మగారు కూడా చనిపోయారు, నేను ఎంతో నిరుపేదనైపోయాను. నా అనారోగ్యం కోసం ఖర్చు పెట్టడానికి కూడా నా వద్ద డబ్బులు ఉండేవి కావు. ఒకసారి నేను, నా భార్య ఇద్దరమూ అనారోగ్యం పాలయ్యాం. నా కడుపులో ఒక గట్టి కణితి ఏర్పడింది. చికిత్సకై మా వద్ద ఏమాత్రం డబ్బులు లేవు, మాకు డబ్బులు ఇవ్వడానికి కూడా ఎవరూ సిద్ధంగా లేరు. మా బంధువైన జటార్యా భాయ్ గారు క్రైస్తవ విశ్వాసంలోకి వస్తే మీకు ఉచితంగా స్వస్థత కలుగుతుందని తెలి-యజేశారు. దాంతో మేము మా గ్రామంలో నిర్వహించబడే క్రైస్తవ కూడికలకు హాజరయ్యాం. మా బాబాయి జటర్యా గారు మా కోసం ప్రార్థించారు. నేను, నా భార్యా ఇద్దరం



స్వస్థపడ్డాం. సువార్తికల బోధనలు, బైబిల్ ను చదవడం ద్వారా నేను క్రైస్తవ విశ్వాసం గురించి ఎన్నో విషయాలు అర్థం చేసుకున్నాను. 1986లో మేం మా గ్రామంలో బాప్తిస్మాలు పొందాం.

**సోనియా భాయ్ రౌజు భాయ్ కోత్వా మరియు సారు బెన్ (కచ్చా చర్చి భవన స్థల దాత)**

"ఏదో తెలియని అనారోగ్యం పాలైన నాకు, కాళ్లల్లో చేతుల్లో విపరీతమైన నొప్పులు వచ్చేవి. నేను ఏమాత్రం పని చేయలేకపోయేవాణ్ణి. మా బంధువైన జటర్యా బాయ్ గారు క్రైస్తవ విశ్వాసంలోకి వస్తే స్వస్థత కలుగుతుందని తెలియజేశారు, మా కోసం ప్రార్థించారు. జటర్య బాయ్ గారు నన్ను వాఘై మిషను ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స ఇప్పించారు. అక్కడ 2 నెలలు చికిత్స తీసుకున్న నాకు స్వస్థత కలిగింది. ఆ తర్వాత నేను క్రైస్తవుడిని అయ్యాను. నాకు ఇద్దరు కుమారులు. వారిద్దరికీ వివాహమైంది, వారి కి చాలా మంది పిల్లలు ఉన్నారు. దేవుడు ఆశీర్వదించిన కారణంగా మేమందరం చల్లగా ఉండటంతో, నేను చర్చి భవన నిర్మాణాలు కోసం నా స్థలాన్ని సమర్పించాను. దేవుడు నన్ను ఎంతగానో ఆశీర్వదించారు. అంతకుముందు నేను పిచ్చివాడిలా ఉండేవాడిని, ఇప్పుడు దేవుడు నన్ను మంచివాడిగా మార్చి వేశారు.

చర్చి నిర్మాణం

1986లో ప్రారంభమైన రాత్రి కూడికలు, మొట్టమొదటి విశ్వాసి జటర్య భాయ్ఁ గారి ఇంటి వరండాలో నిర్వహించబడేవి .ఆ కూడికలు ప్రారంభమైన 3 సంవత్సరాల తర్వాత ఛిఖ్లిలో స్థిర చర్చి నిర్మాణం జరిగింది. 1987 జులై 9 వ తారీఖున ఎన్ఎస్ఎం సిబ్బందియైన డాక్టర్ పాల్ గారు తెల్లవారుజామున అహ్వాకు వచ్చారు. వారితో పాటు మాసిలామణి గారి కుటుంబం, రెవ. ఇశ్రాయేలు గారి కుటుంబం, సహో. తంగవేలు గారు ఛిఖ్లి గ్రామానికి బస్సులో వచ్చారు. డాక్టర్ పాల్ గారు ఈ కొత్త కచ్చా చర్చిని దైవ మహిమార్థం ప్రతిష్టించారు.

1991 నవంబర్ 28వ తారీఖున పునర్ నిర్మించబడిన ఛిఖ్లి చర్చిని, రెవ టి.వి గైక్వాడ్ గారు రాత్రి కూడిక నిర్వహించి దైవమహిమార్థం ప్రతిష్టించారు. ఆ కూడికకు సహో. రాఖేష్, ఎల్ మాసిలామణి గార్లు కూడా వచ్చారు.మొదట్లో ఈ చర్చి క్రైస్తవేతరుల స్థలంలో ఉండేది. 1998 జూన్ నెలలో ఆ చర్చి విశ్వాసులు స్థలంలోకి మార్చబడింది ఈ చర్చి ప్రతిష్టాపన సమయంలో మేళా కూడా నిర్వహించబడింది. పక్కా చర్చి నిర్మాణం: 2010 మార్చి 20వ తారీఖున పక్కా చర్చి నిర్మాణం పూర్తయింది. ఈ చర్చి నిర్మాణం 5 రోజుల్లోనే పూర్తవడం జరిగింది ఈ చర్చి నిర్మాణం కోసం విశ్వాసులే శ్రమదానం చేశారు. శ్రీమతి మరియు శ్రీ ధర్మధురై గారు 2011 సెప్టెంబర్ 25 తారీఖున ఈ చర్చిని దైవ మహిమార్థం ప్రతిష్టించారు ఈ ప్రతిష్టాపనా కార్యక్రమానికి ఇతర ప్రాంతాల నుండి 10 మంది విచ్చేశారు.

## విశ్వాసుల సాక్ష్యాలు

**1. షాలుబెన్ గోవిందా భాయ్:**

నేను నా భర్తతో కలిసి మా పూర్వీకుల మత సాంప్రదా-యాల్ని పాటిస్తూ ఉండేవారు. నాకు పక్షవాతం సోకడంతో దాని స్వస్థతకై అనేకమంది మాంత్రికుల వద్దకు వెళ్లి, కోళ్లను మేకలను బలిగా ఇచ్చాం. అయినా నాకు స్వస్థత కలగలేదు. నా స్వస్థత నిమిత్తం ఎంతో డబ్బును ఖర్చుపెట్టినా ఉపయోగం లేకపోయింది. చివరికి నేను కుంటి దాన్నయి నడవలేని పరిస్థితి చేరుకున్నాను. దానితో ఎంతో నిరాశ నిస్పృహలకు గురయ్యాను. చివరికి నా భర్త, పీర్ మతాన్నో లేక మరో ఇతర మతాన్నో అయినా స్వీకరించి స్వస్థత పొందు, అని అన్నాడు. మా గ్రామంలో అప్పుడు ఒక క్రైస్తవ కూడిక నిర్వహించబడుతుంది, దానికి నేను వెళ్లడం ప్రారంభించాను. మెల్లగా నాకు స్వస్థత కలగుతూ ఉండటంతో నేను నడవ సాగాను. ఆ తర్వాత నేను యేసుక్రీస్తు లో విశ్వాసముంచి ఆయన్ని నా సొంత రక్షకుడిగా అంగీకరించాను.

## 2. దేవరాం భాయ్ పాండు భాయ్

నేను నా పూర్వీకుల మత సంప్రదాయాలను పాటిస్తూ ఉండేవాడిని. నాకు తరచుగా తలనొప్పి వచ్చేది మరియు చాలా సార్లు స్పృహ తప్పి పడిపోతూ ఉండేవాడిని. సాతాను నన్ను అనుసరిస్తూ ఉం," నేను నిన్ను తినేస్తాను" అని నన్ను భయపెడుతూ ఉండేది. అప్పుడు నేను పెద్దగా అరుస్తూ పరిగెడుతూ ఉండేవాడిని, నా ఒళ్ళంతా ఎంతో నొప్పులుగా ఉండేది. నన్ను భగత్ లు, షమన్ల దగ్గర తీసుకెళ్లి, నాతో పూజలు చేయించి కోళ్ళను, మేకలను బలి ఇప్పించేవారు. అయినా నాకు స్వస్థత కలగలేదు. సాతాను నాకు కనపడుతూ నాతో వస్తూ ఉండేవాడు. ఆ సమయంలో మా గ్రామ చర్చి పెద్ద జటర్య భాయ్ గారు నాకు యేసుక్రీస్తు గురించి, క్రైస్తవ విశ్వాసం గురించి తెలియజేసి యేసుని అంగీకరిస్తే సాతాను నన్ను వదిలిపెట్టి వెళ్ళిపోతాడనీ, నాకు ఆరోగ్యం చేకూరుతుందనీ తెలియజేశారు. దానితో నేను మా గ్రామంలో నిర్వహించే క్రైస్తవ కూడికలకు వెళ్ళటం ప్రారంభించాను. అక్కడి పెద్దలు నా కోసం ప్రార్థించారు, నాకు స్వస్థత కలిగింది. ఇక అప్పటినుండి నాకు సాతాను కనిపించడం లేదు. నా భార్య, నేను యేసుక్రీస్తుని అంగీకరించి 1987లో బాప్తిస్మాలు పొందాం.

## సంఘ /చర్చి వివరాలు

1. 2013 ఏప్రిల్ నెలలో ఈ చర్చిని ఎఫ్ఎంపిబి వారు, చర్చ్ ఆఫ్ నార్త్ ఇండియా, గుజరాత్ డయోసెస్ వారి కి అప్పగించారు. ఈ చర్చి పిప్లాయ్ దేవి పాస్టరేటు కిందకు వస్తుంది.

2. సంఘ సంఖ్య: విశ్వాసంలో వెనకకు తిరిగిన వారందరితో కలిపితే, ఇక్కడ బాప్తిస్మం పొందిన వారి సంఖ్య 150. వీరిలో 50 మంది విశ్వాసంలో నుండి జారిపోయారు. 27 కుటుంబాలకు చెందిన 100 మంది ఇంకా విశ్వాసంలో కొనసాగుతున్నారు. ఈ చర్చికి ఇతర గ్రామాల నుండి విశ్వాసులు ఎవ్వరూ రావడం లేదు. ప్రతీ ఆదివారం జరిగే ఆరాధనకు 35 మంది హాజరు అవుతారు.

3. సంఘంలోని ప్రజా సమూహాలు: ఈ సంఘానికి ఎక్కువ శాతం మంది భిల్ ప్రజా సమూహం వారు వస్తారు. అతి కొద్ది సంఖ్యలో కుక్నా ప్రజా సమూహం వారు కూడా వస్తారు.

4. కేటచిస్ట్ : ఈ చర్చికి గుహదియా గ్రామానికి చెందిన లాస్య భాయ్ లక్ష్మణ్ భాయ్ కేటచిస్ట్ (భోధకుడు) గా వ్యవహరిస్తున్నారు. సంఘ కూడికలన్నీ వీరి ద్వారానే నిర్వహించబడతాయి అందుకు వీరు ఎటువంటి జీతం తీసుకోవడం లేదు. ఈ చర్చికి ప్రతి నెలకో లేక రెండు నెలల కో ఒకసారి పాస్టర్ గారు వస్తారు.

5. సంఘ కార్యక్రమాలు: ప్రతీ ఆదివారం ఆరాధన నిర్వహించబడుతుంది. గృహ దర్శన ప్రార్థనా కూడికలు, శుక్రవార కూడికలు నిర్వహించబడతాయి.

6. కానుకలు: ప్రతినెలా సుమారుగా 350 నుండి 400 రూపాయలు కానుకలుగా వస్తాయి.

కానుకల రీతులు : ఇవి ఆదివార ఆరాధనా అర్పణలు, కృతజ్ఞతా అర్పణలు, ప్రధమ పంటల అర్పణల రూపంలో ఉంటాయి .

అవుట్ రీచ్ పరిచర్య: ఛిఖ్లీ పూర్తి జనాభా సుమారుగా 500 మంది. ఈ గ్రామంలోని వారందరి రక్షణ కోసం ప్రతి నెలా ఒక రోజు పక్కనే ఉన్న అడవిలో మరియు చర్చిలోనూ ఉపవాస ప్రార్థన నిర్వహించబడుతుంది. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం బారిన పడితే, వారు స్వచ్ఛందంగా వెళ్లి విశ్వాసులని ప్రార్థించమని కోరతారు.

8. వలస: ఈ గ్రామానికి చెందిన 75% మంది ప్రజలు చెరుకు పంట కోత కార్మికులుగా వెళ్తారు. ఆ సమయంలో చర్చికి కేవలం 10 నుండి 12 మంది మాత్రమే హాజరౌతారు.

9 .ప్రార్థనాంశాలు:

రెండు ప్రాంతాలని కలిపి ఒక చర్చిగా చేయవలసి ఉంది

దుష్ట మార్గాలలో ఉంటూ నశించిపోతున్న ప్రజలందరూ దేవుని చెంతకు రావాలి

సంఘ కార్యక్రమాలన్నీ చక్కగా నిర్వహించబడాలి

విశ్వాసులందరూ విశ్వాసంలో బలపడాలి




# కృపగల దేవుని స్పర్శ

గుజరాత్ రాష్ట్ర చోటా ఉదయపూర్ జిల్లా బోదేలి మిషను ఫీల్డు లో రీనా బెన్ అనే ప్రార్థనా యోధురాలు నివసిస్తోంది. దేవుని కృపతో ఆమె గర్భం దాల్చింది. అయితే, స్కాన్ చేసిన వైద్యులు గర్భాశయంలో ఉండవలసిన పిండం గర్భాశయ నాళంలో ఉందనీ, అది ఆమె ఆరోగ్యానికీ పిండానికీ ఎంతో ప్రమాదకరమని చెప్తూ, అబార్షన్ చేయించుకుంటే మంచిదని సలహా ఇచ్చారు. అయితే రీనా దేవుని పైన ఎంతో విశ్వాసం చూపుతూ డాక్టర్లు చెప్పిన దాన్ని విస్మరించి, గర్భ విచ్ఛేదనం చేయించుకోకుండా ఉండాలని నిర్ణయించుకుంది. తన పరిస్థితి గురించి నిరంతరం ప్రార్థిస్తూ ఉండ సాగింది. ఒకరోజు రాత్రి ఆమె తన భర్తతో కలిసి ప్రార్థిస్తూ ఉండగా తన గర్భంలోకి ఏదో దొర్లుతున్నట్లు అనిపించింది, ఆమెకు విపరీతమైన కడుపునొప్పి వచ్చింది. అయినా ఆమె విడువక తన ప్రార్థనని కొనసాగించింది. మరుసటి రోజు డాక్టర్ ను సంప్రదించినప్పుడు- డాక్టర్, గర్భస్థ పిండం నాళికలో నుండి గర్భంలోకి ప్రవేశించిందని ఎంతో ఆశ్చర్యంగా తెలియజేసింది. ఇది విన్న రీనా దేవుని కృపగల స్పర్శను బట్టి దేవుని ఎంతగానో స్తుతించింది.

మీ వద్దనున్న అత్యల్పాన్ని దేవుని వద్దకు తీసుకువచ్చి ఆయన ఏమి చేయగలడో చూడండి

**1 ఆగస్ట్**
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మధుర శాంతి రమ్యరాజు, మంజ్యా నాయక్, రాజా, శ్రీమతి ఫ్లారెన్స దౌజౌపా, శ్రీమతి జెబరాణి ఎబినేజర్ శ్యాం, కృపా రక్షణ బర్రె,

# జమ్మూ

## సాంబ

### అయ్యనార్ డేవిడ్ & మన్‌ప్రీత్ కౌర్

పత్యారి మరియు సుంబు గ్రామాలలో మాకు కొత్త పరిచయాలు ఏర్పడ్డాయి. కుట్టహా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును తమ ప్రభువు మరియు రక్షకుడిగా అంగీకరించారు. మత్వాల్ గ్రామానికి వచ్చిన వలస కార్మికులు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రార్థనల కారణంగా పత్యారి గ్రామంలో రాంపాల్ చేయి ఫ్రాక్చర్ నుండి స్వస్థత పొందాడు. కూటహా మరియు సుక్కాంగ గ్రామాల విశ్వాసులు దేవుని వాక్యాన్ని పంచుకోవడానికి మిషనరీలను అనేక వ్యక్తిగత గృహాలకు తీసుకువెళుతున్నారు. కూతహా మరియు సుంబా గ్రామాలలో తీవ్రవాదుల ఉనికి ఉన్నప్పటికీ, ప్రభువు తన దైవిక రక్షణ ద్వారా పరిచర్యను సజావుగా నిర్వహించేలా చేస్తున్నాడు.

కూటాహ గ్రామంలో సువార్త వ్యాప్తికి ఆటంకం కలిగించే రోషన్ మారుమనస్సు కోసం. వివిధ వ్యాధులతో బాధపడుతున్న పత్యారి గ్రామానికి చెందిన ఆశారాణి పూర్తి వైద్యం కోసం. కుటుంబ సమస్యల కారణంగా చర్చికి రావడం మానేసిన పొంగ్వాల్ గ్రామానికి చెందిన మధుబాయి వాటిని అధిగమించి తిరిగి ఆరాధనకు వెళ్లేందుకు. కూతహ గ్రామానికి చెందిన కోనిక, శివలకు మంచి ఉద్యోగం కొరకు. సాంబా జిల్లాలో చర్చి నిర్మాణానికి అనువైన భూమిని సేకరించడం కోసం.

## బజల్దా

### వసావే ఎలేష్ ప్రభు & సునీత వాచ్యా

వ్యక్తిగత సువార్త ద్వారా దాదాపు 65 మంది వ్యక్తులకు సువార్త ప్రకటించబడింది. మహాసా మరియు బకత్ ప్రజా సమూహాలలో సువార్తకు మంచి అవకాశాలు ఉన్నాయి. 3 కొత్త కుటుంబాలు చర్చికి రావడం ప్రారంభించాయి. మన్వేల్, సెలియా గ్రామాల్లో సువార్త సభ నిర్వహించేందుకు గ్రామస్తులు అనుమతి ఇచ్చారు.

సునీల్ శర్మ కుటుంబం వాక్యాన్ని నేర్చుకోవాలనే ఆసక్తిని వ్యక్తం చేసింది. వారు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నందున వారి రక్షణ కొరకు. కూన్ గ్రామంలో పాఠశాల, మందిరం నిర్మించడాన్ని అడ్డుకుంటున్న మరియు గ్రామంలోకి మిషనరీల ప్రవేశాన్ని అడ్డుకోవాలని చూస్తున్న మత ఛాందసవాదుల కోసం.

**2**
**ఆగస్ట్**
శుక్రవారం

**పుట్టిన రోజు**

తవాంగ్‌కాన్ కప్, శ్రీమతి కుమారె భారతి భరుడే ప్రతాప్

## బషోలి

### సుర్కర్ రమేష్ భాయ్ & సునీతా బెన్

కొర్జివాడ గ్రామంలో నిర్వహించిన సువార్త సమావేశంలో దాదాపు 6 మంది వ్యక్తులు తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. సంజరు గ్రామంలో సుమారు 7 కొత్త కుటుంబాలు చర్చికి హాజరు కావడం ప్రారంభించాయి. మణికోదేవి మరియు రంబాదేవి దుష్టశక్తుల నుండి విముక్తి పొందారు. రేబార్ గ్రామానికి చెందిన మధుదేవి తన వైవాహిక జీవితంలో 7 సంవత్సరాల తర్వాత గర్భం దాల్చి బిడ్డకు జన్మనిచ్చింది.

చర్చి పెద్దలు దేశ్‌రాజ్, బిట్టు, హర్సరాజ్ మరియు గాయత్రి మరియు వారి సంఘాన్ని సమర్థవంతంగా నడిపించడానికి. దురాత్మ దాడులకు గురైన విజయరాణి విముక్తి కోసం. దేశ్‌రాజ్ కిడ్నీ వ్యాధి నుండి వైద్యం పొందడం కోసం. విబిఎస్‌కు హాజరైన మరియు సువార్త విన్న 67 మంది పిల్లలు కొరకు. విశ్వాసులలో ప్రబలంగా ఉన్న మద్యవ్యసనం నుండి విముక్తి కోసం.

## నౌషేరా

### సియాన్‌లుంగ్‌తంగ్ జౌ &లింగ్నేహోయ్; సుభాని & ఎమి బక్వా

క్రీస్తులో జీవిత పరివర్తన పొందిన 3 వ్యక్తులు. లాం, మరియు రాజ్‌పురి గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. 10 గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్ కార్యక్రమానికి 90 మంది చిన్నారులు హాజరై దేవుని వాక్యాన్ని విన్నారు. హింస కారణంగా ఆగిపోయిన కై గ్రామంలో ఆరాధన సేవను పునప్రారంభించేందుకు ప్రభువు సహాయాన్ని బట్టి.

క్రైస్తవ విశ్వాసాన్ని స్వీకరించినందుకు తన కొడుకుపై పోలీసు కేసు నమోదు చేసిన సుబాష్ తండ్రి పశ్చాత్తాపం కోసం. సుభాష్‌కు హక్కుగా ఉన్న భూమిలో దేవాలయం నిర్మించాలని చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం కోసం. క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన, నోటి క్యాన్సర్ చివరి దశలో పోరాడుతున్న ధీరివేందర్ సింగ్ కోసం. భవిష్యత్తులో ప్రణాళిక చేయబడిన సువార్త ఔట్రీచ్ పరిచర్య కొరకు.

## ప్రార్థనలో పోరాడుదాం!

పింపాల్నర్‌లోని జామ్నా చర్చిలో ఆరాధన జరుగుతున్న సమయంలో జానేకర్ సుక్లా నేతృత్వంలోని ఒక గుంపు లోపలికి ప్రవేశించి బైబిల్స్, పాటల పుస్తకాలు, కాలెండర్స్ కాల్చివేసి, విగ్రహాలను చర్చిలో ఉంచారు. అంతేగాక విశ్వాసులను బెదిరించారు. ఈ పరిస్థితి ప్రభువు అదులో ఉంచునట్లు మరియు కర్రదప్ గ్రామంలో చర్చి ఆరాధనను నిషేధించిన లక్ష్మణ్ వికాష్ మారుమనస్సు కొరకు ప్రార్థించండి.

**3**
**ఆగస్ట్**
శనివారం

## ఉధంపూర్

### అరుణ్ ఘంటా & రేణు

7 మంది వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. మహాసా మరియు బకత్ కమ్యూనిటీల నుండి 3 కొత్త కుటుంబాలు చర్చికి హాజరు కావడం ప్రారంభించారు. 4 చోట్ల నిర్వహించిన విబిఎస్ కార్యక్రమానికి 58 మంది చిన్నారులు హాజరయ్యారు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా కాలేయ కణితి నుండి కత్రా గ్రామానికి చెందిన కాళికి పూర్తి వైద్యం కోసం విశ్వాసులు వెళ్లి వారి కోసం ప్రార్థించినప్పుడు, మొత్తం కుటుంబం సాతాను దాడులు మరియు బానిసత్వం నుండి విముక్తి పొందింది.

పిలంక గ్రామానికి చెందిన పిమ్లా దేవి కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత కోసం. నిషా, దీపు మరియు రేఖ మారుమనస్సు కోసం. రోష్ని స్కిన్ ఇన్ఫెక్షన్ నుండి పూర్తిగా కోలుకోవడానికి మరియు వారి కుటుంబాలు విశ్వాసంలోకి రావడానికి. ప్రభువు సువార్త పరిచర్యను ఆశీర్వదించడానికి మరియు తెరిచిన తలుపులను తెరవబడడానికి మరియు సువార్తకు ప్రతిస్పందించేటట్లు ప్రజల హృదయాలను కదిలించడానికి.

## హిమాచల్ ప్రదేశ్

## జియోరి

### జాంఖోంగం ఐరీన్ & లెట్థన్మౌంగ్

8 గ్రామాలలో సువార్త పరిచర్య జరిగింది. 220 మంది కొత్తగా మొదటిసారిగా సువార్తను స్వీకరించారు. ముగ్గురు యేసుక్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించారు. రెండు చోట్ల శిక్షణ నిర్వహించాము. రోగగ్రస్తుడైన శీల ప్రార్థనల ద్వారా స్వస్థత పొంది పని చేయడం ప్రారంభించారడు. రక్తహీనత నుండి రేష్మాను ప్రభువు స్వస్థపరిచారు.

కొత్త విశ్వాసుల మధ్య ఫాలోఅప్ పరిచర్య కొరకు. సులోచన వెనుకబాటుతనం నుండి విముక్తి కోసం మరియు విశ్వాసంలో బలపడటానికి. భయాందోళనలు మరియు భయాల నుండి షీమా యొక్క విముక్తి కోసం. తులంపాటేల్ మోకాళ్ల నొప్పులు మరియు కంటి సమస్యల నుండి స్వస్థత కొరకు. మా స్థానిక సువార్తికుడు హరిలాల్ మరియు అతని భార్య కిడ్నీ స్టోన్ నుండి స్వస్థత కొరకు. విజయలక్ష్మికి సంతానం కొరకు. తన తల్లిదండ్రుల మధ్య సఖ్యత లేని కారణంగా వేదనకు గురౌతున్న 8వ తరగతి చదువుతున్న కొత్తగా హాస్టల్‌కు వచ్చిన అమోస్‌ను దేవుని ఓదార్పు కొరకు.

## దేవునికి అన్నీ సాధ్యమే!

ఉత్తరాఖండ్‌లోని మల్డన్‌చోర్‌లోని వాడ్రాఫ్ గ్రామానికి చెందిన సుఖ్వేందర్ సింగ్ దురాత్మ దాడికి గురవడంతో ఆహారం తినడం మానేశాడు. అతమాత్రమేగాక అతని బట్టలు విప్పి నగ్నంగా తిరుగుతూ విపరీతమైన చేష్టలు చేసేవాడు. అతని తల్లిదండ్రులు అతని స్వస్థత కొరకు అనేకచోట్లకు తీసుకువెళ్ళిన స్వస్థత లేదు. ఈ సమయంలో ఉపవాస ప్రార్థనలో మన విశ్వాసులు భారంతో ప్రార్థించగా ప్రభువు అతనిని దురాత్మబారి నుండి విడిపించారు. అతను మారుమనస్సు పొంది సాధారణ వ్యక్తిలాగా మారాడు. ప్రభువుకే మహిమ కలుగును గాక!

## 4 ఆగస్ట్
ఆదివారం

### పుట్టిన రోజు

శ్రీమతి మంగయారకాసి బెంజిమెన్,
శ్రీమతి సువిలా జ్ఞానప్పు డానియేల్

## రెకాంగ్‌పియో

### శంకర్ & రూత్ మేరీ

5 క్రూసేడ్ సమావేశాల కోసం. 8 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. ఫిల్మ్ పరిచర్య 8 ప్రదేశాలలో ప్రసారం చేయబడ్డాయి మరియు అనేక ఇతర ప్రదేశాలలో సమావేశాలను నిర్వహించే అవకాశంను ప్రభువు కల్పించారు. శాంతి తన బానిసత్వం నుండి విముక్తి పొందింది. రక్తపోటు మరియు ప్యాంక్రియాటిక్ రాళ్ల నుండి సత్య ప్రార్థనల ద్వారా విముక్తి మరియు వైద్యం కోసం.

సువార్త కొత్తగా గ్రామాలకు చేరుకోవాలి. 4 కొత్త ప్రదేశాలలో క్రూసేడ్లు నిర్వహించబడాలి. ఎక్కువ మంది హాజరయ్యేలా 20 చోట్ల రాత్రి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రభువు కోసం 850 ఆత్మలను చేరుకోవడం ఈ సంవత్సరం వార్షిక లక్ష్యం కోసం. విశ్వాసి అమనాతీప్ చేతి ఫ్రాక్చర్ నుండి కోలుకోవాలని, అతని వైద్య మరియు శస్త్ర చికిత్సలు విజయవంతం కావడానికి. సుదూర ప్రాంతాల నుండి చర్చికి ప్రయాణించే వారి కోసం. రెకాంగ్‌పియోలో కొత్త చర్చి స్థాపన కోసం. దేవుడు మరింత మంది మిషనరీలను ఈ రంగంలోకి తీసుకురావాలి. ఈ మిషన్ ఫీల్డ్‌లోని మిషనరీలందరికీ మరియు వారి ఆరోగ్యం కోసం.

## అన్నీ

### జిన్ సామ్ చింగ్ & హెూయిఖ్కామ్

2 గ్రామాలలో 350 మందితో సువార్త భాగస్వామ్యం చేయబడింది మరియు 20 ప్రదేశాలలో ప్రార్థన సమావేశాలు నిర్వహించబడ్డాయి. ప్రార్థన ద్వారా, సోను సాధారణ ప్రసవం ద్వారా బిడ్డను ఆశీర్వదించారు. నడవడానికి ఇబ్బంది పడిన జోప్పు దేవి ప్రార్థనల ద్వారా విముక్తి పొందింది. కమల దుష్టశక్తుల నుండి విముక్తి పొందింది. ఆసుపత్రిలో చేరిన సిద్ధుదేవి భర్త ప్రార్థనల ద్వారా ప్రసవం అయ్యారు.

రాందేవ్ స్ట్రోక్ నుండి కోలుకోవాలని. కుటుంబ కలహాల కారణంగా విడిపోయిన తర్వాత కమల మరియు ఆమె భర్త తిరిగి కలుస్తారు. దేవుడు గరుడన్ కుటుంబానికి అన్ని కుటుంబ సమస్యల నుండి శాంతిని ప్రసాదిస్తాడు. మన విశ్వాసి గంగా దేవిని విడిచిపెట్టిన కుమారుని ఎన్‌కౌంటర్ కొరకు

### ఒక సామాన్యుని ప్రార్థనను ప్రభువు విన్నాడు.

మహారాష్ట్రలోని ఘట్కోలి క్షేత్రంలోని ఇందిరా నగర్ గ్రామానికి చెందిన విశ్వాసి శ్రీకాంత్ గత 12 సంవత్సరాలుగా అనారోగ్యంతో ఉన్నాడు కానీ అతను విశ్వాసంలో స్థిరంగా ఉన్నారు. ఒక రోజు అతను పడుకున్న గుడిసెలో ఒక పాము ప్రవేశించింది. అది అతని ఛాతీపై నిలబడి పడగ విప్పింది. శ్రీకాంత్ కదలలేక లేదా సహాయం కోసం పిలవలేక కళ్ళు మూసుకుని నిశ్శబ్దంగా ప్రార్థించాడు. అంతలో పాము అతని ఛాతి పై నుండి జారి గుడిసెలో నుండి వెళ్ళిపోయింది. ప్రభువు అతనిని అద్భుతంగా కాపాడాడు.




### పుట్టిన రోజు

శ్రీమతి జోత్స్న దేవి ప్రశాంత్,
శ్రీమతి మెప్రం కల్పన వల్వి నేతాజి

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ జెబా & సంగీత

పాన్గల్ గ్రామంలో నిర్వహించిన ఒకరోజు విశ్వాసుల సమావేశం శోభాయమానంగా జరిగింది. తైరా గ్రామానికి చెందిన రుచి మరియు వినోద్ కోసం, వారు తమ క్రైస్తవ విశ్వాసం కోసం వారి స్వంత కుటుంబ సభ్యుల నుండి వేధింపులను తట్టుకోవడమే కాకుండా, వారిని కూడా విశ్వాసంలోకి తీసుకురావడంలో విజయం సాధించారు. తీవ్ర వ్యతిరేకత కారణంగా వెనక్కి తగ్గిన సొరాణి గ్రామానికి చెందిన రోషన్‌పాల్ మళ్లీ విశ్వాసంలోకి వచ్చారు. అక్కడ నెలకొన్న విపత్కర పరిస్థితుల మధ్య బరానులోని చర్చికి రావడం ప్రారంభించిన కొత్త కుటుంబం కోసం.

బంగల్ గ్రామంలో కొనసాగుతున్న తీవ్ర హింసకు స్వస్తి పలకండి. అతుల్ గ్రామానికి చెందిన లలిత్ మరియు బంగల్ గ్రామానికి చెందిన సుమన్ హింసకు భయపడి విశ్వాసం నుండి వెనక్కి తగ్గారు, తిరిగి విశ్వాసంలోకి రావడానికి. క్రైస్తవులను బహిష్కరించాలని థైరా, డంగ్లిస్, కోనంజర గ్రామస్థుల నిర్ణయం మారునట్లు. బరాను గ్రామానికి చెందిన స్థానిక సువార్తికుడు సిక్కందూరై క్రైస్తవ విశ్వాసం కారణంగా గ్రామాన్ని ఖాళీ చేయమని బలవంతం చేసిన వారిలో మార్పు కొరకు.

## రోప్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

నీట్ పరీక్షలో విశ్వాసి కూతురు సోనియా 577 మార్కులు సాధించింది. సనాల్ గ్రామంలో ఇద్దరు కొత్త వ్యక్తులు విశ్వాసంలోకి వచ్చారు. విశ్వాసులు ప్రార్థించినప్పుడు సాతాను బానిసత్వం నుండి శాంతాదేవి విముక్తి పొందింది. కొండ ప్రాంతంలో బైక్ నడుపుతున్నప్పుడు అదుపు తప్పిన సంఘటనలో ప్రమాదం నుండి రక్షించబడిన అభిషేక్.

తమ గ్రామంలో నెలరోజుల పాటు జరిగే ఉత్సవాల కారణంగా ఎటువంటి క్రైస్తవ సమావేశాలను నిర్వహించలేకపోతున్న రోనాల్ గ్రామంలోని విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా నిలబడేందుకు మరియు వారికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి. తన తండ్రిని కోల్పోయిన రేష్మకు ఓదార్పు కోసం. మంచి పంటను పండించడానికి మరియు మంచి సేకరణ ధర పొందడానికి టమోటా సాగును ప్రారంభించిన నేపాలీ విశ్వాసుల కొరకు.

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

ఒకరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. 8 గ్రామాలలో సువార్త పరిచర్య చేయబడింది మరియు జీప్ బృందం సభ్యులు సువార్త కరపత్రాలను పంపిణీ చేశారు. కోట్ గ్రామంలో ఒక చిన్న ఇంటిలో ప్రార్థన సమూహం ప్రారంభించబడింది. స్వచ్ఛందంగా పరిచర్య చేస్తున్న సుష్మ, రియాలను బట్టి.

స్థానిక సువార్తికులుగా సేవ చేయుడానికి నిబద్ధత గల ప్రజలను ప్రభువు లేపడానికి. తన విశ్వాసం నుండి వెనక్కి తగ్గిన కర్సోగ్ గ్రామానికి చెందిన జైరామ్ కోసం. సమాజం పట్ల భయంతో చర్చికి రాలేని పసంధ్‌పూర్ మరియు ప్లేయర్ గ్రామ విశ్వాసుల కొరకు. ఇటీవలే సువార్త ప్రకటించబడిన దెల్హార్ గ్రామంలో చాలామందికి, మన ప్రభువు యొక్క ప్రేమను రుచి చూడటానికి మరియు క్రీస్తును గూర్చిన జ్ఞానంలో ఎదగడానికి.




**పుట్టిన రోజు**

శ్రీమతి సుధారాణి భాయ్ రవి

## థానేదార్

**జెబర్సన్ & గాయత్రి**

స్థానిక సువార్తికులతో కలిసి 6 గ్రామాల్లో ప్రార్థనా నడక నిర్వహించారు. వ్యక్తిగత సువార్త ద్వారా దాదాపు 153 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. 8 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 4 రోజులుగా తిండిలేక బాగా కుంగిపోయిన విమలకి అందిన వైద్యాన్ని బట్టి. ప్రార్థనల తరువాత, ఆమె ఇప్పుడు తినగల ుగుతుంది. నిర్వహించిన ఒకరోజు ఆధ్యాత్మిక కూడికలో 120 మంది పాల్గొన్నారు.

సెంబర్, నగాదార్, గండా మరియు డింగ్లీ గ్రామాలలో ప్రణాళిక చేయబడిన ప్రార్థన నడకల ద్వారా సువార్త ప్రకటించబడాలి. చరి ్చకి వెళ్లకుండా అడ్డుకుంటున్న కిష్మీ మామి కొడుకు పశ్చాత్తాపం కోసం. గుర్తించబడని వ్యాధితో బాధపడుతున్న 6 ఏళ్ల అన్మోల్ నోటి ద్వారా ఆహారం తీసుకోలేకపోతుంది. ప్రస్తుతం ఆమె శరీరంలోకి చొప్పించిన ట్యూబ్‌ల ద్వారా ఆహారం తీసుకుంటుది. ఆమెపై ప్రభువు యొక్క స్వస్థత కొరకు.

# పంజాబ్

## బుధ్లాడ

**సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత, ప్రతాప్ రహంగ్ & రష్మీ ప్రభ**

యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకొన్న 5 గురు కొత్త వ్యక్తులు. ధనుక్ పీపుల్ గ్రూప్ నుండి 5 కొత్త కుటుంబాలు చర్చికి రావడం ప్రారంభించాయి. కుటుంబ సమస్యల కారణంగా సోనుకౌర్ ఆత్మహత్యకు ప్రయత్నించిన తర్వాత ఆమె కుటుంబంలో సయోధ్య మరియు శాంతి సమావేశం జరిగింది. గ్రామాల్లో నిర్వహించిన సత్సంగాల్లో పాల్గొన్న వారికి 1450 కరపత్రాల ను పంపిణీ చేశారు.

తన ఇంటి నుండి పారిపోయిన 18 ఏళ్ల హర్‌ప్రీత్ సింగ్ సురక్షితంగా తిరిగి రావడానికి. సువార్త పరిచర్య విస్తరణకు స్థానిక సువార్తికులు ముందుకు రావాలని. మూర్ఛ వ్యాధి నుండి రంజిత్ కౌర్ స్వస్థత పొందేందుకు. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా జరగడానికి. భటిండా, సంగత్ మండి మరియు బాయి బగత్ ప్రాంతంలో సువార్త ప్రకటనకు ఉన్న అడ్డంకులను తొలగించబడాలి.

**7 ఆగస్ట్**
బుధవారం

*Fasting Prayer Day*

**పుట్టిన రోజు**

మోజెస్ మురళీధర్, ఆర్తి, జోస్న జయరాణి

## జైతో

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

పూజా మరియు కరమ్‌జీత్ కౌర్ దుష్టాత్మల నుండి విముక్తి పొందారు. జైతో, పసక్కన గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్‌లో 66 మంది చిన్నారులు పాల్గొని దేవుని వాక్యాన్ని నేర్చుకున్నారు. జైతో గ్రామ చర్చిలో నిర్వహించిన సోల్ విజేతల శిక్షణా శిబిరంలో చాలామంది విశ్వాసులు పాల్గొని తమ స్నేహితులు మరియు బంధువులతో శుభవార్త పంచుకున్నారు. విశ్వాసంలో వెనక్కి జారిన అథర్ యొక్క కుటుంబం తిరిగి ప్రభువులోకి వచ్చారు.

రోడ్డు ప్రమాదం కారణంగా కుటుంబ పెద్దను కోల్పోయిన లక్విందర్ సింగ్ కుటుంబ ఓదార్పు కొరకు. మన ప్రభువు ప్రేమను రుచి చూసేందుకు తన భార్యాపిల్లలను చర్చికి రాకుండా అడ్డుకున్న గుర్లాల్ సింగ్ కోసం. చర్చికి కొత్తగా వచ్చినవారు - జక్కీ సింగ్, రాజే సింగ్, నిర్మల్ సింగ్, మన్‌ప్రీత్ కౌర్ కుటుంబాలు క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలి. కిడ్నీలో ఇన్‌ఫెక్షన్ నుండి రాజి వైద్యం కొరకు. రాబోయే సత్సంగ్ కార్యక్రమాలు, యువజన శిబిరాలు, మహిళల సమావేశం మరియు చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమాలు విజయవంతం కావాలి.

## మోగా

### వై జస్టిన్ & సరళ జాన్సీ రాణి

మద్యానికి బానిసైన హర్దీప్ సింగ్ తన చెడు అలవాటును విడిచిపెట్టి చర్చికి వెళ్లడం ప్రారంభించాడు. మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న సారా ప్రార్థనలకు స్పందనగా వైద్యం పొందింది. కరమ్‌జీత్ కౌర్ కాలిలో చీముతో నిండిన గాయం నిరంతర ప్రార్థనల కారణంగా స్వస్థత పొందింది. 6 చోట్ల నిర్వహించిన విబిఎస్‌లో పలువురు చిన్నారులు పాల్గొన్నారు.

అజిత్వాల్, అసలాబాద్, జక్సక్ మరియు కోట్లి గ్రామాలలో సువార్త ప్రకటన కోసం తీసుకున్న కృషికి మంచి ఫలాలు అందునట్లు. చర్చికి వెళ్లకుండా అడ్డుకున్న కోక్రి గ్రామానికి చెందిన కోట్లి భర్త లో మార్పు కొరకు. ఆదివారం పనికి వెళ్లే విశ్వాసులు చర్చి సేవకు హాజరు కావడానికి ప్రాధాన్యత ఇచ్చునట్లు.

# హర్యానా

## బర్వాలా

### మింటు కుటుం & సుబ్రా బాగ్

గ్రామ చర్చిలో నిర్వహించిన 5 విబిఎస్‌లలో సుమారు 210 మంది పిల్లలు పాల్గొని యేసుక్రీస్తు మరియు ఆయన వాక్యం గురించి తెలుసుకున్నారు. చర్చి పెద్ద సంతోష్ ఊపిరి పీల్చకోలేక కుప్పకూలిపోవడంతో అతన్ని పరీక్షించిన వైద్యుడు పెద్ద ఆసుపత్రికి తరలించాలని ప్రజలను కోరారు. విశ్వాసులు గుమిగూడి ప్రార్థన చేసినప్పుడు, ప్రభువు అతన్ని తిరిగి బ్రతికించారు. విశ్వాసులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ప్రణాళికాబద్ధమైన ప్రత్యేక సమావేశాలు, యువజన శిబిరాలు, ఆత్మ విజేతల శిక్షణ ఫలవంతంగా నిర్వహించబడాలి. సంజన మరియు పర్వాలా ప్రాంతాలలో శుక్రవారం రాత్రి ఉపవాస ప్రార్థనలు విజయవంతంగా నిర్వహించబడాలి. టిబి నుంచి జాదేందర్‌సింగ్ కోలుకున్నారు. సేక్‌పూర్ గ్రామానికి చెందిన గీతకు ప్రభువు సంతానం అనుగ్రహించునట్లు.

# 8
# ఆగస్ట్
గురువారం

**పుట్టిన రోజు**

ఆంధ్రూస్ జవహర్, హెప్సిబా ఆంధ్రూస్,

శ్రీమతి మహల షీలాబెన్ పడ్వి సోమాలియా

## కిచ్చ

### బిభాబా పానీ & బితిక పానీ

క్రీస్తులో కొత్త విశ్వాసియైన బల్వందీర్ సింగ్ అనారోగ్యం కారణంగా మరణించినప్పటికీ, అతని కుటుంబం ప్రభువును విశ్వసిస్తూ వారి విశ్వాసంలో కొనసాగుతుంది. బరతాపూర్ మరియు సిమ్మాలియోన్ గ్రామాలలో సువార్త కోసం తెరిచిన తలుపులను బట్టి. నిరంతర ప్రార్థనల కారణంగా పక్షవాతంతో బాధపడుతున్న సత్నామ్ కౌర్ ఆరోగ్యంలో మంచి పురోగతి ఉంది. సువార్త పట్ల అమర్ సింగ్ మరియు రింగ్‌కు ఆసక్తి చూపుతుంది.

కాలేయంలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న జగ్విందర్ సింగ్ స్వస్థత కోసం. సంజన గ్రామానికి చెందిన నిషా సువార్త సమావేశాన్ని నిర్వహించడానికి తన ఇంటి తలుపులు తెరిచింది. కిచా తాలూకాలోని 95 గ్రామాలు వారికి ప్రకటించిన సువార్తను పాటించడం కోసం మరియు ఈ గ్రామాల్లో చర్చిలు ఏర్పాటు చేయడం కోసం. స్థానిక సువార్తికులు ఇక్కడ మెజారిటీగా ఉన్న బహోరీ ప్రజా సమూహం నుండి ఎదగడానికి.

# ఢిల్లీ

## పట్పర్గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్ ప్రిస్సిల్లా

ఎగ్గా అనే 11 ఏళ్ల బాలిక మరణశయ్యలో ఉంది, ప్రార్థనల ద్వారా దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. కిడ్నీ స్టోన్ సర్జరీ తర్వాత పోరాడుతున్న యువతి షారిక ప్రార్థనల ద్వారా పూర్తిగా కోల ుకుంది. నార్మల్ డెలివరీ ద్వారా ఆమె బిడ్డకు జన్మనివ్వడానికి దేవుడు దయతో ఇషా ఎబినేజర్‌కు సహాయం చేశాడు. గతంలో ఆమెకు అధిక రక్తపోటు ఉండడంతో వైద్యులు సిజేరియన్ చేసేందుకు ప్రయత్నించారు. నిచ్చెనపై నుండి పడిపోయిన మన విశ్వాసి కన్హా కుమార్తెను దేవుడు ఎటువంటి హాని లేకుండా రక్షించాడు.

తన అక్క మరణంతో కృంగిపోయిన పింకీ సంజయ్ కుమార్ కొరకు. గత 2 సంవత్సరాల ుగా అనారోగ్యంతో ఉన్న మల్లిక, టైఫాయిడ్ బారిన పడిన 13 ఏళ్ల అన్నిక, పాల్‌రాజ్ మరియు పవన్ స్వస్థత కొరకు. దేవుడు మన విశ్వాసులైన యువతకు సరైన జీవిత భాగస్వాములను అందించునట్లు. ఈ ఫీల్డ్‌లోని ప్రజల కోసం మరియు పరిచర్యలో సహాయం చేసే పెద్దలు, స్వచ్ఛంద సేవకులు, విశ్వాసుల శ్రేయస్సు కోసం ప్రార్థించండి.

## 9 ఆగస్ట్
శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి జోసెఫిన్ షీబా జీవనందన్

# ఉత్తరాఖండ్

## మల్ధన్‌చూర్

### శిషు పాల్ & అనిత

6 గురు వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ప్రకటించారు. 6 గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్‌ల ద్వారా 250 మంది పిల్లలు దేవుని వాక్యాన్ని నేర్చుకున్నారు. జోల్గాపూర్ మరియు జోత్‌సర్ ప్రాంతాలలో పరిచర్య పునఃప్రారంభించబడింది. దుష్టశక్తుల నుండి దీప, అంజల్ మరియు జగ్బీర్‌సింగ్‌ల విముక్తి పొందారు.

వత్సం మరియు దుమాసనం ప్రాంతాలలో పనిచేసే ప్రార్థనా కూటాలు ఆరాధనా కేంద్రాలగా మారడానికి. రాజవాన్ కౌర్ తలలో పుండు నుండి వైద్యం కోసం. కవిదాస్, సగుంత, కండ్, తులారామ్, చంద్ర, ఇందర్‌జీత్, సోనియా, మీనాక్షి మరియు ఇంద్రపాల్ యొక్క రక్షణ కొరకు. ప్రార్థనా కూడికలలో పాల్గొనే విశ్వాసులకు వారి విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలులో తలెత్తే అడ్డంకులను అధిగమించడానికి.

# రాజస్థాన్

## తపుకార

### జాన్సన్ తమిళసెల్వన్ & రాజమ్మాళ్ జాన్సన్, డేవిడ్ మార్వెల్‌రాజ్ & జెబసీలి

విద్యుత్ షాక్ కారణంగా ప్రమాదంలో ఉన్న ఊర్మిళ కొడుకు ప్రాణాలను ప్రభువు కాపాడాడు. చర్చి పెద్ద హన్సరాజ్ సహాయంతో దేవుడు వాల్మీకి ప్రజలకు సువార్త పంచడానికి సహాయం చేసాడు. యువత మరియు సోదరీమణులకు శిక్షణా కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. ప్రార్థనల ద్వారా మా చర్చి పెద్ద హర్జిత్ కొడుకు మంచి ఉద్యోగం సంపాదించడానికి దేవుడు సహాయం చేసాడు. తేలు కాటు నుండి స్వేతను ప్రభువు స్వస్థపరిచారు.

కాజల్‌కు సురక్షితమైన మరియు సాధారణ డెలివరీ కోసం. తన కుటుంబ సభ్యులు ప్రభువును తెలుసుకుని రక్షించబడటానికి అడ్డంకిగా ఉన్న పాలో గౌర్ కోసం. విశ్వాసులైన మన చర్చి యువతకు దేవుడు సరైన జీవిత భాగస్వాముల కొరకు. మా ఆళ్వార్ హాస్టల్‌లో చదువుతున్న పిల్లలకు వారి అభ్యున్నతి కోసం, ఆగిపోకుండా చదువు కొనసాగించడానికి. తరచూ ప్రమాదాలకు గురవుతున్న సతీష్ భద్రత కోసం మరియు కొత్త పర్మినెంట్ ఉద్యోగం కోసం.

# సాల్వేషన్ యొక్క ఉచిత బహుమతి!

మహారాష్ట్ర ఫీల్డ్‌లోని సుర్కానా ఫీల్డ్‌లోని దుత్వేల్ గ్రామానికి చెందిన వసంతబాయి చాలా కాలంగా దుష్టశక్తులతో హింసించబడింది. ఆమె తన ఇంటితో పాటు గ్రామంలోని వారిని కూడా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఆమె భర్త వసంతబాయిని భూతవైద్యం చేయడానికి చాలా ప్రాంతాలకు తీసుకువెళ్లాడు, చాలా డబ్బు ఖర్చు చేశాడు, కోళ్లు మరియు మేకలను బలి ఇచ్చి, నైవేద్యాలు సమర్పించాడు, కానీ ఫలితం లేదు. చివరగా, ఒక ఉద్యోగి ఆమెను మా మిషనరీకి దగ్గరకు తీసుకురావడానికి అతనికి మార్గనిర్దేశం చేశాడు. వసంత భర్త మా మిషనరీకి నైవేద్యంగా పెద్ద సైజు మేకను తెచ్చాడు. అయినప్పటికీ, మన మిషనరీ యేసు యొక్క రక్షణ గురించి మాట్లాడాడు, ఇది నమ్మే ఎవరికైనా ఉచిత బహుమతి. మా మిషనరీ ఆమె గురించి ప్రార్థించినప్పుడు, ప్రభువు ఒక అద్భుతం చేసాడు మరియు దురాత్మ ఆమెను విడిచిపెట్టింది. ఎట్టకేలకు ఆమె బానిసత్వం నుండి విముక్తి పొందింది. ఈ రోజు ఆమె కుటుంబం గ్రామంలోని ఇతరులకు క్రీస్తు గురించిన సాక్ష్యాన్ని పంచుకుంటుంది. ప్రభువుకు మహిమ కలుగును గాక.

**10**
**ఆగస్ట్**
ఆదివారం

**పుట్టిన రోజు**
శ్రీమతి సన్మత మనోహర్ థానె, ఓంప్రకాష్

## సంగరియా

### అమీర్‌కాంత్ దిగల్ & నిరోలా

మిషనరీలు మరియు విశ్వాసులు తీవ్రమైన వేడి వాతావరణం నుండి సురక్షితంగా ఉన్నారు. క్రమం తప్పకుండా ప్రార్థనలకు హాజరయ్యే రామన్ కుటుంబంలో దేవుడు శాంతిని ప్రసాదించాడు. నగ్రానా గ్రామానికి చెందిన సుమన్ ప్రార్థనల ద్వారా 7 సంవత్సరాల తర్వాత పాపతో ఆశీర్వదించబడ్డారు. సోనూ మరియు ఆమె భర్త ప్రతి ఆదివారం చర్చికి హాజరవుతున్నారు.

గత 16 సంవత్సరాలుగా హై బ్లడ్ షుగర్ బారిన పడిన అర్మాన్ స్వస్థత కొరకు. గార్దేవ్‌సింగ్, కుల్దీప్ జష్మీర్, మంగు మరియు సందీప్ అక్కడి నుండి మద్యం మరియు మాదకద్రవ్యాల వ్యసనం నుండి విడుదల కొరకు. నగ్రానాలో నివసించే 90% మజ్బీ సిక్కులు మద్యానికి బానిసలు, దేవుడు తమను దీని నుండి విముక్తి చేయాలని ప్రార్థిస్తున్నారు. నగ్రానా గ్రామంలో చర్చి నిర్మించేందుకు అనువైన భూమిని పొందడం కొరకు. రామన్ భార్య భద్రత కొరకు. స్థానిక సువార్తికుల కొరకు.

## ఉదయపూర్

### ఆశిష్ కుమార్ & సవితా దేవి

సువార్త రెండు గ్రామాలలో ప్రకటించబడింది మరియు 170 మంది యేసుక్రీస్తును తెలుసుకున్నారు. 5 గురు వ్యక్తులు చర్చిలో చేరారు మరియు దేవునిపై తమ విశ్వాసాన్ని ప్రకటించారు. శంకర్ టిబి నుండి, రక్తహీనత మరియు గర్భాశయంలోని తిత్తితో బాధపడుతున్న సుమిత్ర ప్రార్థన ద్వారా స్వస్థత పొందారు. దుష్టశక్తుల బారిన పడిన ప్రంక రమిలా, నిషాలకు దేవుడు విముక్తిని ప్రసాదించాడు. నిత్యం 8 చోట్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రార్థనలు నిర్వహించాము.

ప్రభులాల్, జలంజీ, లక్ష్మణ్, రోషన్, బేరు మరియు వారి కుటుంబ సభ్యులందరూ వారి అప్పులు మరియు మాదకద్రవ్య వ్యసనాల నుండి దేవుని ద్వారా విముక్తి పొందాలని. గర్భాశయ సమస్యలతో ఉన్న సానీ, కమల మరియు జమ్ము కొరకు. దుష్టశక్తుల బారిన పడిన గుడియా, సీమ, శంబూలాల్‌లను దేవుడు విడిపించునట్లు. సీతాబాయి, బేరు, బ్రూగికి కిడ్నీ స్టోన్ సమస్య నుండి స్వస్థత కొరకు. కడుపులో తిత్తి నుండి గంగ, ప్రకాశికి మోకాళ్ల నొప్పుల నుండి స్వస్థత కొరకు.

## మొదట ప్రభువును వెదకుము!

హర్యానా రాష్ట్రంలోని బస్పూర్ ఫీల్డ్‌లోని ఎట్టావా గ్రామంలో నివాసం ఉంటున్న గురుప్రీత్ సింగ్ క్రీస్తును విశ్వసించేవాడు. అతను తన ఇంటి మరియు గ్రామంలో నివసించే అన్ని విషయాలలో దేవునికి మొదటి స్థానం ఇచ్చాడు. గత నెల ఆదివారం నాడు గర్భంతో ఉన్న అతని ఆవు ఒకటి ప్రసవ వేదనకు గురైంది. పశువుల పెంపకం వారి జీవనోపాధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నందున, అతను ఒక దూడ పుట్టడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. దూడ పుట్టింది. నిర్జీవంగా ఉన్న దూడపై నిరాశ చెంది, ఏమి చేయాలో ఆలోచిస్తూ, అతను ప్రభువును ఆరాధించాలని నిర్ణయించుకున్నాడు మరియు ఈ ఆదివారం చర్చి సేవకు హాజరయ్యేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అతను ప్రభువును ఆరాధిస్తూ ఆ దూడ కొరకు కూడా ప్రార్థించాడు. ఇంటికి తిరిగి వచ్చేసరికి తన కళ్లను తానే నమ్మలేకపోయాడు. ఇంకా పుట్టిన దూడ తన కాలు మీద లేచి తల్లి ఆవు నుండి పాలు తాగుతోంది. తల్లి ఆవు తన సంతానాన్ని ప్రేమగా లాలిస్తోంది. అక్కడే గురుప్రీత్ మోకాళ్లపై నిలబడి ప్రభువుకు కృతజ్ఞతలు తెలిపాడు. అతను గ్రామస్తులకు తన సాక్ష్యాన్ని పంచుకున్నాడు మరియు దేవునిని మహిమపర్చాడు.

**11 ఆగస్ట్ శనివారం**

# ఉత్తర ప్రదేశ్

## భర్తాన

### ఎస్ రాజన్ & జెబమలర్

6 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా మరియు తమ జీవితాలకు ప్రభువుగా అంగీకరించారు. రాసిపుర గ్రామంలో నూతన ఆరాధన బృందాన్ని ప్రారంభించారు. మిలాక్ చర్చి 10వ వార్షికోత్సవాన్ని చర్చిలో ఘనంగా జరుపుకున్నారు. పలుచోట్ల నిర్వహించిన విబిఎస్‌లలో క్రైస్తవేతర చిన్నారులు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. కడుపులో కణితితో బాధపడుతున్న పాల్సి మరియు సాధునాథ్‌లు స్వస్థత పొందారు.

మెహనా చర్చి ఆరాధనను వీలైనంత త్వరగా పునఃప్రారంభించబడి విశ్వాసులు ధైర్యంగా ఉండటానికి మరియు హింస యొక్క ముప్పు మధ్య చర్చి సేవలకు హాజరు కావడానికి. బిడ్డ కోసం పట్టుదలతో ప్రార్థిస్తున్న దినేష్-మమత, నీరజ్-అనురాధ కుటుంబాల కొరకు. గాంధీ నగర్‌కు చెందిన ధర్మేంద్ర కుటుంబానికి తమ 12 ఏళ్ల కుమారుడి మృతి పట్ల దేవుని ఓదార్పు కొరకు. రక్త వాంతులతో బాధపడుతున్న వైసోలి గ్రామానికి చెందిన ఆర్తి వైద్యం కోసం.

## సికంద్ర

### పచియా భాయ్ & సవితా బెన్

5 గురు వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తు మాత్రమే అందించే కొత్త జీవితాన్ని అంగీకరించారు. విబిఎస్ 7 ప్రదేశాలలో నిర్వహించబడింది మరియు చాలా మంది క్రైస్తవేతర పిల్లలు పాల్గొని వారి జీవితంలో యేసును తెలుసుకునేలా ఆశీర్వదించబడ్డారు. సికంద్ర మరియు పల్కరుమో ప్రాంతాలలో జరిగే బైబిల్ స్టడీ ఫెలోషిప్ కోసం, ఇది విశ్వాసులకు దేవుని వాక్యాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి వెన్నెముకకు గాయమైన ఠాకూర్ ప్రసాద్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసినందుకు.

సైనిపూర్, లింగవర మరియు రాజ్‌పూర్ గ్రామాలలో కొత్త ఆరాధన బృందాలు ప్రారంభించబడాలి. భారత నావికాదళంలో చేరేందుకు ప్రయత్నిస్తున్న కుష్బు ప్రయత్నాలను ప్రభువు ఆశీర్వదించాలని. జితేంద్ర మరియు ఆకాష్ కుటుంబాలు ప్రభువైన యేసుక్రీస్తుపై విశ్వాసంలో పెరగడానికి మరియు చివరికి తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి. సికంద్రా చర్చి భూమిని ఎలాంటి అడ్డంకులు లేకుండా రిజిస్టర్ చేయడం కోసం.

## సుదూర మరియు సమీప దేవుడు!

అషిమ్తా బెన్ గుజరాత్ రాష్ట్రంలోని బోడేలి ఫీల్డ్ గ్రామంలో నివాసం ఉంటున్న వివాహిత యువతి. ఆరోగ్యం బాగానే ఉన్నా, ఒకరోజు హఠాత్తుగా ఊపిరి ఆడకపోవడం, స్పృహతప్పి పడిపోయింది. చాలా భయపడిన ఆమె కుటుంబ సభ్యులు ఆమెకు ఇంటి మందులతో చికిత్స అందించారు, కానీ ఆమె స్పృహలోకి రాలేదు. ఆమె కుటుంబ సభ్యుల రోదనలు విన్న పక్కనే ఉన్న విశ్వాసులు ఆమె కోసం ప్రార్థనలు చేయడం ప్రారంభించారు. సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మిషనరీల దగ్గరకు తీసుకువెళ్లారు. మిషనరీ ఇతర విశ్వాసులతో కలిసి ప్రార్థించగా, వారి హృదయపూర్వక ప్రార్థనలను ప్రభువు విన్నారు మరియు సుమారు 2 గంటల తర్వాత, అశ్మిత మళ్లీ ఊపిరి పీల్చుకోవడం ప్రారంభించింది. అక్కడ గుమికూడిన వారందరూ ప్రభువును స్తుతించారు.




## పుట్టిన రోజు

శ్రీమతి జ్యోతి మేరి జాన్ స్టీఫెన్, మత్తియాస్ మాల్టో

## జలౌన్

### రాకేష్ రతీలాల్ & రేష్మా మారుతి

4 వ్యక్తులు బహిరంగ సువార్త కార్యక్రమంలో క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. కసికెర, మాంగ్రోస్, కొరంహవా గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్‌కు 88 మంది చిన్నారులు హాజరై ప్రభువును తెలుసుకున్నారు. దేవుని దయ వల్ల మాంగ్రోస్ గ్రామంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా మునుపు సువార్తకు మూసివేయబడిన చోట ప్రార్థనా కూడికను ఫలవంతంగా కూడా ప్రారంభించగలిగాము. 250 మంది సువార్త విన్నారు. 15 కొత్త నిబంధనలు పంచబడ్డాయి.

మా స్థానిక సువార్తికుడు బల్వాన్ అనారోగ్యం నుండి స్వస్థత కోసం మరియు అతని పరిచర్యను కొనసాగించడానికి. విబిఎస్‌కు హాజరైన పిల్లల తల్లిదండ్రులకు కూడా ప్రభువైన యేసుక్రీస్తు గురించి తెలుసుకునేట్లు. రాబోయే సువార్త పరిచర్య విజయవంతం కావడానికి మరియు దాని లక్ష్యంలో ఫలవంతంగా ఉండటానికి.

## బీహార్

## చత్తాపూర్

### రవి రాథోడ్ & సుధా రాణి, పవార్ దినేష్ భాయ్ & భారుడే

మహదీప్ పూర్ గ్రామంలో అమిత్ మరియు 5 మంది ప్రభువును అంగీకరించారు. బైక్ ప్రమాదంలో రాంవిలాస్ ధన్సం మరియు అతని భార్య పెద్ద గాయాలు లేకుండా దేవుడు రక్షించాడు. చాలా కాలంగా కష్టపడుతున్న సూరజ్‌కు ఇల్లు కట్టుకోవడానికి దేవుడు ఒక స్థలాన్ని ఇచ్చాడు, చాలా సంవత్సరాలుగా మస్కాన్ గ్రామానికి చెందిన విశ్వాసులు ఉద్యోగాల కోసం వలస వెళ్లారు మరియు ఇప్పుడు వారి స్వంత వ్యాపారం చేసుకోవడానికి దేవుడు వారికి సహాయం చేశాడు.

విశ్వాసి పోలి దేవిని కోల్పోయిన కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. విశ్వాసి గోపాల్ సదాను మస్కాన్ గ్రామస్తులు వ్యతిరేకిస్తున్నారు, వారి పశ్చాత్తాపం కోసం. నేపాల్ నుండి వచ్చిన వారిలో కొందరు మన విశ్వాసులను తప్పుడు బోధలో తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారు, మన విశ్వాసులు దేవుని వాక్యంలో లోతుగా పాతుకుపోవాలి, ప్రమాదంలో తలకు గాయమైన బిస్ను సదా భార్య త్వరగా కోలుకోవాలి. ఏదో సమస్య కారణంగా కుటుంబం నుండి విడిపోయిన కిషన్ కోడలు తిరిగి వచ్చి సామరస్యపూర్వకంగా కలిసిపోవాలని, హరిహర గ్రామానికి చెందిన మోహన్ మండల్ పశ్చాత్తాపపడి యేసును అంగీకరించాలి. చర్చికి వెళ్లకుండా అడ్డుకుంటున్న సుకుమారి దేవి కొడుకులో మార్పు కొరకు మరియు బాబూలాల్ తన భార్యను ప్రేమతో హత్తుకోవాలి.

13
ఆగస్ట్
మంగళవారం

పుట్టిన రోజు
జ్ఞానశేఖరి జాన్ డేవిడ్, అశోక్ నాయక్

# జార్ఖండ్

## అమలగాచి

### గజెన్ చంప్‌మరీ & రోషిలా మోచాప్రీ

దేవుడు విశ్వాసులను మరియు మిషనరీలను తీవ్రమైన వేడి, ప్రమాదాలు, పాము కాటు మరియు అనారోగ్యాల నుండి రక్షించాడు. విజయవంతమైన బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ నుండి కపిల్ బహరియా కోలుకుంటున్నాడు. సండే స్కూల్ సమయంలో పిల్లల మధ్యకు వచ్చిన పాము వల్ల ఎలాంటి హాని లేకుండా ప్రభువు రక్షించారు.

మాల్టో ప్రజలలో బాల్య వివాహాలు మరియు విడాకులు నిర్మూలించబడాలి. వర్షాభావ పరిస్థితుల వల్ల తాగునీరు, వ్యవసాయానికి కరువైన ఈ పరిస్థితిని దేవుడు మార్చి మంచి వర్షాలు కురిపించాలని. కోట, కేబో, సనదంగ గ్రామాల్లోని ప్రజలు, తనియామర, తరణి పహాడ్ గ్రామ విశ్వాసులు సామరస్యంగా జీవించాలని, ప్రభువు వారి మధ్య ఐక్యతను కల్పించాలి. తొడ ఎముక విరిగిన శామ్యూల్ బహరియా, కడుపునొప్పితో బాధపడుతున్న తులాలి బహరైన్, జబ్బు పడిన 6 నెలల మరియం స్వస్థత కొరకు ప్రార్థించండి.

## బడిటోల

### మిర్జో కిస్కు & సెలీనా హన్స్‌డక్

7 గురు వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. మా హాస్టల్ విద్యార్థిని 8 ఏళ్ల సరిత సోరన్ దుష్టశక్తుల నుండి విముక్తి పొందింది. జీప్ మినిస్ట్రీ టీమ్ ద్వారా 10 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 5 చోట్ల నిర్వహించిన విబిఎస్‌కు 176 మంది చిన్నారులు హాజరై సువార్త విన్నారు. పలార్‌పూర్ గ్రామంలోని చర్చిలో పునరుద్ధరణ పనులు మంచిగా జరుగుతున్నాయి.

పక్షవాతం నుండి మా హిరాన్‌పూర్ చర్చి పెద్ద కోడలు ప్రేమలత స్వస్థత కోసం. లోకై గ్రామానికి చెందిన హెమ్రాన్ పూర్తి స్వస్థత కోసం. భయపడుతున్న తిగిర్ లాంగి గ్రామంలోని విశ్వాసులు ఆ పరిస్థితి నుండి బయటకు వచ్చి సువార్త ఇతరులకు తెలియజేయడానికి. తప్పుడు కేసు కారణంగా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న గోపాల్డి సంఘానికి చెందిన చర్చి పెద్ద సర్కార్‌కు త్వరలో విడుదల పొందేటట్లు. హర్సంధ్ గ్రామానికి చెందిన రాప్పల్ ముర్ము మరియు విశ్వాసుల విశ్వాసాన్ని గందరగోళపరిచే చర్చి యొక్క భూమి యజమాని డేనియల్ యొక్క పశ్చాత్తాపం కోసం.




*Fasting Prayer Day*

**పుట్టిన రోజు**

చార్లెస్ చెల్లకుమార్, దృబరాజ్ బెబర్త, శ్రీమతి సోఫియా డానియేల్ రాజమణి

## లాల్మాటియా

### అమరేంద్రన్ & గౌరియమ్మ

18 మంది వ్యక్తులు తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 3 గ్రామాలలో సువార్తను ప్రకటించగలిగాము. 10 గ్రామాల్లో జీసస్ చిత్రాన్ని ప్రదర్శించాము. దాదాపు 1262 సువార్త కరపత్రాలు మరియు 80 కొత్త నిబంధనలు ప్రజల మధ్య పంపిణీ చేయబడ్డాయి. సోనాలాల్ సోరెన్ చెట్టు మీద నుండి పడిపోయినప్పుడు ప్రభువు కాపాడారు. సుమంత వంటగదిలోని గ్యాస్‌కు మంటలు అంటుకున్నప్పుడు, పెద్దగా నష్టం జరగకుండా సురక్షితంగా ప్రభువు కాపాడారు. రాత్రంతా రోడ్డుపై అపస్మారక స్థితిలో పడి ఉన్న పాల్గామి గ్రామానికి చెందిన రాజేష్, విశ్వాసులు ప్రార్థనల ద్వారా పునరుద్ధరించబడ్డాడు.

జరిజారి, అమర్‌పూర్, లియధారి మరియు మదర్‌హాజ్ ప్రాంతాలలో ఆరాధన కార్యక్రమాలు ప్రారంభం కావాలి. పల్పిడ గ్రామానికి చెందిన పరీత్‌కు తప్పుడు ఇంజక్షన్ వేయడం వల్ల చూపు దెబ్బతిన్న పరిస్థిత నుండి మళ్లీ చూపు వచ్చింది. మనస్పర్థల కారణంగా పెళ్లయిన 6 నెలలకే విడిపోయిన నిసుకుమార్ కుటుంబంలో సయోధ్య కోసం. కమలతారి గ్రామంలో నెలకొన్న వ్యతిరేకత ఆగునట్లు. రాంకల్ గ్రామంలోని విశ్వాసులు చర్చిలో జరిగే అన్ని కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి.

## మాండ్రో

### హిజాం కెన్నెడీ సింగ్ & తొయిబి చాను

28 మంది వ్యక్తులు క్రీస్తును అంగీకరించారు మరియు బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. రాంపరి, పర్ధోలా గ్రామాల్లో చర్చి నిర్మాణానికి అనువైన భూమిని సమకూర్చడం కోసం. ప్రమాదానికి గురైన రాబర్ట్ సోరెన్ పూర్తి స్వస్థత కోసం. కజిరిగ గ్రామానికి చెందిన చర్చి పెద్ద భార్యకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.

ప్రణాళికాబద్ధంగా జరగనున్న చర్చి పెద్దల శిక్షణ, యూత్ క్యాంప్, జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్‌లు మరియు సువార్త ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌లు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయి. పలాజర్, మాహి గ్రామాలలో జరుగుతున్న చర్చి నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగునట్లు. పక్షవాతంతో బాధపడుతున్న తెరాసకు వైద్యం కొరకు. విశ్వాసులు ప్రబలంగా ఉన్న తప్పుడు బోధనల నుండి రక్షించబడటానికి మరి యు ప్రభువైన యేసుక్రీస్తుపై వారి విశ్వాసాన్ని నిలబెట్టుకోవటానికి.

## 15 ఆగస్ట్ గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి హెప్సిబా ఆల్బర్, ఝూన్సీ రాబిన్సన్,
శ్రీమతి మగ్దలే గ్రేస్ ఐజక్,
శ్రీమతి దులాంతి రియాంగ్ నబసింగ్

## ఓటిసి & ఎల్‌టిఐ కెరబానీ

### వడేకర్ దిలీప్ భాయ్ & భారతీ బెన్

చిన్న ప్రార్థనా సెల్ నాయకులకు 4 రోజుల పాటు శిక్షణ నిర్వహించారు. 65 చిన్న సెల్ గ్రూప్ నాయకులకు శిక్షణ ఇచ్చారు. 2023 సంవత్సరంలో నమోదు చేసుకున్న 25 మంది విద్యార్థులు ఇప్పుడు వారి రెండవ సంవత్సరం శిక్షణను కొనసాగిస్తున్నారు మరియు 2025 సంవత్సరానికి పూర్తి చేయడానికి షెడ్యూల్ చేస్తున్నారు. ఈ బృందం మిషన్ ఫీల్డ్‌లోకి వెళ్లి, ఆత్మలను క్రీస్తు వైపు నడిపించే దిశగా తమను తాము యోధులుగా నిలబెట్టుకోవడానికి.

చిన్న సెల్ ప్రార్థన బృందాలు అన్ని అడ్డంకులను అధిగమించి గ్రామాల్లో సువార్తను ప్రకటించునట్లు. గ్రూప్ లీడర్‌లకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వడానికి. ఈ సంవత్సరం కొత్త రిక్రూట్‌మెంట్‌ల కోసం. పరిశుద్ధాత్మచే అభిషేకించబడే ఈ శిక్షణా సమావేశాలకు నాయకత్వం వహించే సీనియర్ మిషనరీల కోసం.

## కడువా

### సుందర్ దురై & మెల్బిన్ రెజిని

32 మంది వ్యక్తులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. జోర్డిగా చర్చి సమాజం నిర్వహించిన సువార్త ఔట్రీచ్ మీట్‌ల ద్వారా దాదాపు 5000 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. దాదాపు 150 మంది సండే స్కూల్ టీచర్లు పిల్లల పరిచర్యలో శిక్షణ పొందారు. దేవుని దయతో బొండాల చర్చి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు. ప్రభువు సమృద్ధిగా వర్షాలు కురిపించాడు, తద్వారా నీటి సంక్షోభ పరిస్థితులను తొలగించాడు.

12 సంవత్సరాల వైవాహిక జీవితం తర్వాత సంతానం లేని కారణంగా చాలా నిరుత్సాహపడిన అబ్రహం సోరెన్ ప్రార్థనలకు ప్రభువు సమాధానం ఇవ్వడానికి. ఛోట్టగాహరి మరియు సుచి గ్రామ సభల విశ్వాసుల హృదయాలలో ఆత్మను గెలుచుకోవాలనే ఉత్సాహం కోసం. చాలా మందికి సువార్తను ఉత్సాహంగా పంచుకునే జోర్డిగా సమాజానికి చెందిన సువార్త ఔట్రీచ్ బృందాలపై దేవుని ఆశీర్వాదం కోసం. రాబోయే వాలంటీర్ కుటుంబ శిబిరం విజయవంతంగా పూర్తి కావడానికి.

## పత్నా & బర్వార్వా

### పీటర్ ప్రభాకరన్ & విమల, అరుణాబెన్, చింగ్ నెయి సియాన్

13 మంది వ్యక్తులు తమ పాపపు జీవితం గురించి పశ్చాత్తాపపడ్డారు మరియు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. జీసస్ సినిమా 14 చోట్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రదర్శించబడింది. సోకల్ గ్రామంలో నిర్వహించిన విబిఎస్‌కు హాజరైన 35 మంది పిల్లలు ఆశీర్వదించబడ్డారు. ప్రార్థనల ద్వారా మహదేవ్‌పూర్‌కు చెందిన బాబూజీ మరాండి తీవ్రమైన పాము కాటు నుండి కోలుకున్నాడు.

తోకజీర్ చర్చిలో ఉన్న గందరగోళ పరిస్థితులు పరిష్కరించబడాలని. ఈ చర్చిలో ఆరాధన సేవ పునప్రారంభించబడాలి. ప్రస్తుతం వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిమ్లామాప్ గ్రామంలో ఆరాధన నిర్వహించేందుకు అద్దెకు పెద్ద ఇంటిని కొనుగోలు చేయనున్నారు. మీరూ హన్స్‌డా టిబి నుండి నయం కావడానికి. చెట్టు నుండి పడి, చేయి విరిగిన మార్షల్ హన్స్‌డా పూర్తిగా కోలుకోవడం కోసం.

**16**
**ఆగస్ట్**
శుక్రవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి సెబాస్టియన్

## లిట్టిపడ

### ఎబెనెజర్ శామ్యూల్ & మేబెల్

6 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 3 చోట్ల నిర్వహించిన విబిఎస్‌లో 120 మంది చిన్నారులు పాల్గొని సువార్త సత్యాలను తెలుసుకున్నారు. మంజిల్ హెంబ్రోమ్ దురాత్మచేత పీడింవబడుచుండగా ఆమె సోదరుడు చర్చికి తీసుకువెళ్ళగా, విశ్వాసులు ఆమె కోసం విశ్వాసంతో ప్రార్థించినప్పుడు ప్రభువు ఆమెను విడిపించాడు. అకస్మాత్తుగా స్పృహతప్పి పడిపోయిన మాన్సీ హెంబ్రోమ్ ప్రార్థనల ద్వారా కోలుకుంది.

మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న పండోలా గ్రామానికి చెందిన జోయెల్ యొుక్క పూర్తి స్వస్థత కోసం. కుమార్‌పాజ గ్రామంలో ఆత్మీయ ఆశీర్వాదం కోసం. ప్రభువు విశ్వాసులకు వారి పొలాల్లో సమృద్ధిగా వర్షాలు మరియు ప్రతిఫలమైన పంటను ఆశీర్వదించునట్లు.

## టెలో

### అరులానందం & లీసా అరుల్

19 మంది వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు ఆయనను తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. దాదాపు 77 మంది బాలురు మరియు బాలికలు రక్షణ నిశ్చయత అనంతరం తర్వాత బిషప్ చేత ధృవీకరించబడ్డారు. చర్చి పెద్దల కుటుంబ శిబిరంలో కుటుంబాలుగా దాదాపు 140 మంది వ్యక్తులు పాల్గొని, ప్రభువు సాక్షిగా మరియు ఆత్మల ను క్రీస్తు వైపుకు నడిపించడానికి నిర్ణయాలు తీసుకున్నారు.

ఓర్పత్తాల్, సిరియా, సర్సా మరియు మంజీవ ప్రాంతాలలో కలరా వ్యాప్తిని నిరోధించడానికి. సిరియా గ్రామంలో చర్చి నిర్మాణం నీటి కొరత కారణంగా తాత్కాలికంగా నిలిపివేయబడిన తరువాత పునప్రారంభించబడింది. చర్చి భూముల పై నెలకొన్న గందరగోళాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించబడాలి. సుమీ హెంబ్రోమ్, సంధో ముర్ము మరియు గుప్పగే అనారోగ్యం నుండి స్వస్థత కొరకు. విశ్వాసులు మతోన్మాద బోధలచే వక్రీకరించబడకుండా, దేవుని వాక్యంపై ఆధారపడిన విశ్వాసంలో ఎదగడానికి.

## ప్రార్థనకు ఆహ్వానం

సొనాట్టన్ హెంబ్రోమ్ పశ్చిమ బెంగాల్‌లోని గంగాపూర్ ఫీల్డ్‌లోని డోల్పరి గ్రామంలో ఒక మంచి విశ్వాసి. అతను తన గ్రామంలో అందరి కీ సాక్ష్యమిచ్చే జీవితాన్ని గడిపాడు. ప్రార్థనలు అవసరమైన వారి కోసం ప్రార్థించాడు. దీని కారణంగా అతని గ్రామంలోని సంఘ వ్యతిరేకులు అతన్ని శత్రువులా చూసేవారు. చాలా కాలంగా అనారోగ్యంతో పోరాడుతున్న సోనాట్టన్ భార్య చివరి కి మరణించింది. విశ్వాసులు మరియు గ్రామస్థులు క్రైస్తవ అంత్యక్రియలు చేశారు. కానీ సంఘ వ్యతిరేక వ్యక్తులు అతని దివంగత భార్య కుటుంబ సభ్యులను అతను తన స్వంత భార్యను హత్య చేసినట్లు అతనిపై ఫిర్యాదు చేయడానికి ప్రేరేపించారు. ప్రస్తుతం సోనాట్టన్ ఈ తప్పుడు ఫిర్యాదుపై జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నాడు. దయచేసి సోనాట్టన్‌కు న్యాయం జరగాలని ప్రార్థించండి మరియు అతను కేసు నుండి విముక్తి పొంది చివరికి జైలు నుండి విడుదలయ్యాడు.




పుట్టిన రోజు
శ్రీమతి గ్రై తియాన్‌చింగ్ జంఖోలున్

# పశ్చిమ బెంగాల్

## పకువాహాట్

### రామకృష్ణ & అంజలి దేవి

ఇద్దరు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు క్రీస్తులో కొత్త జీవితాన్ని పొందారు. సువార్తపై ఇప్పటికీ వ్యతిరేకత ఉన్న నిమ్తగా గ్రామంలో తాత్కాలిక ప్రార్థనా మందిరం నిర్మించబడింది. బొడువ, సిట్లిని గ్రామాల్లో కొత్త ఆరాధన బృందాలు ఏర్పాటు చేశారు. సజన్ హన్స్దా కుటుంబం క్రీస్తుపై దృఢమైన విశ్వాసానికి తమను తాము పునస్సృష్టించుకున్నారు. సాయిజిత్ ముర్ము మరియు రాజా తుడు వారి స్వంత ఇళ్ళు నిర్మించుకోవడానికి దేవుడు అనుమతించాడు.

రెండు సంవత్సరాల క్రితం మా మిషనరీలపై దాడి చేసిన నమ్ధ గ్రామ ప్రజలు క్రీస్తులో మోక్షం వైపు నడిపించబడాలని. ఒకే నెలలో తన కోడలు, మనవరాలు ఇద్దరినీ కోల్పోయిన జెబా హెంబ్రోమ్ దివ్య ఓదార్పు కోసం. ఉత్తర కర్మ, ఉలత్తూరు మరియు సల్పనా చర్చిలలో ఆధ్యాత్మిక పునరుద్ధరణ కోసం. మంగోల్ బాసర మరియు బసంధి హంస్దా కుటుంబాలలో నెలకొన్న అపార్థాలు తొలగిపోయి వారిలో శాంతి నెలకొనేందుకు. మెదడు కణితి కోసం సుప్ఫోల్ హెంబ్రోమ్ వైద్యం పొందేందుకు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న సుజిత్ కిస్కు వైద్యం పొందేందుకు.

## ఇతాహర్

### అస్తుబన్ ఆదిత్య కుమార్ & మణిని

6 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు మరియు క్రీస్తులో కొత్త జీవితాన్ని పొందారు. పక్మార్ కుట్టు గ్రామంలో 3 రోజుల పాటు నిర్వహించిన 'ధరం సభ' శిబిరంలో పలువురు విశ్వాసులు పాల్గొని ఆశీర్వదించారు. 25 మంది విశ్వాసులు రాత్రంతా ఉపవాస ప్రార్థనలో పాల్గొన్నారు మరియు వారి పొరుగువారి రక్షణ కోసం ప్రార్థించారు. మెట్లదారిలో జారిపడి పడిపోవడంతో దుమ్మీ టుడు చేయి విరిగిన సందర్భంలో దేవుడు కాపాడాడు.

సువార్త పట్ల ఆసక్తి చూపే ఎలదుకట్టు, ఉదయపూర్, నేకల్‌కటు మరియు జోకో కట్టు గ్రామాల ప్రజలు క్రీస్తును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించేలా చేయుమని ప్రార్థించండి. స్థానిక సువార్తికులు సుజన్ హేమ్బ్రోమ్, ఠాకూర్ బాసర మరియు సోనాలి కుటుంబాలకు ప్రభువు సంతానం అనుగ్రహించాలని. రాబోయే నెలలో మహిళల సమావేశం మరియు చర్చి పెద్దల సమావేశం యొక్క ఫలవంతమైన నిర్వహణ కోసం.




పుట్టిన రోజు

శ్రీమతి గీత కెన్నెత్, శ్రీమతి మెల్బిన్ రెగిణి సుందర్, అఖిలేష్ కుమార్, శ్రీమతి మేరి నెంగ్‌నియాకిం ఖోంగ్‌సై

## కరందిహి

### క్రైథీగిన్స్వైఫే & మెలోడీ

దాదాపు 17 గ్రామాలలో 250 మందికి సువార్త ప్రకటింపబడింది. సువార్త విన్నవారికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. సువార్త కోసం గుండార్కోవా ప్రాంతంలో మంచి ఓపెన్ డోర్ ఉంది. 7 చోట్ల రాత్రి సమావేశాలు ఏర్పాటు చేసి అస్వస్థతకు గురైన వారి కోసం ప్రార్థనలు చేశాము.

సత్నికుట్టు గ్రామ ప్రజలు మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. సోరికుట్టు, సత్నికుట్టు మరియు బెల్వారి గ్రామాల వెనుకబడిన విశ్వాసులు పశ్చాత్తాపపడి విశ్వాసంలో బలపడాలని. కోర్రా గ్రామానికి చెందిన లైకాన్ మరాండీ మరియు అతని భార్య క్రైస్తవ విశ్వాసం కోసం అతని సోదరునిచే తృణీకరించబడుతున్నప్పటికీ వారి విశ్వాసంలో స్థిరంగా ఉండటానికి. సువార్తను వ్యతిరేకించే సుందన్ మార్టి పశ్చాత్తాపం కోసం.

# అస్సాం

## లఖింపూర్

### అరోన్సింగ్ నార్జారీ & రీనా

క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా ఒప్పుకొని చర్చిలో చేరిన 3 వ్యక్తులు. ఆరాధన కార్యక్రమాలను నిర్వహించడానికి రెండు కొత్త గృహాలు తమ తలుపులు తెరిచాయి. సుమారు 1000 కరపత్రాలు మరియు 5 కొత్త నిబంధనలు 7 గ్రామాలలో సువార్తను ప్రకటించాము.

నామిని మరియు దోర్జి గ్రామాలలో సువార్త ప్రకటన కోసం ప్రబలంగా ఉన్న తెరిచిన తలుపుల కోసం, ఆరాధన సమూహాలుగా క్రమంగా చర్చి స్థాపనకు సిద్ధపడునట్లు. సువార్త ప్రకటించడానికి పరపండ గ్రామంలో తలుపులు తెరవడానికి. కొనసాగుతున్న ఆరాధన కార్యక్రమాలు మరియు సండే స్కూల్ తరగతులు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరగడానికి. 6 చోట్ల నిర్వహిస్తున్న బైబిల్ స్టడీలకు అనేకమంది హాజరై ఆత్మీయంగా బలపడునట్లు.

## జోనై

### సునీల్ ప్రసాద్ & జాయ్‌బెల్లా

లివర్ వ్యాధి మరియు కామెర్లుతో బాధపడుతున్న రీమా డోవెల్ సంపూర్ణ ఆరోగ్యం పొందినందుకు. ఆసుపత్రిలో చేరే స్తోమత లేని బిజయ్ డోల్ అరుదైన వ్యాధితో బాధపడుతున్న ప్రభువు యొక్క స్వస్థత కొరకు, అతను చర్చికి వచ్చి ప్రార్థన చేస్తున్నాడు. రెండు గ్రామాల్లో నిర్వహించిన విబిఎస్‌కు హాజరైన 80 మంది చిన్నారులను బట్టి, 10 సంఘాల పెద్దలకు నిర్వహించిన పెద్దల శిక్షణను బట్టి.

సన్‌రోంగ్ మరియు మామోర్ గ్రామాలలో కొత్త ఆరాధన సమూహాలను స్థాపించడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. బలిజోన్ గ్రామంలోని వ్యతిరేకత కారణంగా మూసివేయబడిన చర్చి తర్వాత పునప్రారంభించబడుతుంది. చర్చి పెద్దలు తమ విశ్వాసులను ఎటువంటి భయం లేకుండా నడిపించడానికి. విశ్వాసులు అన్ని ఆధ్యాత్మిక సమావేశాలలో చురుకుగా పాల్గొనడానికి. స్థానిక సువార్తికులు ప్రణబ్ మరియు రోకిం తమ పరిచర్యను సమర్థవంతంగా నెరవేర్చడానికి.

**19**
**ఆగస్ట్**
సోమవారం

### పుట్టిన రోజు

శ్రీమతి కుమారి సూసమ్మ హరమోహన్,
శ్రీమతి సుష్మిత సమరేంద్రన్ సింగ్

## గోహల్పూర్

### నాథన్ కుమార్ బెబర్తా & నిరుపోమా

ఔట్రీచ్ పరిచర్య ద్వారా దాదాపు 600 మంది వ్యక్తులు సువార్తను విన్నారు మరియు వారికి సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. జోరిగురి గ్రామంలో విశ్వాసులకు ఒకరోజు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మా సంస్థ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఫీల్డ్‌ను సందర్శించి క్రీస్తులో అందరినీ ప్రోత్సహించారు.

పాలిగాన్, సోగురి, పర్మదాలి, అందగురి, కోక్యా, సప్మరి మరియు జబగురి గ్రామాలలోని వరద ప్రభావిత ప్రాంతాలలో సాధారణ జీవన పరిస్థితులు పునరుద్ధరించబడడానికి. పెళ్లయిన జంటలు రామన్ - నాను, నిరంజన్ - బోండి, సిబిసన్ - నాను, రాజా - నర్సిమ్మ, సోనాల్ - జీరీలు పిల్లలతో ఆశీర్వదించబడాలి. ప్రణాళికాబద్ధమైన శిబిరాల విజయవంతమైన నిర్వహణకు, సువార్త ఔట్రీచ్ ఈవెంట్‌లు జరగడం మరియు ఆశీర్వాదకరమగునట్లు.

## ఛత్తీస్‌గఢ్

## బలోడా బజార్

### రామేశ్వర్ దయాల్ & మధు కల

2 గ్రామాలలో 500 మందికి సువార్త ప్రకటించబడింది. 3 గ్రామాల్లో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించబడింది. ఒక వ్యక్తి యేసును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్యకు ప్రయత్నించిన కవితా సుల్తాన్‌ను మా మిషనరీ కలిసి, మాట్లాడి, ప్రార్థించారు. ఇప్పుడు ఆమె చర్చికి రెగ్యులర్‌గా వస్తుంది. నిశ్చితార్థం ఆగిపోవడంతో నిరుత్సాహానికి గురైన మంజు శివాయ్ ఇప్పుడు ఆమె వివాహం మరొకరితో నిశ్చయమై ఎటువంటి సమస్య లేకుండా జరిగింది. మా మిషనరీ తన పని ప్రదేశంలో దుష్టాత్మ బారిన పడినప్పుడు ఫోన్‌లో ప్రార్థించినప్పుడు దేవుడు అజేంద్ర అనే ఒక వలస కార్మికుడికి విడుదలనిచ్చాడు. మన మిషనరీలు ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైనప్పుడు దేవుడు వారి ప్రాణాలను కాపాడాడు.

ఓం ప్రకాష్ కుటుంబం యేసుక్రీస్తును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాలి. శాంతనుగూరే కుటుంబం ఉత్సాహంగా పరిచర్యలో నిమగ్నమవ్వడానికి. కమ్ హరియా గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన స్థలం కొరకు. ముస్కాన్ - తరుణ్, పత్రికా - దుర్గేష్ కుటుంబ సమస్యలు పరిష్కరించబడాలని మరియు వారి మధ్య శాంతి నెలకొనాలని. విశ్వాసుల పిల్లలకు తగిన జీవిత భాగస్వాముల కొరకు. 17 ఏళ్లుగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న ప్రవీణ్ కుమార్, బ్రెయిన్ సర్జరీ చేసినా విపరీతమైన నొప్పితో బాధపడుతున్న పూజ, రెండు కిడ్నీలు ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న రేఖ పంజరి. మన పరిచర్యకు అడ్డుగా ఉన్న రాధా స్వామి, నిరంగారి, నిజం, జలసద్నం, సాహిబ్ పాండిపీఠ కదలికల కోసం ప్రార్థిద్దాం.

## 20 ఆగస్ట్ మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి ఇశ్రాయేల్ డానియేల్, ఇమ్మానుయేల్ ముర్ము,

శ్రీమతి నీరూబెన్ సోమబై

## సీతాపూర్

### ముత్తు కుమార్ & నేత్రావతి

28 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడ్డాయి. తొమ్మిది గ్రామాల్లో పనులు కొనసాగించేలా ప్రభువు సహాయం చేస్తున్నారు. ముగ్గురు యేసును అంగీకరించారు. అనేక గర్భస్రావాలు కలిగిన మా విశ్వాసి పౌలస్ భార్యకు ఆరోగ్యకరమైన బిడ్డను దేవుడు ఇచ్చాడు. కొత్త విశ్వాసి దోహన్ యొక్క ఆవు దట్టమైన అడవిలో తప్పిపోయింది మరియు 21 రోజుల ప్రార్థన తర్వాత అది తిరిగి వచ్చింది.

సువార్త బోధించబడిన గ్రామాలలో ప్రార్థన బృందాన్ని ప్రారంభించడం కొరకు. కిడ్నీలో రాళ్లతో బాధపడుతున్న ప్రమీల కోడుడి కొరకు. వెన్నెముకలో క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆరేళ్ల ఖిలా టోప్పో స్వస్థత కొరకు. కల్జిప, తరైతడన్, పర్వాకాల చర్చి నిర్మాణాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేపట్టాలి. కేరళలో అదృశ్యమైన మీనా క్షేమంగా ఇంటికి చేరుకుంది. దేవుడు స్థానిక సువార్తికులందరినీ మరియు మిషనరీ కుటుంబాల ను శక్తివంతంగా ఉపయోగించుకునేటట్లు.

## రఘునాథ్‌పూర్ హోం

### లౌలిన్ భునియా & కిరణ్ భెంగ్రా

తీవ్రమైన వేసవిలో హాస్టల్ పిల్లలను మరియు సిబ్బందిని ప్రభువు రక్షించాడు. బాలికల హాస్టల్‌లో వంట చేయడానికి వంట మనిషి వచ్చారు. పైకప్పు మరమ్మతు పనిని విజయవంతంగా పూర్తి చేశాము.

హాస్టల్ మరియు హాస్టల్ పిల్లల సంరక్షణ కొరకు, హాస్టల్‌కు తగిన వంటవాడిని కనుగొనడానికి, వారు పాఠశాలకు వెళ్లేటప్పుడు వారి ప్రయాణ భద్రతకు, వారిపై పూర్తి శ్రద్ధ వహించడానికి మా మిషనరీ కుటుంబానికి అవసరమైన జ్ఞానం మరి యు శక్తి కొరకు. హాస్టల్ పిల్లల శారీరక శ్రేయస్సు కోసం, వారి ఆధ్యాత్మిక జీవితంలో ఎదగడం కోసం మరియు చదువు కొరకు.

# ఒడిస్సా

## జాషిపూర్

### శామ్యూల్ హావిలా & పరమనంత్

8 మంది కొత్త వ్యక్తులు యేసుక్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరి యు చర్చిలో చేరారు. దేవుడు తహశీల్ కలిన్ మరియు సుకాంతి హెబ్రోమ్‌లకు దెయ్యం బారి నుండి విముక్తిని ఇచ్చాడు. ప్రార్థన ద్వారా దేవుడు మింజరి మానసిక ఆరోగ్యాన్ని పునరుద్ధరించాడు. కందిపిల్ గ్రామంలో విషపూరిత పాము కాటు నుండి దేవుడు విశ్వాసి బిడ్డను రక్షించాడు. ముంకరై దేవన్ అడవిలో పని చేస్తున్నప్పుడు అడవి జంతువుల దాడి నుండి ప్రభువు రక్షణ కల్పించాడు. మూడేళ్లుగా దురాత్మ బారిన పడిన మీనా గుజట్టకు తన ఇంటిలో జరిగిన ఉపవాస ప్రార్థన ద్వారా దేవుడు విడుదల దయచేశాడు.

ఎలుగుబంటిచే దాడి చేయబడి, అతని చేతి ఎముక విరిగిన శివ పెరువా స్వస్థత కొరకు. కొత్త విశ్వాసులు క్రీస్తులో బలపడాలి. మేంజా దుష్టాత్మ బారి నుండి విముక్తి పొందాలి. విశ్వాసులైన పాలె మా, జనదప్ప, అర్జున్ పూర్తి, ఒమ్డే పూర్తి, ముక్తా హేమ్రోమ్, గురువారి పూర్త్ మరియు గోపీనాథ్ హన్స్‌డా వారు పోరాడుతున్న వారి శారీరక బలహీనతల నుండి వైద్యం కోసం.

21 ఆగస్ట్ బుధవారం

*Fasting Prayer Day*

**పుట్టిన రోజు**

శ్రీమతి ఎమి అనంతి ఎలియా

# గుజరాత్

## సూరత్

### మాథవరాయ్ & జెబతంగం

దాదాపు 130 మందికి సువార్త ప్రకటించబడింది. ఉద్యోగం లేక కష్టాల్లో ఉన్న సోనా తన భర్త కోసం ప్రార్థిస్తేచ సొంతంగా వ్యాపారం చేసుకునేలా ప్రభువు సహాయం చేశాడు. మా విశ్వాసి ఆశా బెన్ నివసించడానికి మంచి ఇల్లు కావాలని చాలా కాలంగా ప్రార్థిస్తోంది. ప్రార్థన ద్వారా ఆమెకు మంచి ఇల్లు అద్దెకు మరియు మంచి పొరుగువారిని దేవుడు అనుగ్రహించాడు. లక్ష్మి ప్రేమ్ మరియు ఆమె భర్తను ప్రమాదం నుండి దేవుడు రక్షించాడు. రాత్రి మీటింగ్ నుండి తిరిగి వస్తుండగా ఆటో నుండి పడిపోయిన మిషనరీని ప్రభువు కాపాడారు.

లేఖనాలను చదవడం మరియు ప్రార్థించడం నిషేధించే లక్ష్మి భర్త మారుమనస్సు కొరకు. సురేంద్రబాయి కొడుకు పతిరామ, అకస్మాత్తుగా ఇంటి నుండి అదృశ్యమయ్యాడు, క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చునట్లు. యేసును ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నవారిలో ఉన్న అడ్డంకులు తొలగి పోవునట్లు. పింకీ భర్త మారుమనస్సు కొరకు. రెండేళ్లుగా శరీరంపై చికాకు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న విద్యకు స్వస్థత కొరకు. గౌతం నగర్ చర్చి కూల్చివేత తర్వాత వెనక్కి తగ్గిన విశ్వాసులు తిరిగి విశ్వాసంలోకి రావడానికి.

## సెలంబ

### యువనేష్ & ఝాన్సీ రాణి

రెండు చోట్ల మహిళా సభలు జరిగాయి. రెండు కొత్త ప్రార్థన బృందాలు ప్రారంభించబడ్డాయి. బలహీనంగా ఉన్న భాతుభాయ్‌కి స్వస్థత అనంతరం ఉత్సాహంగా పరిచర్యలో నిమగ్నమై ఉన్నాడు. పాలి వచ్చు గ్రామాల్లో కొత్త ఆరాధన బృందాలు ప్రారంభమయ్యాయి. మండుతున్న ఎండ నుండి మన మిషనరీలను మరియు విశ్వాసులను దేవుని కాపుదలను బట్టి.

విశ్వాసం నుండి తిరిగి వెళ్ళిన వ్యక్తులు విశ్వాసంలోకి తిరిగి రావాలని. నరాల సమస్యతో కూర్చోవడానికి, నిలబడటానికి ఇబ్బంది పడుతున్న పవిత్రా బెన్‌కు దేవుడు స్వస్థత చేకూర్చాలి. హాస్టళ్లలో ఉంటున్న విశ్వాసుల పిల్లలు తమ చదువులపై దృష్టి కేంద్రీకరించేందుకు. వ్యవసాయ పనులకు కావాల్సిన వర్షం కొరకు. లక్ష్మీఖేడాలో వ్యతిరేకత కారణంగా ఆగిపోయిన ఆరాధన మళ్ళీ ప్రారంభమవ్వాలి.

**22**
**ఆగస్ట్**
గురువారం

## బోడోలి

### యేసు బాబు & ఉషా ఎస్

అశ్మిత అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినప్పుడు, స్థానిక సువార్తికుడు 20 కిలోమీటర్ల దూరం నుండి వచ్చి ప్రార్థించమని పిలవగా, ఆయన వచ్చి ఆమె కోసం ప్రార్థించినప్పుడు ప్రభువు అశ్మితను పునరుద్ధరించాడు. 3 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. విషపూరిత పాము కాటుకు గురైన జైలీ బెన్‌ను ఆసుపత్రి నుండి ఇంటికి పంపినప్పుడు, విశ్వాసులు గుమిగూడి ఆమె కోసం ప్రార్థించినప్పుడు ప్రభువు ఆమెను రక్షించాడు.
నాడీ శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన రమేష్ కుమారుడు ఆశిష్, ఆపరేషన్ ప్రక్రియలు తప్పుగా ఉన్న కారణంగా అతని మెడ ప్రాంతంలో నరాలలో కోతకు గురయ్యారు. అతనికి జరగాల్సిన కొత్త సర్జరీ విజయవంతం కావాలని, ఆశిష్ తన ఉద్యోగాన్ని కొనసాగించాలని ప్రార్థించండి. స్థానిక సువార్తికుడు అమర్ సింగ్ మరియు రీనాలకు కొత్తగా జన్మించిన శిశువు ఆరోగ్యం కొరకు.

## నస్వాది

### హెన్రీ సోలమన్ &ఏంజెల్ జెబా

గోండా, కెన్నారిపరి మరియు జిబిలి గ్రామాలలో సువార్త బోధించబడినప్పుడు చాలామంది గ్రామస్థులు గుమిగూడి విన్నారు. కుమార్ మరియు సతీష్ చర్చికి వచ్చి, వారి అవయవాలలో నిరంతర నొప్పి నయం కావాలని క్రమంగా ప్రార్థన చేసినప్పుడు, ప్రభువు వారికి స్వస్థతను ఇచ్చాడు. పని చేయలేని స్థితిలో ఉన్న జిబిలి గ్రామానికి చెందిన వికాష్‌కు కడుపునొప్పి రావడంతో చర్చికి వచ్చి విశ్వాసంతో ప్రార్థన చేయగా ప్రభువు స్వస్థపరిచాడు. కుటుంబ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన స్థానిక సువార్తికులు.
కడి గ్రామంలో తమ విశ్వాసాన్ని వదులుకున్న విశ్వాసులు, ప్రభువు వద్దకు తిరిగి వచ్చి, తమ విశ్వాసంలో బలపడాలని. పనుల నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన గ్రామస్థులు ఈ వర్షాకాలంలో క్షేమంగా తిరిగి స్వగ్రామాలకు చేరుకోవడం కోసం. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కెమ్మాజీ భార్య వైద్యం కోసం. అబ్దుల్ కొడుకు రాకేష్ తరుచుగా స్పృహ తప్పి పడిపోతుండగా, అతని స్వస్థత కొరకు.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

ఉన్నిబెన్ తన శరీరమంతా కురుపులతో బాధపడుతూ, సరిగ్గా నిద్రపోలేని స్థితిలో విశ్వాసంతో ప్రార్థించినప్పుడు, ప్రభువు ఆమె వ్యాధిని నయం చేశాడు. చాలా సంవత్సరాల వైవాహిక జీవితం తరువాత శిశువు కోసం ప్రార్థించిన పరుబెన్ మరియు షెకినాలకు, ప్రభువు గర్భం దాల్చి బిడ్డకు జన్మనిచ్చేలా దీవించాడు. సువార్త ఔట్రీచ్ విజయవంతంగా నిర్వహించడం కోసం ఎటువంటి అవాంతరాలు లేకుండా 4 ప్రదేశాలలో సమావేశం నిర్వహించాము.
సిలకడ గ్రామంలో ప్రజల విశ్వాసం యొక్క ఒప్పుకోలు కార్యక్రమం సజావుగా జరగాలని. రియాబెన్ వాంతి సిండ్రోమ్ నుండి పూర్తిగా కోలుకోవడం కోసం, ఆమె ఆసుపత్రిలో చికిత్స చేసినప్పటికీ ఫలితం లేదు. వినయ్‌బాయి మరియు నానాకీబాయికి కిడ్నీలో వ్యాధి నుండి స్వస్థత కొరకు. గత 15 సంవత్సరాలుగా కడుపులో వ్యాధితో బాధపడుతున్న సక్లిబెన్‌కు స్వస్థత కొరకు.




## పుట్టిన రోజు

రామముని జెబివి ప్రసాద్, వెంకటేశ్ వడ్డర్, అషిష్ కుమార్, శ్రీమతి సుభాషిణి ముర్ము స్టీఫెన్

## ఆహ్వా

### విఘ్నేశ్వరన్ & ఏంజెలిన్

25 మంది వ్యక్తులు రక్షణ పొందారు. విషపూరిత పాము కాటుకు గురైన రాఖీబాయిను ప్రభువు కాపాడారు. విశ్వాసులు కొంతమంది కొత్త గృహాల ను నిర్మించుకున్నారు మరియు దేవుని కార్యాన్ని మహిమపరిచారు.

స్థానిక అంగన్‌వాడిలో ఉద్యోగం సంపాదించిన విశ్వాసి మనీషా, ఆమె క్రైస్తవ విశ్వాసం కారణంగా వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. ఆమె ఉద్యోగంలో ఎటువంటి ఆటంకాలు కలగకూడదని మరి యు ఆమె విశ్వాసంలో స్థిరంగా ఉండాలని ప్రార్థించండి. 7 ఏళ్లుగా నడవలేని స్థితిలో ఉన్న వడియావన్ గ్రామానికి చెందిన అతుల్‌కు, నాల ుగేళ్లుగా నడవలేని స్థితిలో ఉన్న సింజినాగవుడ గ్రామానికి చెందిన జీయు, అజిత్, రంజిత్, బ్లెస్సీల కొరకు. ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకుండా మతపరమైన కట్టడాలకు ఖర్చు చేస్తున్నందుకు ప్రభుత్వంపై గ్రామస్తులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక యంత్రాంగం విద్యపై మరింత దృష్టి సారించునట్లు.

## దాదర్ & హవేలి

## ఖాన్వెల్

### అరుల్ అసీర్ & సుగుణ

తపులాన గ్రామానికి చెందిన కిరిష్ణ చికిత్స విఫలమైన తర్వాత నాలుక నుండి రక్తం కారడంతో ప్రార్థన ద్వారా స్వస్థత పొందింది. గ్రామంలోని విశ్వాసులు చెవిటి బాలిక జానీ కోసం ప్రార్థించగా, దేవుడు ఆమెకు చెవిటితనం నుండి స్వస్థపరిచాడు. డెలివరీ సమయంలో మనోజ్ శిశువు పరిస్థితి విషమంగా ప్రాణాపాయ స్థితిలో ఉండగా ప్రార్థనల ద్వారా ప్రభువు ఆ బిడ్డను రక్షించాడు. కిరణ్‌కు ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే మెదడలో నరాల రక్తస్రావం నుండి స్వస్థత కలిగింది.

12 ఏళ్ల బాలిక ఎలీషా మూర్ఛ నుండి, రామన్ అనారోగ్యం మరియు రక్షణ కొరకు, పడిపోయి చేయి విరిగిన ఈశ్వర్ బాయి మరియు ఆకస్మిక అంధత్వం మరియు అనారోగ్యం నుండి సిపర్ బాయి. కొత్త విశ్వాసి లక్ష్మి మరియు ఆమె కుటుంబం దురాత్మ బారి నుండి విడిపించబడాలి.

## 24 ఆగస్ట్
శనివారం

### రాంధా చిల్డ్రన్స్ హోం

**మార్కస్ మాల్టో & సారా, చంద్రికా బెన్, మనీషా లక్రా**

10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులందరూ విజయవంతంగా ఉత్తీర్ణులై సెకండరీ స్కూల్‌లో తమను తాము నమోదు చేసుకున్నారు. మా హాస్టల్‌లో చేరిన 23 మంది కొత్త పిల్లలు సెలవుల కోసం ఇంటికి వెళ్లి క్షేమంగా తిరిగి హాస్టల్‌కు చేరుకుని విద్యను కొనసాగిస్తున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి తాగునీటి కొరత రాకుండా బోరు బావులకు పుష్కలంగా భూగర్భ జలాలతో నింపబడ్డాయి.

10, 11 మరియు 12వ విద్యార్థులు తమ చదువుల ను మంచిగా కొనసాగించడానికి. . కొత్త విద్యార్థులు హాస్టల్ వాతావరణానికి అలవాట్లు పడునట్లు. విద్యార్థులలో బైబిల్ క్రమంగా చదువుత ఆత్మీయంగా ఎదగడానికి. ఈ వర్షాకాలంలో విద్యార్థుల్లో అనారోగ్యానికి గురికాకుండునట్లు.

# మహారాష్ట్ర

### కప్రద / పెయింట్

**బిదుష్‌కుమార్ నాయక్ & పృథిబాల**

లిక్వాట్ గ్రామంలోని చర్చి దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది. కసత్వారి గ్రామం వద్ద కొండపై ఉన్న చర్చి నీటి కొరతను ఎదుర్కొన్నప్పుడు, విశ్వాసులు ప్రార్థనలు చేసి బోర్‌వెల్‌ను వేయగా, తక్కువ లోతులో మంచి నీటి వనరులతో ఆశీర్వదించబడ్డారు. సగూడ గ్రామంలో మూడు కొత్త కుటుంబాలు వచ్చాయి. గోప్జీబాయి తన ప్రార్థనల కారణంగా కొండ ప్రాంతంలో జరిగిన ప్రమాదం నుండి తన వాహనంతో సహా అద్భుతంగా రక్షించబడ్డారు.

గుండా గ్రామానికి చెందిన ఉమర్స్ కు కుష్టు వ్యాధి కారణంగా కాలు ఇన్ఫెక్షన్ మరియు క్షయ నుండి వైద్యం పొందాలని. నిర్మాణ స్థలంలో ఇటుక తలపై పడడంతో తలకు గాయమైన జంగ్విగిర్ గ్రామానికి చెందిన జిగ్నేష్ వైద్యం కోసం. ఎన్నో ఏళ్లుగా పక్షవాతంతో బాధపడుతున్న బోరిపాడు గ్రామానికి చెందిన మన్నుబాయి పూర్తి వైద్యం కోసం. అస్లోన్ గ్రామానికి చెందిన బందుబాయికి తన ఇంటి పైకప్పు మీద నుంచి పడిపోవడంతో నడవలేకపోతున్నందున స్వస్థత కొరకు.

25 ఆగస్ట్ ఆదివారం

## డిండోరి / భరే / సుర్గాణ

### మయిల్‌సామి & యేసుమణి

సాతాను దాడులతో చాలా సంవత్సరాల బాధ తర్వాత ప్రార్థనల ద్వారా స్వస్థత పొందిన వసంత. సిక్కాడి గ్రామంలో కొత్త ఆరాధన బృందం ఏర్పాటు చేయబడింది. రాంపాడు, రాంజీరి గ్రామాల్లో కొత్తగా రాత్రి సమావేశాలు ప్రారంభమయ్యాయి. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికుల సమావేశంలో సువార్త ప్రకటనల కోసం 10 బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి.

నూతనంగా ఏర్పాటైన మహిళా ప్రార్థనా బృందాలు చక్కగా పనిచేయాలని, నాయకులు ఉద్భవించాలని. కొత్త వ్యక్తుల మారుమనస్సు కొరకు. బోరిపాడు, దేవిపాడు, హంపత్సపాడు గ్రామాలలో నిర్వహించనున్న విశ్వాసుల కూడికలు ఫలవంతంగా జరగాలి. కట్కి గ్రామంలో సువార్త కోసం తెరిచిన తలుపుల కోసం. సువార్త ప్రకటన మంచిగా జరిగి అనేకుల రక్షింపబడునట్లు.

## చాలీస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

మన మిషనరీలు ఇళ్ళను సందర్శిస్తున్నప్పుడు, దయ్యం పట్టిన సరళ అనే అమ్మాయి కోసం ప్రార్థించమని వారిని ఆహ్వానించారు. వారు ఆమె కోసం ప్రార్థించినప్పుడు, ప్రభువు విమోచనను అందించాడు మరియు సరళకు పూర్తి స్వస్థత లభించింది మరియు ఆమె ఇంటివారు మరియు ఆమె ఇరుగుపొరుగు వారి ఇళ్లలో ప్రార్థించమని మమ్మల్ని ఆహ్వానించారు. దురాత్మ బానిసత్వం నుండి సుమన్ యాదవ్ విడుదల పొందాడు. పరోసి గ్రామంలో ఒకరోజు రిట్రీట్ విజయవంతంగా నిర్వహించబడింది. అనేకమంది యువకులు మరియు విశ్వాసులు పాల్గొని క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చే జీవితాన్ని గడపడానికి తమను తాము నిబద్ధత చేసుకున్నారు.

నారాయణన్ పక్షవాతం నుండి కోలుకోవాలని. కికితా మెదడులో నాడీ సంబంధిత వ్యాధి నుండి వైద్యం పొందేందుకు. ఇంధుకి టిబి నుండి స్వస్థత కొరకు. కిడ్నీ వ్యాధితో బాధపడే వాల్మీకి కొరకు. శరీరమంతా మంటతో బాధపడుతున్న ఆశా కోసం.

## అక్కల్కువ

### జగ్మోహన్ సింగ్ & స్వాతి

వ్యక్తిగత సువార్త ద్వారా 9 గ్రామాలలో 41 మంది వ్యక్తులతో సువార్త పంచుకున్నారు. ఆధ్యాత్మిక వృద్ధి కోసం మరియు శరీర కోరికలను జయించడం కోసం 5 గ్రామాలలో ఒక రోజు ఉపవాస ప్రార్థన నిర్వహించబడింది. చాలా మంది విశ్వాసులు చేరి ప్రార్థనలు చేశారు. నిర్వహించిన ఒకరోజు మేళాలో దాదాపు 200 మంది విశ్వాసులు పాల్గొని దేవుని వాక్యాన్ని విన్నారు.

అనారోగ్యం కారణంగా చర్చికి రాలేకపోయిన వినీత్ బాయి కొరకు. వరదపాడు గ్రామంలో నూతనంగా ప్రారంభించనున్న ఆరాధన కోసం. పరిచర్యలో నమ్మకంగా సహాయం చేసే సునీల్ దత్తా మరియు ఉషా బెన్ కొరకు. తాగుబోతు మరియు చర్చికి హాజరుకాకుండా తన భార్యను అడ్డుకుంటున్న శారదా బెన్ యొక్క భర్త పశ్చాత్తాపం కోసం.




**పుట్టిన రోజు**

శ్రీమతి చందు కోరహ్ ఎడ్విన్

## చోప్డా

### వసావ భంగ్‌సింగ్ & యెమెన్‌బెన్

సువార్త 4 గ్రామాలలో ప్రకటించబడింది. సోంజపాడు, జంజపాడు గ్రామాల్లో రాత్రి సమావేశాలు ప్రారంభించారు. 10వ తరగతి పరీక్షలు రాసిన సాంగ్వి చిల్డ్రన్స్‌హోంలోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ విద్యాసంవత్సరానికి 23 మంది కొత్త పిల్లలు కొత్తగా వచ్చారు.

తన క్రైస్తవ విశ్వాసం కారణంగా తన గ్రామంలో వ్యతిరేకతను ఎదుర్కొంటున్న విశ్వాసి నసీబాయి కోసం. సాంగ్వి చిల్డ్రన్స్ హోంకి మంచి వార్డెన్ కొరకు. ఈ వర్షాకాలంలో విద్యార్థులకు మంచి ఆరోగ్యం కోసం. కొత్త విద్యార్థులు బాగా చదువుకోవాలి మరియు ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పోరాడాలి.

## మషావద్

### భరణిధరన్ & సెల్వరాణి

9 మంది వ్యక్తులు క్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించారు. రెండేళ్లుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న పటేల్‌పాడు గ్రామానికి చెందిన రేవతి చర్చికి వచ్చి విముక్తి కోసం ప్రార్థించినప్పుడు స్వస్థత పొందింది. 3 చోట్ల మహిళల ప్రత్యేక సమావేశాలు, 6 చోట్ల పిల్లల బైబిల్ అధ్యయన తరగతులు సమర్థవంతంగా నిర్వహించారు. తరచుగా స్పృహ తప్పి పడిపోయే అరుణ్ దత్తా స్వస్థత కొరకు.

వార్సిల్ గ్రామంలో సువార్త ప్రచారం విజయవంతం కావడానికి మరియు ప్రభువు పరిచర్య కోసం తలుపులను తెరవడానికి. పొలాలకు మంచి వర్షం కొరకు. కడుపు వాపుతో బాధపడుతున్న మల్సింగ్ వైద్యం కోసం. రాబోయే అన్ని ఆధ్యాత్మిక సమావేశాలు విజయవంతంగా నిర్వహించబడాలి.

## మోల్గి

### బిద్యుత్ కుమార్ సింగ్

స్థానిక సువార్తికునిగా ప్రార్థనకు సమాధానంగా సక్రిపలి గ్రామానికి చెందిన ధర్మకు దురాత్మ నుండి విడుదల విముక్తి లభించింది. 5 గ్రామాలలో సువార్త కొత్తగా ప్రకటించబడింది. 37 చోట్ల రాత్రి సమావేశాలు నిర్వహించినప్పుడు చాలామందికి సువార్త వినే అవకాశం లభించింది. 14 గ్రామాల చర్చిలలో ఆధ్యాత్మిక ఉద్ధరణ సభలు నిర్వహించారు.

కోమల్ నర్సింగ్ కోర్సులో చేరడానికి అడ్మిషన్ పొందునట్లు. మనస్పర్థల కారణంగా విడిపోయిన గీత తన భర్తతో సయోధ్య కోసం. జరగబోయే సువార్తా పరిచర్య కొరకు, మహిళల సమావేశం, పిల్లల తరగతులు మరియు బైబిల్ స్టడీల కొరకు. పరిచర్యకు స్థానిక సువార్తికుల అవసరత కొరకు.

## 27 ఆగస్ట్ మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి షీలా విక్టర్

## ఎటపల్లి

### అరవింద్ వసావే & ఎజు

11 మంది వ్యక్తులు తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. రేచపల్లిలో నిర్వహించిన యువజన శిబిరం, ఆలపల్లిలో నిర్వహించిన శిబిరంలో అనేక మంది యువకులు పాల్గొని క్రీస్తు కొరకు తమ జీవితాలను అంకితం చేసుకున్నారు. నక్సలైట్‌గా పొరబడి పోలీసులు కస్టడీలోకి తీసుకున్న ధను సిధం కోసం విశ్వాసులు ప్రార్థనలు చేయగా, చివరికి విడుదలయ్యారు. అనారోగ్యంతో చాలా కాలంగా ఆసుపత్రిలో ఉన్న సమీర్ పుంగట్టి ప్రార్థనల ద్వారా కోలుకున్నాడు.

ఇరుప్పనూర్ మరియు సంగం ప్రాంతాలలో నిబద్ధతతో పరిచర్య చేయుడానికి స్థానిక సువార్తికుల కొరకు. క్రైస్తవ విశ్వాసం కారణంగా అన్నయ్య ఇంటి నుంచి వెళ్లగొట్టిన కాత్సందూర్ గ్రామానికి చెందిన సంధు ఆత్మారాం జీవనోపాధిని దేవుడు నిలబెట్టడానికి. చర్చి నిర్మాణానికి తీవ్ర వ్యతిరేకత ఉన్న కోటసూర్ గ్రామంలో శాంతియుత పరిస్థితి నెలకొనేందుకు. కాట్‌నంధార్ సమాజంలోని వెనుకబడిన ప్రజలు- సంతోష్, గణేష్, పాతుకెట్టా మరియు మోడిమార్క గోస్వామి కుటుంబం తిరిగి ప్రభువు వద్దకు రావాలని.

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజలక్ష్మి

జెరి గ్రామంలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో చాలా మంది విశ్వాసులు పాల్గొని తమ స్నేహితులు మరియు బంధువుల రక్షణ కోసం తీవ్రంగా ప్రార్థించారు. ఉత్వవ్ గ్రామ చర్చిలో రెండు రోజుల చర్చి పెద్దల శిక్షణా సమావేశం నిర్వహించారు. సాయివన్, ఒప్పీరా, సంద్ర గ్రామాల్లో విశ్వాసుల కుటుంబ సభ నిర్వహించారు. ఉప్లాత్, వెలుగాం గ్రామాల్లో మహిళా సభలు నిర్వహించారు.

తన అల్లుడిని కోల్పోయిన ఉప్లాత్ చర్చి పెద్ద కుటుంబ ఓదార్పు కోసం. ఈ ప్రాంతంలోని యువత తమ 12వ తరగతి పూర్తి చేసిన యువత వారి భవిష్యత్తు గురించిన అవగాహన కొరకు. ప్రార్థన సమూహాలు మరింత బలోపేతం చేయబడడానికి మరియు అన్ని ఇతర చర్చిలలో ప్రారంభించబడునట్లు. తమ సంఘాన్ని ఆధ్యాత్మికంగా నడిపించేందుకు వీలుగా చర్చి పెద్దలపై పరిశుద్ధాత్మ నడిపింపు కొరకు.

**28**
**ఆగస్ట్**
బుధవారం

*Fasting Prayer Day*

**పుట్టిన రోజు**
ఎడ్వర్డ్ జెబసింగ్, శ్రీమతి వసావె సునీత వెచ్యా

# కర్నాటక

## నిడగుండి

### శామ్యూల్ బెబర్తా

హంసియాలయ మరియు గంగాతార్‌లోని రెండు గ్రామాలలో 210 మందికి సువార్త ప్రకటించబడింది. ఒక వ్యక్తి యేసుక్రీస్తును తన జీవితంలోకి అంగీకరించాడు. దేవుడు గ్నాగమ భర్తను అనారోగ్యం నుండి విడిపించాడు. దేవుడే దేవమ్మను దుష్టశక్తుల నుండి విడిపించాడు. గత 15 రోజులుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న సంగరంకు దేవుడు స్వస్థతను అందించాడు. ప్రతి ఆదివారం కొత్త విశ్వాసులు ప్రభువును ఆరాధించడానికి చర్చికి వస్తున్నారు.
నిడగుండిలోని అన్ని ప్రాంతాలలో సువార్త ప్రకటించబడాలి. బండార ప్రజలలో పునరుజ్జీవనం కోసం. 7 సంవత్సరాలుగా దుష్ట దాడులతో బాధపడుతున్న హీనాచియాల గ్రామ రామన్‌ను విడుదల కొరకు. నీలా భాయ్ మరియు సునంతా భాయ్ వారి పరీక్షలు వ్రాసి మంచి ఫలితాలు పొందేందుకు. మిషనరీ బెబర్తా వెన్నుపాము సమస్య నుండి వైద్యం పొందేందుకు.

## శిరహతి

### ఆశప్రాప్త పాల్ & దీనా బెబర్తా

చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్న మహేశ్‌కు, విశ్వాసులు ఉపవాసం ఉండి ప్రార్థనలు చేసినప్పుడు అతను అనుభవించిన స్వస్థతను బట్టి. 4 గురు వ్యక్తులు ఆత్మీయంగా ఎదుగుతున్నారు. మా పరిచర్యలో మంచి సహాయకుడు మరియు స్వచ్ఛంద సేవకుడైన సామ్రాట్ యాజమాన్యంలోని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న 600 మంది పిల్లలు యేసుక్రీస్తు గురించి తెలుసుకోవడానికి. విశ్వాసుల పిల్లలు కొందరు తమ ఉన్నత చదువులు కొనసాగించేందుకు ప్రభుత్వ హాస్టళ్లలో చోటు సంపాదించుకున్నారు. అభిషేక్ మరియు రాజేష్ తమ ద్విచక్ర వాహనం నుండి పడిపోయినప్పుడు ప్రభువు వారిని కాపాడారు.
చాలా కష్టపడి ఉద్యోగం వెతుక్కుంటూ అనేక ప్రదేశాలను సందర్శించే కృష్ణుడు మంచి ఉద్యోగం సంపాదించుకోగలగాలి. నివాసం ఉండేందుకు ఇళ్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న అశోక్‌కు ప్రభుత్వ పథకం కింద ఇల్లు కేటాయించబడాలి. విశ్వాసి మీనాంబ తల్లి మద్యం అమ్మే చెడు అలవాటును విడిచిపెట్టడానికి. తాగుబోతైన ఎల్లమ్మ భర్త తన కుటుంబంలో కలహాలు సృష్టించి మద్యాపాన బానిసత్వం నుండి విడుదల పొందడం కోసం. అప్పులతో పోరాడుతున్న చాలామంది విశ్వాసులకు కొరకు.

## 29
## ఆగస్ట్
గురువారం

# ఆంధ్రప్రదేశ్

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ & జ్ఞానశేఖరి

రామమూర్తి మరియు అతని కుమారుడు యెగాంబరం మద్యపాన బానిసత్వం నుండి విశ్వాసుల బృందం ప్రార్థన ద్వారా విడుదల పొందాడు. మన విశ్వాసి జోసెఫ్ శ్రీరాం అంత్యక్రియలకు హాజరైన వారందరితో సువార్తను పంచుకోవడానికి దేవుడు సహాయం చేసాడు. కొండచిలువ నుండి విశ్వాసి శాంతయ్య మరియు అతని కుటుంబానికి దేవుడు ఇచ్చిన రక్షణను బట్టి. గోవిందుడు దురాత్మబారి నుండి విడిపించబడ్డాడు.

జోసెఫ్ శ్రీరాం కుటుంబాన్ని ఓదార్చాలని మరియు పిల్లల విద్యా అవసరాలు తీర్చబడి వారి భవిష్యత్తు ఆశీర్వదించబడాలి. కళావతి - ఈశ్వర్ మధ్య శాంతి నెలకొనేందుకు. సుమన్ - సుమత్ర, నాగేంద్ర - మల్లీశ్వరి మరియు సుభాషి - గురువయ్య కుటుంబాలు కలిసి జీవించడం కోసం. పవన్ దురాత్మ బారి నుండి బయటపడేందుకు. మద్యానికి బానిసైన సుమన్, రాజేష్, ముఖేష్, జయరాం, చిన్న పాపమ్మ, సుబ్రమణి, గురువయ్య, శివ, ప్రశాంత్, సుబ్రమణి కోసం. డయాలసిస్‌లో ఉన్న విక్టర్ వీరాసామికి రెండు కిడ్నీలు బాగు చేయబడాలి. నోటి క్యాన్సర్ నుండి నారదముని స్వస్థత కొరకు. ఎడ్వర్డ్ మరియు సుబ్రమణి తగిన జీవిత భాగస్వాములను పొందడానికి. చెవిటి మరియు మూగయైన రెడ్డిశ్రీ మరియు రాజేష్ పిల్లలు తిరిగి మాట్లాడగలుగునట్లు మరియు వినగల్గునట్లు. మిషనరీ కుమార్తె డైసీకి శాశ్వత పోస్టింగ్.

## కలకడ

### రౌత్ సుభాష్ తుంబద & రసీలాబెన్

పెద్దల శిక్షణ శిబిరం మంచిగా జరిగింది. దేవుడు రెడ్డమ్మను దెయ్యాల బారినుండి విడిపించాడు. రాజుకి కంటి ఆపరేషన్ విజయవంతమైంది. వరినుతమ్మను విద్యుదాఘాతం నుండి దేవుడు రక్షించాడు. అబ్రహాము భయం మరియు విపరీతమైన బలహీనత బారి నుండి విడిపించబడ్డాడు. రాజేష్‌కి డెల్ కంపెనీలో పర్మనెంట్ ఉద్యోగం వచ్చింది. మిషనరీ కుటుంబం గుజరాత్‌లోని వారి కుటుంబాన్ని సందర్శించిన తర్వాత మిషన్ ఫీల్డ్‌కు సురక్షితంగా తిరిగి వచ్చింది.

ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న 5 మంది వ్యక్తులు తమ కుటుంబ సభ్యులు లేదా వారి సమాజంతో గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు. రాజు, రతనమ్మ, జేయమ్మ, పద్మావతి, చంద్రమ్మలకు వివిధ వ్యాధుల నుండి దేవుడు స్వస్థత చేకూర్చాడు. దేవలంపల్లిలో ఆదివారం ఆరాధన మంచిగా జరుగుతుంది.

## 30 ఆగస్ట్ శుక్రవారం

## కొత్తచెరువు

### దేశాయ్ దిలీప్ భాయ్ & రంధే లక్ష్మీబెన్

3 గ్రామాలలో 288 మందికి సువార్త ప్రకటించబడింది. ముగ్గురు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. లక్ష్మి దేవమ్మకు దేవుడు స్వస్థత చేకూర్చాడు మరియు ఆమె చర్చికి వచ్చినప్పుడు ఆమె నడవడానికి సహాయం చేసాడు. చెనరాజుపల్లి గ్రామంలో క్రైస్తవుల అంత్యక్రియలను చూసేందుకు మొదటిసారిగా గుమిగూడిన వారందరికీ సువార్త పంచబడింది. మరణించిన హరీష్ తల్లి మరియు సోదరికి ఓదార్పు కొరకు. తల్లిని కోల్పోయిన 12 ఏళ్ల ముత్యాల్లప మరియు అతని 2 సంవత్సరాల సోదరి భద్రత మరియు భవిష్యత్తు కోసం. ప్రమాదంలో కాలికి గాయమైన సతీష్, మంచాన పడిన నారాయణమ్మ, స్త్రీ జననేంద్రియ సమస్యతో విజయలక్ష్మికి స్వస్థత కొరకు. మద్యానికి బానిసై ఇంట్లో అల్లర్లు సృష్టించిన సంజీవ్ కుమార్ విడుదల కొరకు. సాయినగర్‌లో చర్చి నిర్మించేందుకు స్థల సేకరణ కోసం.

## పలమనేర్

### పాల్ కుప్పుసామి & శైలా

కందరిగ మరియు సేవరపల్లి గ్రామాలలో సువార్త కొరకు తెరిచిన తలుపులను బట్టి. కాజవరపల్లి గ్రామంలో చర్చిలో రెండు కొత్త కుటుంబాలు చేరాయి. కొలమానవపల్లి చర్చిలో జరిగే ఆరాధనకు చాలామంది కొత్త వ్యక్తులు రావడం ప్రారంభించారు. వైద్యులు సిజేరియన్ ఆపరేషన్ చేయమని సలహా ఇచ్చినప్పటికీ, హేమలత విశ్వాసులతో కలిసి ప్రార్థించగా, ఆమె నార్మల్ డెలివరీ ద్వారా దేవుడు బిడ్డను ప్రసాదించాడు. క్షయవ్యాధితో బాధపడుతున్న వెంకట్రమణ వైద్యం కోసం ప్రార్థించినప్పుడు ఆయనకు లభించిన వైద్యాన్ని బట్టి.

రాబోయే చర్చి పెద్దలు, యువత మరియు మహిళల సమావేశాల విజయవంతమైన నిర్వహణ కోసం. చర్చి నిర్మాణానికి తన భూమిని ఉదారంగా విరాళంగా ఇచ్చిన రమణప్పను దేవుడు దీవించునట్లు. చర్చి భూమి పట్టా నమోదు చేసుకోవాలి. సామియ, అనిత, అమ్ము, బాలకృష్ణ, కళావతి, సుబ్రమణి మరియు వారి కుటుంబాలు, రెడ్డియప్ప, లక్ష్మణన్, దీపమ్మ, కౌరమ్మ మరియు ఆమె భర్త విశ్వాసంలో బలపడుతు క్రమంగా చర్చికి వచ్చునట్లు.

## నిరంతర ప్రార్థన విజయాన్ని తెస్తుంది!

2022లో, మా మిషనరీ రామకృష్ణ మరియు స్థానిక సువార్తికుడు పశ్చిమ బెంగాల్‌లోని పగ్వాహాట్ ఫీల్డ్‌లోని నీమ్‌ధాకా గ్రామానికి యేసు చిత్రాన్ని ప్రదర్శించడానికి మరియు సువార్తను ప్రకటించడానికి వెళ్లారు. రాత్రి సమావేశం ముగిసిన తర్వాత, మతపరమైన తీవ్రవాదులు వారి వాహనాలను ఆపి, వారిపై దాడి చేసి, వారి లౌడ్‌స్పీకర్‌లు, ఫిల్మ్ రీళ్లు మరియు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అప్పటి నుంచి గ్రామంలో ప్రత్యేక ప్రార్థన కూడికలను నిర్వహిస్తున్నారు. దేవుడు ఈ ప్రార్థనలకు సమాధానమిచ్చాడు, గ్రామంలో చాలా మంది పశ్చాత్తాపపడి క్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించేలా చేశాడు. గత జూన్‌లో పట్టణంలో తాత్కాలికంగా ఆరాధ మందిరం ఏర్పాటు చేశారు. ఇది కేవలము ప్రభువు దయ వల్ల మాత్రమే సాధ్యమైంది!

**31**
**ఆగస్ట్**
శనివారం

**పుట్టిన రోజు**

పి.జి. క్రిస్టోఫర్, జి. బాలాజి యేసుదాసన్

## కుప్పం

### వెంకటేషన్ & శశికళ

కొండడిమానపల్లిలో నూతనంగా ఆరాధన బృందం ఏర్పాటు చేశారు. 9 మంది వ్యక్తులు తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, ప్రభువైన యేసుక్రీస్తుకు తమ విశ్వాసాన్ని ఒప్పుకొని విశ్వాసులయ్యారు. సుప్ప – అనిత, తమ కుటుంబికులకు సువార్త ప్రకటించగల్గినందుకు. మన విశ్వాసుల పిల్లలు దయతో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వ సంస్థలు మరియు పాఠశాలలో చేరారు.

జాస్మిన్ – యాస్బిన్ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాలను అధిగమించడానికి. కుమార్ – రాధిక దంపతులకు సంతానం కొరకు. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం కోసం, రాబోయే రోజుల్లో కొత్త విశ్వాసులకు ఆధ్యాత్మిక శిక్షణ, చర్చి పెద్దల శిక్షణ మరియు సీకర్స్ క్యాంపు కొరకు. శంకరరమణ అనారోగ్యం నుండి స్వస్థత కోసం. ప్రభువు తన రాజ్య విస్తరణ కోసం స్థానిక సువార్తికులుగా సేవ చేసేందుకు నిబద్ధతగల ప్రజలను లేవనెత్తడానికి.

# తమిళనాడు

## దెంకనికోట్టై

### ఎస్తేర్ తంగం & ఎస్ జెబరాజ్ (రి.)

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ప్రకటించిన అంత్నవనపల్లికి చెందిన సుగన్య మరియు సింధును బట్టి. ఫారెస్ట్ వార్డెన్ లూక్ మునుస్వామి అడవిలో ఏనుగు తనను వెంబడించడం ప్రారంభించినప్పుడు, రక్షించమని ప్రభువుకు మొరపెట్టి పరిగెత్తాడు మరియు ప్రభువు అతన్ని ప్రమాదం నుండి రక్షించాడు. కిడ్నీ పనిచేయకపోవడం వల్ల క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోవాల్సిన జార్జ్ ప్రభువు స్వస్థత కోసం ప్రార్థించినప్పుడు, అతను ఇప్పుడు ఆరోగ్యంలో పురోగతి కారణంగా డయాలసిస్ చేయవలసిన అవసరం నుండి వైద్యపరంగా విడుదలయ్యాడు. ప్రభువులో నిద్రించిన 90 ఏళ్ల విశ్వాసి రెబెక్కా అంత్యక్రియలకు హాజరైన గ్రామస్థులతో సువార్త పంచుకున్నాము.

ఇటీవలే భర్తను కోల్పోయిన ఆర్తి మరియు ఆమె ఇద్దరు కుమారుల జీవనోపాధి కొరకు. సండే స్కూల్ తరగతుల నిర్వహణ కోసం మరకట్ట గ్రామంలో చర్చి పక్కనే గదిని నిర్మించుట కొరకు. గ్రామంలోని 25 మంది పిల్లలకు చర్చి హాలులో ట్యూషన్ సెంటర్ ప్లానింగ్ కోసం. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా జరుగునట్లు




మిషనరీ రెవ. లేటోక్లలున్ బైత్ గారు మణిపూర్ రాష్ట్ర ఉక్రుల్ గ్రామ శ్రీ. థోంగ్మంగ్ బైత్ (లేటు) - శ్రీమతి నెమ్చిన్ బైత్ (లేటు) గార్లకు 1981 మార్చి 1వ తారీఖున జన్మించారు. 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు, 2000 సంవత్సరంలో తన గదిలో ప్రార్థించుకుంటూ ఉన్నప్పుడు ఆయన యేసుక్రీస్తు రక్షణ నిశ్చయత ని అనుభవించారు. ఆ తర్వాత ఆయన తన జీవితాన్ని దేవుని పరిచర్యకు సమర్పించుకున్నారు. మొదట్లో ఆయన ఒక సంవత్సరం పాటు సువార్తికునిగా పరిచర్య చేశారు. అప్పటికి బిఏ ఆనర్స్- పొలిటికల్ సైన్స్ ను చదవడానికి కూడా దేవుడు ఆయనకి సహాయం చేశారు. కొద్ది రోజులు ఉపవాస ప్రార్థన తర్వాత, దేవుడు ఆయనకు బిడి విద్యను అభ్యసించడానికి తలుపులు తెరిచారు. 2003 - 2009 వరకు ఆయన ట్రూలాక్ థియొలాజికల్ సెమినరీలో వేదాంత విద్యను అభ్యసించారు. ఆ విద్యను పూర్తిచేసిన వెంటనే ఆయనకు ఎఫ్ఎంపిబి నుండి పిలుపు వచ్చింది. ఆయన 2009 జూన్ 16వ తారీఖున ఎఫ్ఎంపిబిలో చేరారు.

సహోదరి హత్తైకిమ్ బైత్ గారు మణిపూర్ రాష్ట్ర కన్గుయ్ జిల్లా తెరాఖాంగ్ గ్రామంలో నివసించే శ్రీ. ఎల్డర్ జమ్సెయ్ బైత్ (లేటు) - శ్రీమతి నెంగ్లామ్ బైత్ దంపతులకు 1987 ఏప్రిల్ 22వ తారీఖున పెద్ద కుమార్తెగా జన్మించారు. 2008 సంవత్సరంలో తెరాఖాంగ్ గ్రామంలో నిర్వహించిన చిన్నారుల కూడికలో ఆమె యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఈమె బిఏ ఆనర్స్ ఇంగ్లీష్ పట్టభద్ర విద్యను పూర్తి చేయడానికి దేవుడు ఎంతో సహాయం చేశారు. ఆ తర్వాత ఆమె తన జీవితాన్ని సంపూర్ణ కాల పరిచర్యకు సమర్పించుకున్నారు. 2011లో ఎఫ్ఎంపిబి లో చేరిన ఆమెను, ఒక సంవత్సర శిక్షణార్థం ఎన్ఐఎం కు పంపడం జరిగింది. సహో. లేటోక్లలున్ బైత్, సహోదరి హత్తైకిమ్ బైత్ ల పరిశుద్ధ వివాహం 2012 మే 11న బి.ఫైచమ్ ప్రెస్బిటేరియన్ చర్చిలో జరిగింది. వీరిద్దరూ జార్ఖండ్ రాష్ట్ర సంతాళ్ ప్రజల మధ్య పరిచర్య చేస్తున్నారు. మిషను ఫీల్డ్లోని అవసరాలను బట్టి, మణిపూర్ ప్రెస్బిటేరియన్ సైనార్డ్, మోతే వారు వీరిని దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. ఇప్పటి వరకు వీరు, జార్ఖండ్ రాష్ట్ర దుమ్కా ప్రాంతంలో సంతాళ్లలో 2000 పైగా ఆత్మలను దేవుని చెంతకు తీసుకువచ్చారు, 15 కు పైగా సంఘాలను స్థాపించారు. 8 పక్కా చర్చిలను నిర్మించారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు బిడ్డలతో ఆశీర్వదించారు. 2013 జూన్ 6న జన్మించిన చిన్లెల్ హింగ్పి జెన్నీ బైత్ ప్రస్తుతం 5వ తరగతి చదువుతోంది. 2017 మార్చి 4న జన్మించిన మంగ్మిన్ థాంగ్, ధీమాపూర్ లో ఉన్న బేతెస్థ ఉన్నత పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.



రెవ. లేటోక్లలున్ బైత్ & హత్తైకిమ్ బైత్ కుటుంబం

# National Fasting Prayer - 2024

We invite you to join us in the prayers that are scheduled to be held in the Mission fields, Regional Mobilization centres and in the Headquarters.

Let's stand in the gap as children of God and intercede in the presence of the Lord for the blessings of the Nation and for the Revival in the Churches.

## August 9th - 11th



**Note**

Kindly do contact the mobilization secretaries or the leaders to know about the details of prayer in your area.

- Prayer Wing

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***